V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శుక్రవారం 07-02-2025

సంపుటి : 01 | సంచిక : 276 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ CMD



> రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యావాద తీర్మానంలో మాట్లాడారు ప్రధాని మోడీ మాట్లాడారు. రిజర్వేషన్ల పేరుతో దేశ ప్రజలను మళ్లీ విభజించేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందన్నారు. ఎలాంటి గొడవలు లేకుండా దేశం లోని పేదలకు తమ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు మోడీ. అంబేద్కర్ పేరు వింటే కాంగ్రెస్ నేతలకు చిరాకని , అందుకే ఆయనకు భారతరత్న ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ లాంటి పెద్ద పార్టీ ఒక కుటుంబానికి అంకితం అయిందని, అటువంటి పరిస్థితిలో అందరి మద్దతు, అందరి అభివృద్ధి సాధ్యం కాదన్నారు. బీజేపీకి మొదటి ప్రాధాన్యత దేశమేనని, దేశ ప్రజలు మూడోసారి తమకు అవకాశం ఇచ్చారన్నారు.

# పదేళ్లుగా సుపరిపాలన అందిస్తున్నాం

## సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ నినాదంతో ముందుకెళ్తున్నాం

- అది కాంగ్రెస్ నుంచి ఆశించడం తప్పే
- రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా ఉంది
- భారత రాజ్యాంగ నిర్మాతను కాంగ్రెస్ నేతలు అవమానించారు
- మా ప్రభుత్వం ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేసింది
- తద్వారా దళిత, గిరిజన సమాజ గౌరవం, భద్రత పట్ల నిబద్ధతను ప్రదర్శించా
- రాజ్యసభలో ప్రధాని మోడీ వ్యాఖ్యలు

**ఢిల్లీ:**

'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' అనే భావనను కాంగ్రెస్ నుంచి ఆశించడం తప్పిదమే అవుతుందని ప్రధాని మోడీ విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా ఉందని కొనియాడారు. అది మనందరికీ ముందుకు సాగే మార్గాన్ని చూపించిందని పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోడీ రాజ్యసభలో ప్రసంగించారు. ''పేద ప్రజల అభ్యున్నతి కోసమే మా కార్యక్రమాలు ఉంటాయి. పదేళ్లుగా సుపరిపాలన అందిస్తున్నాం. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ నినాదంతో ముందుకెళ్తున్నాం. దీనిని కాంగ్రెస్ నుంచి ఆశించడం పెద్ద తప్పిదమే అవుతుంది. అది వారి ఆలోచన పరిధిని దాటి ఉంటుంది. ఆ పార్టీ మొత్తం ఒక కుటుంబానికే అంకితమైంది. నేషన్ ఫస్ట్ అనేది మా విధానం. దేశానికి ఎదురయ్యే సమస్యలను తెలివిగా పరిష్కరించాలి. విద్యారంగం అభివృద్ధి దిశగానే మా ప్రభుత్వ పథకాలన్నీ ఉంటాయి'' అని వెల్లడించారు.

మిగతా2లో...

# కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, మంత్రివర్గ విస్తరణ, స్థానిక ఎన్నికలపై సమాలోచనలు
- ఎన్నికల హామీల అమలు.. ప్రజల్లోకి ఏ మేరకు వెళ్లాయో విషయంపై చర్చ



**విశ్వంభర, హైదరాబాద్:**

హస్తిన పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడిపారు. గురువారం పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్‌తోభేటీ అయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, దీపాదాస్‌మున్షీతో కలిసి గంట పాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, మంత్రిర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పు, స్థానిక ఎన్నికలపై సమాలోచనలు చేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు జరిగాయని, వాటిని ప్రజల్లోకి ఎంత మేరకు తీసుకెళ్లారనే విషయంపై చర్చించినట్లు తెలిసింది. త్వరలో రెండు ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించేందుకు ఏలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. శుక్రవారం కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను కలవనున్నట్లుగా పార్టీ వర్గాలు తెలిపాయి.

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు

# కట్టుబడి ఉన్నాం

- మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలి
- బడులు తెరిచేనాటికి డీఎస్సీ పూర్తవ్వాలి
- విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదు
- సీఎం చంద్రబాబు ఆదేశం



**విశ్వంభర, అమరావతి:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత ఆయన కొద్దిసేపు మంత్రులతో మాట్లాడారు. వచ్చే మూడు నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు కీలకంగా వ్యవహరించి ప్రచారం నిర్వహించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలుపై మంత్రులతో చర్చించారు. ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని మంత్రులకు సూచించారు. అన్నదాత సుఖీభవకు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రం మరో రూ.14 వేలు కలిపి ఇచ్చే అంశంపై దృష్టి పెట్టాలన్నారు.

మిగతా2లో...



2

### ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో

# చేర్చలేరు

- ఆ అధికారం ప్రభుత్వానికి లేదు
- రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ మార్గదర్శకాలకు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయాలు చెల్లుబాటుకావు
- స్పష్టం చేసిన హైకోర్టు



# అవినీతి.. బ్రహ్మ రాక్షసి లాంటిది

- ప్రజలకు వ్యవస్థల మీద నమ్మకం పోయే పరిస్థితి వచ్చింది
- అవమానాలు ఎదురైనా.. నిజాయితీగా ఉండటం గొప్ప విషయం
- అవే అంతర్జాతీయ సదస్సులో జస్టిస్ ఎన్వీ రమణ

2

# పాలమూరుకు శాపం!

### కోల్డ్ స్టోరేజీలో ప్రాజెక్ట్..

పర్యావరణ అనుమతులను తేలేకపోయింది

90 టీఎంసీల నికర జలాలు కేటాయించి కేసీఆర్ ప్రాజెక్టును గట్టెక్కించే ప్రయత్నం చేశారు

నల్లమల బిడ్డనని చెప్పుకునే రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి ఏపాటిదో ఈరోజు తేలిపోయింది

ఎమ్మెల్సీ కవిత ఆసక్తికర పోస్ట్



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఆమె గురువారం ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. 14 నెలలుగా పాలమూరు ఎత్తిపోతలను రేవంత్ సర్కార్ కోల్డ్ స్టోరేజీలో పెట్టిందని తెలిపారు. ప్రాజెక్టుకు అనుమతుల సాధనను గాలికొదిలేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో సాధించిన పర్యావరణ అనుమతులను న్యాయవివాదాల సుడి నుంచి బయటకు

మిగతా2లో...

### స్థానిక ఎన్నికలు, కులగణన

# సర్వేపై చర్చించాం

- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం సూచించారు
- పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం
- ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగసభలు నిర్వహిస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్



**విశ్వంభర, హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర

మిగతా2లో...

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 103 | ₹ 125 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 181 | ₹ 206 |

### అంతేగా!





### తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం నమోదు

**15,752 మెగావాట్ల విద్యుత్‌ను వినియోగించినట్లు అధికారులు వెల్లడి**

**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగంనమోదైంది. గురువారం 15,752 మెగావాట్ల విద్యుత్‌ను వినియోగించినట్లు అధికారులు వెల్లడించారు. గతంలో అత్యధిక విద్యుత్ వినియోగం

మిగతా2లో...

### 18 వైద్య కళాశాలలకు యూజీసీ

# షోకాజ్ నోటీసులు

**జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి 4 కాలేజీలు!**

**ర్యాగింగ్ నిరోధక చర్యలు పాటించలేదని సీరియస్**

**ఢిల్లీ:**





ర్యాగింగ్ నిరోధక చర్యలు పాటించని వైద్య కళాశాలలపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సీరియస్ అయింది. ఈ మేరకు దేశ వ్యాప్తంగా 18 వైద్య కళాశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ జాబితాలో ఏపీ, బిహార్ నుంచి మూడు చొప్పున కాలేజీలు ఉండగా.. ఢిల్లీ, తమిళనాడు, అస్సాం, పుదుచ్చేరి నుంచి రెండేసి, మధ్యప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్,

మిగతా2లో...



2

# తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ షోకాజ్ నోటీసులు

వరంగల్ సభలో చేసిన వ్యాఖ్యలపై వివరణ కోరిన పీసీసీ క్రమశిక్షణా కమిటీ

# పదేళ్లుగా సుపరిపాలన అందిస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి**

బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో రాజ్యాంగ విలువలను తుడిచిపెడుతోందని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. వాటికి ప్రధాని కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ ద్వేషించిందన్నారు. ఆయనకు భారతరత్న ఇచ్చేందుకు నిరాకరించిందన్నారు. కానీ ఇప్పుడు వారు బలవంతంగా జైభీమ్ అని పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. ''నెహ్రూజీ ప్రధానిగా ఉన్న సమయంలో ముంబయిలో కార్మికులు నిరసనలు చేపట్టారు. అక్కడ ఒక ప్రముఖ కవి మజ్రూహ్ సుల్తాన్‌పురి ఒక కవిత చదివారు. తర్వాత ఆయన్ను జైల్లో పెట్టారు. ఇక కార్మికుల ఆందోళలో పాల్గొనందుకు ప్రముఖ నటుడు బలరాజ్ సాహ్నీని కూడా జైలుకు పంపారు. ప్రముఖ గాయని లతా మంగేష్కర్‌జీ సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్.. వీర్ సావర్కర్‌పై ఒక కవిత రచించారు. దానిని ఆకాశవాణిలో పాడి వినిపించాలనుకున్నారు. కానీ ఆయన జీవితకాలం ఆకాశవాణిలో పాడకుండా నిషేధం విధించారు'' అని కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. సమాజంలో కులం అనే విషాన్ని నింపే ప్రయత్నాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. మా ప్రభుత్వం ఎస్సీ-ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేయడం ద్వారా దళిత, గిరిజన సమాజ గౌరవం, భద్రత పట్ల తన నిబద్ధతను ప్రదర్శించిందన్నారు. నేడు, కులతత్వ విషాన్ని వ్యాప్తి చేయడానికి చాలా ప్రయత్నాలు జరుగుతున్నాయని, మూడు దశాబ్దాలుగా ఉభయ సభలకు చెందిన ఓబీసీ ఎంపీలు ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూనే ఉన్నారన్నారని, కానీ అది తిరస్కరణకు గురవుతుందన్నారు.దివ్యాంగుల సంక్షేమం కోసం తాము ఒక ప్రణాళికను రూపొందించడమే కాకుండా దానిని క్షేత్రస్థాయిలో కూడా అమలు చేశామని ప్రధాని మోదీ అన్నారు. లింగమార్పిడి సమాజం హక్కులకు సంబంధించి, దానికి చట్టపరమైన రూపం ఇవ్వడానికి ప్రయత్నించామని వివరించారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో మహిళా శక్తి సహకారాన్ని ఎవరూ కాదనలేరన్నారు.

# 18 వైద్య కళాశాలలకు యూజీసీ షోకాజ్ నోటీసులు..

**మొదటిపేజీ తరువాయి**

ఉత్తర ప్రదేశ్ నుంచి ఒక్కో కాలేజీ చొప్పున ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఈ జాబితాలో ఏపీ నుంచి ఆంధ్రా మెడికల్ కాలేజ్ (విశాఖ); గుంటూరు మెడికల్ కాలేజ్; కర్నూలు మెడికల్ కాలేజ్ ఉండగా.. తెలంగాణ నుంచి ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఉండటం గమనార్హం.కాలేజీల్లో ర్యాంగింగ్ భూతాన్ని కట్టడి చేసేందుకు యాంటీ ర్యాగింగ్ రెగ్యులేషన్స్- 2009 నిర్దేశించిన తప్పనిసరి అంశాలను ఈ కళాశాలలు పాటించలేదని యూజీసీ కార్యదర్శి మనీష్ జోషి తెలిపారు. మరీ ముఖ్యంగా ఈ నిబంధనల ప్రకారం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి యాంటీ ర్యాగింగ్ డిక్లరేషన్‌ను పొందడంలో విఫలమైనట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజుల్లోగా సరైన కారణాలను, లోపాల్ని సరిదిద్దేందుకు తీసుకొనే చర్యల్ని వివరిస్తూ లిఖితపూర్వక వివరణ పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశిత గడువు లోగా సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ షోకాజ్ నోటీసులు


**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వరంగల్ సభలో చేసిన వ్యాఖ్యలు, కులగణన నివేదికపై చేసిన వ్యాఖ్యలపైనా వివరణ ఇవ్వాలని కోరుతూ క్రమశిక్షణ కమిటీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన నివేదిక ప్రతులను మల్లన్న దగ్ధం చేశారు. సర్వేలో 40 లక్షల మంది బీసీలను తగ్గించారని ఆరోపించారు. కుల గణన నివేదికను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. వరంగల్‌లో జరిగిన బీసీ సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర పదజాలంతో రెడ్డి కులాన్ని దూషించడంపై పీసీసీకి ఫిర్యాదులు అందాయి. రెడ్డి కులాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన అతనిపై చర్యలు తీసుకోవాలని పలువురు పార్టీ శ్రేణులు కోరారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి మల్లన్నను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రెడ్డి కులానికి బహిరంగ క్షమాపణ చెప్పి మల్లన్న తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆ సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. వీటన్నింటిపై వివరణ కోరుతూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ జి.చిన్నారెడ్డి మలన్నకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

# పాలమూరుకు శాపం!

**మొదటిపేజీ తరువాయి**

తేలేకపోయిందని పేర్కొన్నారు.ఎంతో ముందు చూపుతో కేసీఆర్ పాలమూరుకు 90 టీఎంసీల నికర జలాలు కేటాయించి ప్రాజెక్టును గట్టెక్కించే ప్రయత్నం చేస్తే.. ఆ విషయాన్ని కేంద్రానికి సరిగా చెప్పలేక తుది అనుమతులను ఇంకింత సంక్లిష్టం చేసిందని వెల్లడించారు. వెరసి..కృష్ణా జలాల నీటి కేటాయింపులు తేలేవరకు పాలమూరు - రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వలేమని పార్లమెంట్ సాక్షిగా కేంద్రం తేల్చిచెప్పిందని వెల్లడించారు. నల్లమల బిడ్డనని చెప్పుకునే రేవంత్ రెడ్డి గారు.. పాలమూరు ప్రాజెక్టు విషయంలో మీ చిత్తశుద్ధి ఏపాటిదో ఈ రోజు తేలిపోయిందని తీవ్ర విమర్శలు చేశారు. కాగా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడం ప్రస్తుతం సాధ్యం కాదని తాజాగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను తిరస్కరించింది. ప్రాజెక్టు సాంకేతిక, ఆర్థిక ముదింపు చేయకుండా.. జాతీయ హోదా సాధ్యం కాదని కేంద్రం స్పష్టం చేసింది.

# జీఆర్ఎంబీ ఛైర్మన్‌గా అజయ్ కుమార్ ప్రధాన్



**విశ్వంభర, హైదరాబాద్‌:** గోదావరి రివర్ మెనెజ్మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) చైర్మన్‌గా అజయ్ కుమార్ ప్రధాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సెంట్రల్ వాటర్ ఇంజనీరింగ్ సర్వీస్ (గ్రూప్ ఏ) లో సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ (ఎస్ఏజీ) ఆఫీసర్ గా ఉన్న ఆయనను అదే సర్వీస్లో హయ్యర్ అడ్మినిస్ట్రేటివ్ (హెచ్ఏజీ)గా ప్రమోట్ చేస్తే కేంద్ర ఉత్తర్వులు జారి చేసింది. జీఆర్ఎంబీ చైర్మన్‌గా ఉన్న ముఖేశ్ కుమార్ సిన్హా కొన్ని రోజుల క్రితం కేంద్ర జల సంఘం చైర్మన్‌గా పదోన్నతిపై నియమితులైన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా అజయ్ కుమార్ ప్రధాన్ నియమితులయ్యారు. జనవరి 30 వతేదిన కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేయగా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

# అవినీతి.. బ్రహ్మ రాక్షసి లాంటిది

**విశ్వంభర, హైదరాబాద్:**



రాజకీయాల్లో హింస, ద్వేషం రెచ్చగొట్టి పావులుగా వాడుకుంటూ సౌధాలు నిర్మించుకుంటున్న వారికి వ్యతిరేకంగా 'అవే' సంస్థ ఏర్పడిందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో 'అవే' 15వ అంతర్జాతీయ సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా జస్టిస్ ఎన్వీ రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఎలాంటి అవినీతికి తావులేకుండా పనిచేసిన వారికి అవార్డులు ప్రదానం చేశారు. అవినీతి తట్టుకోలేక రాజకీయాల్లో ఉండాలా? వద్దా? అని ఆలోచిస్తున్న గొప్పనాయకులు సమాజంలో ఉన్నారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అవినీతి.. బ్రహ్మ రాక్షసి లాంటిది, ప్రజలకు వ్యవస్థల మీద నమ్మకం పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సన్మాన గ్రహీతల్లో చాలా మంది అవమానాలు ఎదుర్కొని ఉంటారు.. అయినప్పటికీ నిజాయితీగా ఉండటం గొప్ప విషయమన్నారు. ''దేశానికి కావాల్సింది నిజాయితీతో కూడిన మేధావులు. ప్రస్తుతం వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులుగా మారి లేదా వారికి డబ్బులు ఇచ్చి అవినీతి చేస్తున్నారు. ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరం ఉంది.. కానీ, ఏ రాజకీయ నాయకులూ ముందుకు రారు. తెలుగు భాష, సంస్కృతికి ప్రాధాన్యత కల్పించాలని తెలుగు మహాసభల్లో కోరితే మాపై అనవసర ప్రచారం చేశారు. తెలుగు భాషను గౌరవించాలి, మాట్లాడాలి. మంచి పని చేయాలంటే అడ్డుపడుతున్నారు. రాజకీయాల్లో నీతివంతుల్ని ఆకర్షించే ప్రయత్నం చేయడం లేదు. పిల్లలకు సామాజిక స్పృహ కల్పించాలి.. సమాజంలో క్లిష్ట పరిస్థితుల్లో బతికేలా నేర్పాలి. వారికి కచ్చితంగా రాజకీయాల గురించి చెప్పాలి. సమాజంలో ప్రశాంతత లేకపోతే మీ ఆస్తులు, జీవితాన్ని అనుభవించలేరు. సోషల్ మీడియాను వాడుకొని రాజకీయ ప్రయోజనం పొందాలనుకుంటున్నారు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. ప్రజలకు ఐదేళ్లకు ఒకసారి అవకాశం వస్తుంది. రాజకీయాల్లో అవినీతి చేస్తే ఉపేక్షించవద్దు. ఈ పరిస్థితి నుంచి బయటపడాలి'' అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.

**సమాజంలో మార్పు రావాలి: ప్రభాకర్ చౌదరి...**

'అవే' సంస్థ ఫౌండర్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. ఫ్యాక్షన్, నేర చరిత్ర ఉన్నవాళ్లు కూడా రాజకీయాల్లోకి వస్తున్నారన్నారు. ''స్థానిక రాజకీయ ప్రతినిధికి లాభం లేకుండా ఏ పనీ జరగడం లేదు. నిజాయతీ గల వ్యక్తులను గౌరవించటానికి అవే సంస్థ పని చేస్తోంది. వారికి గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతోనే సత్కరిస్తున్నాం. సమాజంలో మార్పు రావాలి. లంచం మాటే ఎరుగని వారిని ఈరోజు సత్కరిస్తున్నాం. నీతివంతమైన వారిని సత్కరించుకున్నప్పుడే సమాజంలో అవినీతిని ఎదురించే హక్కు ఉంటుంది'' అని పేర్కొన్నారు.

**అవినీతికి మూలం రాజకీయాలు: చిన్నారెడ్డి..**

మనసులో ధృడ సంకల్పం ఉంటే దేనినైనా ఆచరణలో పెట్టగలమని మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి అన్నారు. ''2014 వరకు ఎన్నికల్లో పోటీ చేయాలంటే డబ్బుతో పెద్దగా పని ఉండేది కాదు. కానీ, ప్రస్తుత రాజకీయాలు ఎన్నికల్లో ఖర్చు పెట్టు.. గెలుపు సంపాదించుకో అన్నట్టుగా ఉన్నాయి. పకడ్బందీగా ఎన్నికలు నిర్వహిస్తే మంచి కుటుంబాలు రాజకీయాల్లోకి వస్తాయి. అవినీతికి మూలం రాజకీయాలే. అక్రమంగా డబ్బులు పంచి ఎన్నికల్లో గెలిచి డబ్బు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నారు. వ్యవస్థ మారాలి. మన నిజాయితీని గుర్తించడానికి కొన్ని సంస్థలు ఉన్నాయని ఇలాంటి సంస్థల ద్వారా తెలుస్తుంది. అవే సంస్థ జాతీయ స్థాయిలో పనిచేస్తోంది. మంచిని ప్రోత్సహించాలి, దేశ భవిష్యత్‌ను కాపాడాలి'' అని చిన్నారెడ్డి అన్నారు.

# ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చలేరు



**విశ్వంభర, హైదరాబాద్:** ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చే అధికారం ప్రభుత్వానికి, అధికారులకు లేదని.. దీనికి సంబంధించి చట్టంలో స్పష్టంగా ఉందని హైకోర్టు తేల్చి చెప్పింది. రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద అనుసరించాల్సిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చలేరని, మార్గదర్శకాలకు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయాలు చెల్లుబాటు కావని స్పష్టం చేసింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో 128 ఎకరాలు విక్రయించేందుకు ధరణి పోర్టల్లో స్లాట్ బుకింగ్‌కు అవకాశం లేకుండా నిలిపివేయడాన్ని సవాలు చేస్తూ వెంకటసుబ్బయ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి విచారణ చేపట్టారు. ఫిటిషనర్ తరఫు న్యాయవాది రవీందర్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. సాదా బైనామా కింద భూమి కొనుగోలు చేశారని తెలిపారు. 1992లో చట్టప్రకారం క్రమబద్ధీకరించుకున్నారని.. దీనికి సంబంధించి పట్టా కూడా జారీ అయిందన్నారు. పెట్టుబడి రాయితీ కింద ప్రభుత్వం అందించిన ప్రోత్సాహకాలు కూడా పొందారన్నారు. ఈ భూమిని విక్రయించడానికి రిజిస్ట్రేషన్ ఫీజు తదితరాలు ఈ-చలానా కింద రూ.30లక్షలకు పైగా చెల్లించి విక్రయం కోసం స్లాట్ బుక్ చేసుకోవాలనుకుంటే బ్లాక్ చేశారన్నారు. జుల్ఫికర్ అలీఖాన్ అనే వ్యక్తి ఇచ్చిన వినతి పత్రం ఆధారంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ రిజిస్ట్రేషన్ కాకుండా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. సర్వే నంబరు 132, 133లో సాదాబైనామా కింద కొనుగోలు చేశారని సీసీఎల్ఏకు చెప్పడంతో ఎలాంటి నోటీసు ఇవ్వకుండా రిజిస్ట్రేషను నిలిపివేయాలని ఆదేశాలు ఇవ్వడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమన్నారు.

రిజిస్ట్రేషన్లు నిలిపివేసే అధికారం సీసీఎల్ఏకు లేదని తెలిపారు. సెక్షన్ 22ఏ జాబితాలో ఉన్నప్పుడుగానీ, కోర్టు ఉత్తర్వులుంటే తప్ప రిజిస్ట్రేషన్‌ను అడ్డుకోరాదన్నారు. ఇరువైపుల వాదనలను విన్న న్యాయమూర్తి ప్రైవేటు పట్టా భూములను రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో చేర్చే అధికారం ప్రభుత్వానికి, అధికారులకు లేదని చట్టం స్పష్టంగా చెబుతోందన్నారు. పిటిషనర్‌కు చెందిన పత్రాలను పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్నట్లయితే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఉత్తర్వుల కాపీ అందిన నాలుగు వారాల్లో పూర్తి చేయాలని ఆదేశిస్తూ న్యాయస్థానం విచారణను ముగించింది.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం

**మొదటిపేజీ తరువాయి**

కేంద్రంతోపాటు మూడు విడతలుగా రాష్ట్రం ఆర్థిక సాయం ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలిపారు. బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని సీఎం తేల్చి చెప్పారు. సమగ్ర పవర్ మేనేజ్‌మెంట్‌తో రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదన్నారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, విద్యుత్ ఎస్ఈలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5 లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఎన్ని పెట్టుబడులు అమల్లోకి వచ్చాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.



**మంత్రులు గేరు మార్చాలి..**

శాఖల పరంగా మంత్రుల పనితీరు మెరుగుపడాలని సీఎం అన్నారు. అందరూ గేరు మార్చాలని సూచించారు. ''మొదటి ఆరు నెలలు మంత్రుల పనితీరును అంతగా పట్టించుకోలేదు. ఇకపై ఎవరినీ ఉపేక్షించను. నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ఆప్కోస్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని శాఖల వారీగా తీసుకోవచ్చు. వాట్సప్ గవరెన్స్‌కు మంచి స్పందన వస్తోంది. వివిధ పథకాల అమలు తీరుపై చేయిస్తోన్న సర్వేల్లో సానుకూల స్పందన వస్తోంది'' అని అన్నారు.

**సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం..**

ఇకపై నాణ్యమైన, పోషక విలువలు కలిగి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మెనూలో చేసిన మార్పులపై సమావేశంలో లోకేశ్ వివరించారు. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినే విధంగా మెనూలో తీసుకొచ్చిన మార్పులను లోకేశ్ ప్రస్తావించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహకారాన్ని లోకేశ్ కోరారు. ఈ పథకం అమలుకు అవసరమైన నాణ్యమైన పోషకాలు కలిగిన సన్న బియ్యం పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# వందే భారత్ స్లీపర్ ట్రైన్స్ వచ్చేస్తున్నాయ్

- ట్రయల్స్ పూర్తి చేసుకున్న స్లీపర్ ట్రైన్
- త్వరలోనే సర్టిఫికేషన్ పూర్తి
- త్వరలోనే అందుబాటులో వందేభారత్ స్లీపర్ ట్రెయిన్స్



**ఢిల్లీః** వందే భారత్ స్లీపర్ ట్రెయిన్స్‌ను త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొని రానున్నారు. 24 కోచ్‌లతో కూడిన ఈ స్లీపర్ ట్రెయిన్స్.. రైల్వే చరిత్రంలో విప్లవాత్మక మార్పును తీసుకొని రానున్నాయి. వందే భారత్ స్లీపర్ కోచ్ ట్రయల్స్‌ను రైల్వే శాఖ విజయవంతంగా చేపట్టింది. 16 కోచ్‌లతో కూడిన ట్రెయిన్‌ను ముంబై-అహ్మదాబాద్ మధ్య ఉన్న 540 కిలోమీటర్ల ట్రాక్‌పై పరిశీలించారు. రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్ట్స్ ఆర్గనైజేషన్ (ఆర్‌డీఎస్ఓ) ఆధ్వర్యంలో ఈ రైలుకు కఠినమైన పరీక్షలు నిర్వహించారు. 2024 డిసెంబర్ 17న చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ 16 బోగీల వందే భారత్ స్లీపర్‌ను రైల్వే శాఖకు అప్పగించింది. తొలుత కోటా డివిజన్‌లో 30 నుంచి 40 కిలోమీటర్ల ట్రాప్‌పై పరీక్షలు నిర్వహించారు. ఈ ట్రెయిన్ 180 కిలోమీటర్ల టాప్ స్పీడ్‌లో కూడా ఎలాంటి సమస్య లేకుండా పరుగులు పెట్టింది. కాగా ఆర్‌డీఎస్ఓ సర్టిఫికేట్ వచ్చిన తర్వాత రైల్వే సేఫ్టీ కమిషనర్ అనుమతి కూడా పొందవలసి ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ మధ్యలో మరిన్ని వందే భారత్ స్లీపర్ కోచ్‌లను తయారు చేయనున్నారు. రాబోయే రెండేళ్లలో వందే భారత్ స్లీపర్ ప్రొడక్షన్‌పై రైల్వే శాఖ ఫోకస్ పెట్టింది. 16 కోచ్‌ల వందే భారత్ స్లీపర్‌లో ఏసీ ఫస్ట్ క్లాస్, ఏసీ టూ టైర్, ఏసీ 3 టైర్ కోచ్‌లు ఉండనున్నాయి. ఈ ట్రెయిన్‌లో 1,128 మంది ప్రయాణించే వీలుంది. ఆటోమెటిక్ డోర్లు, కుషన్ బెర్తులు, వైఫై కూడా అందుబాటులో ఉండనుంది.

# స్థానిక ఎన్నికలు, కులగణన సర్వేపై చర్చించాం

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు. ''స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించాం. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాం. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే ఢిల్లీ వెళ్తున్నాం. ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదు'' అని అన్నారు.

# తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం నమోదు

**మొదటిపేజీ తరువాయి**

2024 మార్చి 8న 15,623 మెగావాట్లుగా నమోదైంది. అయితే ఈ సారి మాత్రం ఒక నెల ముందుగానే పీక్ డిమాండ్‌కు చేరడంతో సమ్మర్‌లో విద్యుత్ వినియోగం ఎలా ఉండబోతున్నదనేది ఉత్కంఠ రేపుతోంది. అయితే రాబోయే వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని 17,000 మెగావాట్ల కంటే ఎక్కువ డిమాండ్‌ను తట్టుకునేలా ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాయని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొనుగోళ్ల విషయంలో గడిచిన 13 నెలల వ్యవధిలో రూ.1,000 కోట్ల ఆదా జరిగినట్లు అధికారులు తెలిపారు.

# తెలంగాణ సచివాలయం వద్ద నకిలీ తహసీల్దార్ కలకలం

## పోలీసుల అదుపులో నిందితుడు




**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ సచివాలయంలోకి నకిలీ తహసీల్దార్ వెళ్లేందుకు ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. తిప్పర్తి తహసీల్దార్ అని చెప్పి అంజయ్య అనే వ్యక్తి నకిలీ ఐడీ కార్డుతో సచివాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా.. భద్రతా సిబ్బందికి అనుమానం వచ్చి అడ్డుకున్నారు. తిప్పర్తి ఎంఆర్వో కార్యాలయానికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవడంతో అంజయ్య నకిలీ తహసీల్దార్ అని తేలింది. ఎస్‌టీఎఫ్ ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సైఫాబాద్ పోలీసులు అంజయ్యను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అంజయ్య వచ్చిన వాహనంపై కూడా తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అని స్టిక్కర్ ఉండటంతో పోలీసులు కంగుతిన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

## హైకోర్టు సంచలన ఆదేశాలు

**విశ్వంభర, హైదరాబాద్‌:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ డీసీపీ రాధాకిషన్ రావును ఈ నెల 12 వరకు అరెస్ట్ చెయొద్దని హైకోర్టు పంజాగుట్ట పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. తనపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో నమోదైన కేసును కొట్టివేయాలంటూ రాధాకిషన్ రావు హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై గురువారం ధర్మాసన విచారణ చేపట్టింది. ఫోన్ ట్యాపింగ్ పాల్పడ్డారని కాంగ్రెస్ నేత, రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుతో పాటు రాధాకిషన్ రావుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# కేంద్ర మంత్రులను కలిసిన కేటీఆర్

### యూజీసీ నిబంధనలతో విద్యార్థులకు నష్టం : ఢిల్లీలో కేటీఆర్



**ఢిల్లీ:** కల్వకుంట్ల తారక రామారావు నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేటసిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పామన్నారు. అలాగే, జాతీయ రహదారి 365బీని పొడిగించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరామన్నారు. ఇక పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడాల్సిందేనన్నారు. అనర్హత వేటు పిటిషన్లపై న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసిన కేటీఆర్.. జాతీయ రహదారిని విస్తరించాలని రిక్వెస్ట్..!**

కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గురువారం కలిశారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో కలిసి ఢిల్లీలో కలిసి జాతీయ రహదారి విస్తరణపై విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవే 368బీ సూర్యాపేట నుంచి సిరిసిల్ల వరకు ఉన్న ప్రపోజల్‌ను వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కేటీఆర్ కోరారు. దాంతో రహదారి వెంట ఉన్న తెలంగాణలోని ప్రముఖ ఆలయాలైన వేములవాడ రాజేశ్వరస్వామి దేవస్థానం, కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం, ధర్మపురం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాలు మరింత అనుసంధానమవుతాయని తెలిపారు.అలాగే, నేషనల్ హైవే 63కి అనుసంధానం కలుగుతుందన్నారు. గతంలోనే మాజీ సీఎం కేసీఆర్ ఈ ప్రతిపాదనలు చేశారన్నారు. మానేరు నదిపై రోడ్డుకమ్‌రైలు వంతెనను నిర్మించాలని కేటీఆర్ బృందం విజ్ఞప్తి చేసింది. ఈ ప్రతిపాదనలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని కేంద్ర మంత్రికి తెలియజేసిన బీఆర్ఎస్ నేతలు తెలిపారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, రాజ్యసభలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సురేష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి తదితరులు ఉన్నారు.

## 'పాలమూరు-రంగారెడ్డి'కి కాంగ్రెస్, బీజేపీ శాపం: మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్ :** పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతలకు కాంగ్రెస్, బీజేపీలు శాపంగా మారాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వమని కేంద్రం ప్రకటించడంపై బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాలమూరు బిడ్డ అయి ఉంది రేవంత్‌రెడ్డి ఏడాదిగా పాలమూరు ఎత్తిపోతల పనులను పడావు పెట్టారని ఆరోపించారు. 31 సార్లు ఢిల్లీకి వెళ్లినా ఒక్కసారి కూడా కేంద్రాన్ని అడిగిన పాపాన పోలేదని పేర్కొన్నారు. ఏడాదిగా ఏపీ అక్రమంగా నీళ్లను తరలిస్తున్నా సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి తీసుకున్న చర్యలు శూన్యమని తెలిపారు. 90 శాతం పూర్తయిన పాలమూరు ఎత్తిపోతలలో మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయకుండా రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. 12 మంది ఎమ్మెల్యేలను గెలిపించినందుకు కాంగ్రెస్, ఒక ఎంపీని గెలిపించినందుకు బీజేపీ పాలమూరు ప్రజలకు ఇస్తున్న రిటర్న్ గిఫ్ట్ ఇదేనా? అని ప్రశ్నించారు. పాలమూరు సభలో పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇస్తానన్న ప్రధాని మోడీ మాట తప్పారని పేర్కొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు నిరసనగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం




**విశ్వంభర, ఖలీల్‌వాడీ ( నిజామాబాద్) :** తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ 2024 సర్వే ప్రకారం కాకుండా 2011 ప్రకారం వర్గీకరణ చేయడం సమంజసం కాదన్నారు. ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఎడ్ల నాగరాజు,అంగరి ప్రదీప్, అలుక కిషన్, జిల్లా మాల మహానాడు అధ్యక్ష,కార్యదర్శులు ఆనంపల్లి ఎల్లయ్య, నాంది వినయ్ కుమార్,కోశాధికారి నీలగిరి రాజు, టీం చైర్మన్ ఉదయ్ కుమార్,కో చైర్మన్ దేవదాస్, స్వామిదాస్, జిల్లా నాయకులు గోపు ప్రభాకర్,బొడ్డు నర్సింగ్,అర్గుల సురేష్, బాలయ్య, నారాయణ, బొడ్డు లక్ష్మణ్,గంగాధర్, రామచందర్, దయానంద్, సాయన్న, సాయిలు పాల్గొన్నారు.

## రెండు వారాల్లో వసతి గృహల మెనూపై నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు



**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యార్థుల వసతి గృహలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన మెను వివరాల పై రెండు వారాల్లో నివేదికలు ఇవ్వాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించినట్లు అడ్వకేట్ చిక్కుడు ప్రభాకర్ బుధవారం తెలిపారు. అదే విధంగా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవన వివరాలు సమర్పించాలని కూడా కోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. వసతి గృహలు, పాఠశాలల భవనాలపై రెండు వేర్వేరు పిటిషన్లను ధాఖలు చేయగా హైకోర్టు ధర్మాసనం సుజయ్ పాల్, రేణుక యారా నేతృత్వంలోని ధర్మాసనం విచారించినట్లు తెలిపారు.

## ట్యాంకుపై నుంచి దూకేందుకు మహిళ యత్నం.. రక్షించిన పోలీసులు



**విశ్వంభర, జగద్గిరిగుట్ట :** వాటర్ ట్యాంకు పైకెక్కిన ఓ మహిళ కిందకు దూకుతానంటూ హల్‌చల్ చేసిన ఘటన జగద్గిరిగుట్ట సమీపంలోని వెంకటేశ్వరనగర్‌లో చోటు చేసుకుంది. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట సమీప వెంకటేశ్వరనగర్‌లో రాధిక (40) తన పదేండ్ల కుమారుడితో కలసి నిసముంటోంది. ఒంటరి మహిళ అయిన ఆమె తరచూ ఇంటి యజమానులు, కల్లు కంపౌండ్ల వద్ద, పరిచయస్తులతో గొడవ పడేది. తనకు ఇతరులు అన్యాయం చేశారంటూ పలుసార్లు పోలీస్‌స్టేషన్‌కి వచ్చి హడావుడి చేసేది.ఈ నేపథ్యంలో గురువారం తన కుమారుడికి ఆధార్‌కార్డు ఇవ్వాలంటూ స్థానికంగా ఉన్న ఈసేవ కేంద్రానికి వెళ్లింది. బర్త్ సర్టిఫికెట్లు, ఇతర పత్రాలతో దరఖాస్తు చేయాలని ఈసేవ కేంద్రంలోని సిబ్బంది సూచించారు. అవేవీ లేకుండా ఆధార్ ఇవ్వాలని వాదనకు దిగింది.

ఆ పై తన కుమారుడిని వెంటపెట్టుకుని జగద్గిరిగుట్ట వెంకటేశ్వర ఆలయ పరిసరాల్లోకి వెళ్లింది. సమీపంలోని వాటర్‌ట్యాంకు పైకెక్కిదూకుతానని బెదిరించింది. అక్కడివారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు చేరుకోగా ట్యాంకర్‌పై వేలాడుతూ కనిపించింది. దీంతో పోలీసులు ఆమెకు నచ్చజెప్పి రెయిలింగ్‌నుంచి పైకిలాగారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించి మరోసారి ఇలాంటి ప్రయత్నాలు చేయవద్దని కౌన్సిలింగ్ ఇచ్చారు.

# బీసీ జాతికి ద్రోహం చేయొద్దు

**- మాజీ మంత్రి జోగు రామన్న**




**విశ్వంభర, హైదరాబాద్ :** పొన్నం చెంచాగిరి మానుకోవాలని.. బీసీ జాతికి ద్రోహం చేయొద్దని.. సీఎం రేవంత్ రెడ్డికి తొత్తుగా మారొద్దని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రీ సర్వే కోరితే తప్పేమిటని నిలదీశారు. ప్రభుత్వం గణాంకాలు తప్పని రుజువు చేస్తామని.. చర్చకు రావాలని డిమాండ్ చేశారు. కుల గణన సర్వే తప్పుల తడక అని.. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే గణాంకాలతో సహా నిరూపించారని అన్నారు. అయినా సీఎంకు, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి అర్థం కావడం లేదన్నారు. జనవరి 7న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఓటర్ల జాబితాలో 3 కోట్ల 35 లక్షల మంది ఉన్నారని.. అలాగే 18 ఏళ్లలోపు పిల్లలు 25 శాతం ఉంటారని.. అంతా కలిపితే 4 కోట్ల 18 లక్షల జనాభా అవుతుందని అన్నారు. ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి 3 కోట్ల 75 లక్షల జనాభాకు పరిమితం చేశారని ఆరోపించారు.మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు ద్రోహం చేస్తూ కాంగ్రెస్ నిజస్వరూపం బయట పెట్టారని, తూతూ మంత్రంగా సర్వే చేశారని అన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ కూడా సర్వే రిపోర్ట్‌ను తప్పు బట్టిందన్నారు. 30 లక్షల మేర బీసీల జనాభాను తక్కువ చేసి చూపారని ఆరోపించారు. మళ్ళీ సర్వే చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే పల్లె రవికుమార్ గౌడ్ అసెంబ్లీలో ప్రభుత్వం పెట్టిన కులగణన రిపోర్టు పచ్చి మోసమన్నారు. ఖబర్దార్.. కాంగ్రెస్ నాయకులారా.. బీసీలను మోసం చేస్తే మీ పార్టీ భూస్థాపితం కాక తప్పదని హెచ్చరించారు. బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిషోర్ గౌడ్ మాట్లాడుతూ.. కులగణన మొదలు పెట్టినప్పటి నుంచే రేవంత్‌రెడ్డి బీసీలపై కుట్ర మొదలు పెట్టారని అన్నారు. తక్షణమే ఆ రిపోర్టుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం జరిగేదాకా కాంగ్రెస్ మెడలు వంచుతామన్నారు.

## బీఆర్ఎస్‌వి దిగజారుడు రాజకీయాలు: మంత్రి సీతక్క



**విశ్వంభర, హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీవి దిగజారుడు రాజకీయాలని.. ప్రజలను రెచ్చగొట్టేలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నదని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. గాంధీభవన్‌లో మంత్రి సీతక్క సమక్షంలో ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గానికి చెందిన పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి సీతక్క పార్టీలోకి ఆహ్వానించారు. రైతు భరోసా నిధులను రైతు ఖాతాల్లో జమ చేస్తున్నామని.. కొన్ని యూట్యూబ్ చానల్‌లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. అబద్ధాలు ఎంతో కాలం నిలవవు అని.. ప్రజలకు వాస్తవాలు తెలుసు అని అన్నారు. అధికారం పోగానే బీఆర్ఎస్ నేతలు అక్కసు వెల్లగకుతున్నారని.. రాష్ట్రంలోని సమస్యలకు బీఆర్ఎసే కారణమని విమర్శించారు. పదేళ్లు పట్టించుకోకపోవడంతోనే సమస్యలు తిష్ట వేశాయని.. తప్పుడు లెక్కలు చెప్పటంలో ఆ పార్టీ దిట్ట అని అన్నారు. 1,200 మంది అమరవీరులు అని చెప్పి.. తెలంగాణ వచ్చిన తర్వాత సంఖ్యను 400లకు కుదించారన్నారు. కులగణన సర్వేలో అధికారులు ఇంటింటికి వెళ్లి లెక్కలను తేల్చారన చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ స్పాన్సర్ లీడర్స్ టార్గెట్ చేసి విమర్శలు చేస్తున్నారని అన్నారు. సంక్షేమ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.

## పదో తరగతి విద్యార్థుల ఇంటికి కలెక్టర్..

**100% ఉత్తీర్ణత లక్ష్యంతో వినూత్న కార్యక్రమం**



**విశ్వంభర, యాదాద్రి భువనగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ హనుమంతరావు వసతి గృహాల్లో బస, విద్యార్థుల ఇంటి తలుపు తట్టే కార్యక్రమాలను చేపట్టారు. సంస్థాన్ నారాయణపురంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో రాత్రి బస చేసిన కలెక్టర్.. తెల్లవారుజామున 5 గంటలకే కంకణాలగూడెం వెళ్లి పదో తరగతి విద్యార్థి ఇంటి తలుపు తట్టారు. జిల్లాలోని 86 గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశంతో ఇదే రోజున ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. C గ్రేడ్‌లో ఉన్న 800 మంది విద్యార్థుల ఇంటి తలుపు తట్టి వారిలో ప్రేరణ కలిగించే కార్యక్రమం చేపట్టారు.

# రెండు గంటల్లోనే మా 16 మంది అభ్యర్థులకు ఫోన్లు..

**బీజేపీపై కేజ్రీవాల్ ఆరోపణలు**



**ఢిల్లీ:** మరో రెండు రోజుల్లో ఢిల్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. చాలావరకు సర్వేలు భాజపాకే పట్టం కట్టాయి. ఈ పరిణామాల నడుమ ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కాషాయ పార్టీపై విరుచుకుపడ్డారు. ఆప్ అభ్యర్థులకు గాలం వేసేందుకు బీజేపీ యత్నిస్తోందని ఆరోపించారు. సర్వేలన్నీ ఆ పార్టీకే అనుకూలంగా ఉంటే.. ఆప్ నేతలను సంప్రదించాల్సిన అవసరం ఏముందని 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. ''దూషణల పార్టీకి 55కు పైగా సీట్లు వస్తాయని కొన్ని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. అయితే.. గత రెండు గంటల్లోనే మా పార్టీకి చెందిన 16 మంది అభ్యర్థులకు ఫోన్లు వచ్చాయి. ఆప్‌ను వీడి భాజపాలో చేరితే మంత్రి పదవి ఇస్తామని, రూ.15 కోట్ల చొప్పున ఇస్తామని ఆఫర్ చేశారు. ఆ పార్టీకే 55కుపైగా సీట్లు వస్తుంటే.. మా అభ్యర్థులకు ఫోన్లు చేయాల్సిన అవసరం ఏముంది? దీన్నిబట్టి చూస్తే.. నకిలీ సర్వేలు నిర్వహించారని స్పష్టమవుతోంది. కొంతమంది అభ్యర్థులను లాక్కునే ఉద్దేశంతోనే ఇటువంటి వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఏదేమైనా మావాళ్లు ఒక్కరూ అమ్ముడుపోరు'' అని కేజ్రీవాల్ ట్వీట్ చేశారు.

అంతకుముందు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సైతం ఇదే విధమైన ఆరోపణలు చేశారు. తమ పార్టీని చీల్చేందుకు భాజపా యత్నిస్తోందన్నారు. అటువంటి ఫోన్ కాల్స్‌ను రికార్డు చేయాలని, ఒకవేళ నేరుగా భేటీ అయితే సీక్రెట్ కెమెరాలతో చిత్రీకరించాలని తమ నేతలకు సూచించామన్నారు. ఇదిలా ఉండగా.. ఢిల్లీలో 5న పోలింగ్ పూర్తికాగా.. 8న ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి ఢిల్లీ పీఠాన్ని భాజపా కైవసం చేసుకోనుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయడంతో కాషాయ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## వేర్వేరు సంఘటనల్లో ముగ్గురు డ్రగ్స్ విక్రేతలు, వినియోగదారుల అరెస్ట్

**విశ్వంభర, మాదాపూర్:** వేర్వేరు సంఘటనల్లో మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ముగ్గురు నిందితులతోపాటు బెంగుళూరుకు చెందిన మరో ఐటీ ఉద్యోగి పరారీలో ఉన్నారు. ఈ సంఘటన గురువారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం ఇజ్జత్ నగర్ అలేఖ్య హోమ్స్ నివాసి చంద్రపు ప్రసన్నకుమార్ రెడ్డి (28) ప్రైవేట్ కంపెనీలో విదులు నిర్వహిస్తున్నాడు. బెంగుళూరులోని హెబ్బల్ వాసి కెవిన్ (40) డ్రగ్స్ వ్యాపారి.. ఈ నెల 6న ప్రసన్నకుమార్‌రెడ్డికి డ్రగ్స్ విక్రయించేందుకు మాదాపూర్ లోని హైటెక్స్ మెటల్ చార్మినార్ వద్దకు వచ్చాడు.దీనిపై విశ్వసనీయ సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు డ్రగ్స్ వ్యాపారి కెవిన్‌ను అరెస్ట్ చేసి ప్రసన్న కుమారురెడ్డి వద్ద రూ.5 లక్షల విలువైన 23 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పాల్వంచ వాసి జూపల్లి విశ్వమిత్ర, మణికొండ నివాసి శ్రీనివాస సాయి దీపక్, సికింద్రాబాద్ వాసి వరుణ్ గౌడ్ పరారీరీ ఉన్నారు. ఇదివరకు కెవిన్.. బెంగుళూరులో డ్రగ్స్ విక్రయించేవాడని పోలీసులు చెప్పారు. కెవిన్ ప్రస్తుతం హైదరాబాద్‌లో డ్రగ్స్ విక్రయించడం మొదలుపెట్టాడని పోలీసులు తెలిపారు. పోలీసులు వీరి వద్ద నుండి రూ.5 లక్షల విలువైన కొకైన్, రూ.10 లక్షల విలువైన బ్రెజ్జా కారు (టీఎస్ 15 ఎఫెకె 8341) లను స్వాధీనం చేసుకున్నారు.

మరో ఘటనలో మాదాపూర్‌లోని చందానాయక్ తండా పీజీ హస్టల్‌లో ఉంటున్న గుత్తా తేజ కృష్ణ (28) ఆర్కిటెక్ట్‌గా పని చేస్తున్నాడు. బెంగుళూరుకు చెందిన సంధ్య (27) ఐటీ ఉద్యోగం చేస్తూ డ్రగ్స్ సరఫరా చేస్తుండగా ఈ నెల 6న మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నాడు. ఈ సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు గుత్తా తేజ కృష్ణను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌పై తరలించారు. మరో నిందితురాలు సంధ్య పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తేజ కృష్ణ వద్ద నుండి రూ.1.33.680 లక్షల విలువైన 11.14 గ్రాముల ఎండీఎంఏతోపాటు రూ.20 వేల విలువైన మొబైల్ ఫోన్లను జప్తు చేశారు. డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసినందుకు ఎస్ఓటీ బృందాన్ని మాదాపూర్ డీసీపీ వినీత్ అభినందించారు.

## గజ్వేల్, సూర్యాపేటలో కాంగ్రెస్ బహిరంగ సభలు



**విశ్వంభర, హైదరాబాద్ :** ఫిబ్రవరి నెలలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించతలపెట్టామని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌తెలిపారు. గజ్వేల్ లో ఎస్సీ వర్గీకరణ సభ, సూర్యాపేటలో బీసీ కుల గణన బహిరంగ సభలు నిర్వహించనున్నామన్నారు. బహిరంగ సభలకు ఏఐసీసీ అగ్రనేతలకు రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలను ఆహ్వానించేందుకు ఢిల్లీకి వెళుతున్నామని చెప్పారు. గురువారం ఎంసీహెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన సీఎల్పీ సమావేశం అనంతరం మీడియాతో పీసీసీ ఛీఫ్‌మాట్లాడారు. స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యతన సమావేశం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కుల గణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని ఆయన తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించామన్నారు. ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలను వెల్లడించారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని, కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, వారి దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని సూచనలు చేయడం జరిగిందన్నారు. పీసీసీ కార్యవర్గంపై సలహాలు తీసుకున్నాం. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించామని పీసీసీ ఛీఫ్ తెలిపారు. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా వివరించడం జరిగిందన్నారు. సీఎం, దీపా దాస్ మున్షీతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి భేటీ అయ్యారన్నారు. ప్రధానంగా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశామన్నారు. వర్గీకరణ, కులగణన ప్రచారానికి ఎమ్మెల్యేలు, డీసీసీలకు దిశానిర్దేశం చేశామని పీసీసీ ఛీఫ్‌ఈ సందర్భంగా తెలిపారు.

## సుపారీ గ్యాంగ్‌తో హత్య..

**మమత హత్య కేసులో వీడిన చిక్కుముడి**

**విశ్వంభర, గంగాధర:** కరీంనగర్ జిల్లాలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. బెల్లంపల్లికి చెందిన మమతను జనవరి 27న హత్య చేసి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి శివారులో పడేసిన విషయం తెలిసిందే. వివాహేతర సంబంధమే మమత హత్యకు కారణమని పోలీసులు నిర్ధరించారు. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కాసిపేటకు చెందిన మమత.. జనవరి 27న తన కుమారుడితో కలిసి బెల్లంపల్లి నుంచి కారులో బయలుదేరింది. ఆ తర్వాత కరీంగనర్ జిల్లా కొండనపల్లి శివారులో శవమై కనిపించింది. తల్లితో పాటు ఉన్న నాలుగేళ్ల బాలుడు ధ్రువ కనిపించకుండా పోయాడు. స్థానికంగా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో నిందితులు పరారైన కారు నంబర్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరికి చెన్నైలోని ఒక లాడ్జిలో బాలుడు క్షేమంగా ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లి సంరక్షణలోకి తీసుకున్నారు. బాలుడిని అతని నానమ్మకు అప్పగించారు.

నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. ప్రాథమిక దర్యాప్తులో లభించిన ఆధారాల ప్రకారం వివాహేతర సంబంధమే హత్యకు కారణమని నిర్ధరించారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. మమత.. భర్తతో విడిపోయి సింగరేణి ఉద్యోగి భాస్కర్‌తో కలిసి ఉంటుందని గుర్తించారు. మమతకు భారీగా డబ్బు ఇస్తున్నాడని భాస్కర్ కుటుంబం తీవ్ర ఆగ్రహంతో ఉండేది. ఈ క్రమంలోనే భాస్కర్ కుటుంబ సభ్యులు రూ.5 లక్షలు సుపారీ ఇచ్చి మమతను హత్య చేయించినట్లు పోలీసులు తేల్చారు. భాస్కర్ సోదరి, ఆమె స్నేహితుడు రఘు, సుపారీ కిల్లర్ కల్యాణ్, భాస్కర్ తండ్రి, అక్క సమీప బంధువును అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ధిక్కార స్వరం.. ఈ రూపాంతరం

జనజాగృతమొనరించేదే నిజమైన కవిత్వం. ఒకప్పుడు కేవలం రసానుభూతిని కలిగించడమే కవిత్వ ప్రధాన లక్ష్యంగా కొనసాగింది కానీ నేటి కవిత్వం దాని లక్ష్యాన్ని విస్తృత పరుచుకున్నది. రసానుభూతితోపాటు పాఠకులను ఆలోచింపజేయడం, అభ్యుదయ సమాజ నిర్మాణం వైపు పయనింప చేయడం కవిత్వ లక్ష్యాలుగా మారాయి. ఇటువంటి ప్రగతి కాముక లక్ష్యంతో ప్రద్యుమ్న కవిత్వం రూపాంతరం మన ముందుకు వచ్చింది.

సకల జనుల సంక్షేమమే నా ఎజెండా
మానవ ప్రగతే నాకు గీటురాయి
ఏ దోపిడీ లేని సమసమాజమే నా లక్ష్యం
ఈ సంక్షోభాలు లేని ఆర్థిక వ్యవస్థలే నాకభినందనీయం

అంటూ తన కవిత్వ లక్ష్యాన్ని స్పష్టం చేస్తున్నాడీ కవి.

'కవిత రాయడమంటే
నాలోకి నేను ప్రయాణించడం
అంతర్లోకాలను సందర్శించడం ...' అనే స్పృహ కలిగి ఉన్న కవి కనుకనే లోతైన, గాఢత కలిగిన కవిత్వాన్ని అందించగలిగారు. తన కవిత్వ లక్షణాలను కూడా నా కవిత ద్వారా చెప్పుకున్నారు ఈ కవి.

నా కవిత్వం నిత్యాగ్ని జ్వాల
న్యాయాలు అక్రమాలపై
ఝుళిపించే కొరడా
రాజుకున్న కొలిమి
పేదవాడి ఆకలి మంట... అని చెప్పుకున్న ఈ కవిత్వ పాదాలు అక్షరసత్యాలు.

అధికారం దరి చేరకముందు ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచిన నాయకుడు అధికార పీఠం చేజిక్కించుకున్న తర్వాత 'వాడో విచిత్రమైన అసాంఘిక జంతువుగా రూపాంతరం చెందుతాడు' అంటూ తన రూపాంతరం కవితలో వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. నేటి రాజకీయ నాయకుల తీరును బట్టబయలు చేసిన కవిత ఇది.

మరొక ప్రతీకాత్మకమైన కవిత 'మూల స్తంభాలు'. ఈ కవితలో మనిషి కాళ్ళను వస్తువుగా చేసుకుని రాసినట్లు పైకి అనిపించినా కాళ్లను అట్టడుగు వర్గాల కష్టజీవులకు ప్రతీకగా చెప్పాడు కవి. మనిషి దేహాన్ని నిలబెట్టడానికి కాళ్లు ఎంత అవసరమో దేశాన్ని నిలబెట్టడానికి కష్టజీవుల అవసరం అంతే ఉంది అనే స్పృహ ఈ కవిత చదివిన తర్వాత కలుగుతుంది.

జగతి పురోగతికి మూలమైన ప్రశ్నను కవిత్వ వస్తువుగా చేసుకుని చక్కని కవిత రాశారు ప్రద్యుమ్న గారు. 'ప్రశ్నకు సమాధానం చెప్పగలవాడే ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తాడు' అని స్పష్టం చేస్తూ ప్రశ్నకు సమాధానం చెప్పలేని వాడు మతాన్ని దేవుణ్ణి తెరమీదకు తెస్తాడు' అంటూ హేతువాద దృక్పథంతో వ్యాఖ్యానిస్తారు.

'సోక్రటీస్ నుంచి సాయిబాబా దాకా
తర తరాలుగా జరుగుతున్నదిదే కదా!
ప్రశ్నను అంతమొందించడం' అంటూ రాజ్యం అణచివేత ధోరణిని నిరసించారు.

'హత్య చేయబడ్డ ప్రశ్నలన్ని
లక్షల సంఖ్యలో మళ్లీ జన్మిస్తాయి.
నియంతృత్వాన్ని భూస్థాపితం చేస్తాయి' అనే ఆశాభావాన్ని వ్యక్తం చేసిన ఈ కవి ప్రగతి కాముకత్వం ఈ కవితలో కనిపిస్తుంది.

మరోచోట 'మనది వేద భూమే కదా!
భక్తి పేరుతో మోసాలెందుకు
మనుషుల మధ్య అంతరాలు ఎందుకు
మానవత్వాలకు రంగులు ఎందుకు.. అంటూ సూటిగాప్రశ్నించారు.

మనిషికి ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసే కవిత అయినా సాగిపోవాలి. మనిషికి కష్టం వచ్చినప్పుడు ఆగిపోయే వేళ ఇటువంటి కవిత్వం చదివితే తప్పకుండా సాగిపోవాలనే బలమైన ఆకాంక్ష కలిగి తీరుతుంది.


"మూసుకుపోతున్న కనురెప్పలను
బలవంతంగా తెరిపించాలి
సాగిలపడుతున్న కాళ్లతో
ఇంకొంత దూరం నడవాలి
ఒక ఆశయం కోసం
ప్రతిరోజు పోరాటం చేయాలి"

ఒక శ్రీశ్రీ ఒక అలిశెట్టి కవిత్వాన్ని చదివినప్పుడు కలిగిన స్ఫూర్తి ప్రద్యుమ్న కవిత్వాన్ని చదివినప్పుడు కలుగుతుంది అనడంలో అతిశయోక్తి లేదు. నానాటికి నిర్వీర్యం అవుతున్న నేటి యువతరానికి కావలసిన కవిత్వం ఇది.

శాస్త్ర సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్ది సామాజికంగా కొన్ని అవాంఛనీయమైన మార్పులు సమాజంలో చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పటి ఉద్యమ స్ఫూర్తి, దిక్కార ధోరణి రోజురోజుకు కుంటుపడుతున్నది. మనకు రావలసిన హక్కుల కోసం కూడా గొంతెత్త లేక పెట్టుబడిదారుల అడుగులకు మడుగులొత్తుతున్న వైనాన్ని ఈ కవి తీవ్రంగా నిరసించాడు.

'వెట్టి చాకిరిని భుజాన వేసుకుని మోయడం
పూర్వజన్మ సుకృతమని సరి పెట్టుకోవడం
స్వేచ్ఛను ఒకని కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టడం
ఆత్మగౌరవాన్ని అమ్ముకొని సంతృప్తి పొందడం' మొదలైన బానిసత్వపు ఆలోచనలను వీడనాడాలని ఈ కవి పిలుపునిస్తున్నారు.

కుహనా మేధావుల్లారా
కూపస్త మండూకాల్లారా
కండ్లు తెరవండి




అజ్ఞాన తిమిరము నుండి బయటపడండి అని హితబోధ చేస్తున్నారు.

నేటి లోకం పోకడను కళ్ళ ముందు నిలిపే కవిత 'డిస్ట్రక్షన్'. ఏరు దాటి తెప్ప తగలెయ్యడం, ఒకని మోచేతి కింది నీళ్లు తాగడం, ఏరోటికాడి పాట ఆరోటి కాడ పాడడం, గోడ మీది పిల్లిలా ప్రవర్తించడం, తోటి మనుషుల రక్తాన్ని జలగల్లా పీల్చడం, దొంగ భక్తితో కొంగ జపాలు చేయడం, ఊసరవెల్లిలా రంగులు మార్చడం... మొదలైన ఆధునిక మానవుని అపసవ్య ధోరణులను ప్రశ్నించే కవిత ఇది.

తాత్వికత మేళవించిన కవిత్వము ప్రద్యుమ్న గారి ఈ కవిత్వ సంపుటిలో కనిపిస్తుంది.

'జనన మరణాల మధ్య
మనిషి చేసే ప్రయాణమే
జీవితం'

జీవితానికి ఇంత సంక్షిప్తమైన ఇంత స్పష్టమైన నిర్వచనం మరొకటి ఉంటుంది అనుకోం. అలాగే జీవితాన్ని మరోచోట పద్మవ్యూహంతో పోల్చారు.

జీవితం
అనూహ్య సంఘటనా జనితం
నాదాత్మకం లయాత్మకం అంటూ నిర్వచించారు.
దేనికి బెంబేలెత్తి పారిపోకూడదు
ఎదిరించి నిలవాలి
ధైర్యంగా నిలబడ్డవాడినే
విజయం వరిస్తుంది... అంటూ ఆత్మస్థైర్యాన్ని తొలగించే కవిత్వ వాక్యాలు జీవితం పట్ల ఒక సానుకూల దృక్పథాన్ని ఏర్పరుస్తాయి. జీవన సంద్రాన అనే మరో కవిత కూడా ఈకోవలోనిదే.

'జీవితం అనే కడలిని ఈదుతున్నప్పుడు
పెద్ద పెద్ద ద్వీపాల్లాంటి తిమింగలాలు
వెదురు పడతాయి మింగేయడానికి' అని హెచ్చరిస్తూనే
ఆత్మ రక్షణ కోసం ఆయుధాన్ని ధరించి
అచంచలమైన జీవితేచ్ఛతో
ముందుకు కదిలిపోవాలని పిలుపునిస్తున్నాడు.

'సూర్యోదయం కోసం' కవిత పైకి ఒక ఆసక్తికరమైన కథనంలా కనిపించినా అంతర్లీనంగా తిరగబడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయనే సందేశాన్నిచ్చినట్లు కనిపించింది. సాయంకాలం వేట కుక్కలు ఊర్లోకి రావడం. మనుషులను వెంటాడి వేటాడడం, మనిషి ఎదురుతిరిగినప్పుడు వేట కుక్కలు పారిపోవడం మొదలైన సన్నివేశాలు నర్మగర్భంగా తిరుగుబాటు అవసరాన్ని చెప్పాయి.

సద్విమర్శను సహృదయంతో స్వీకరించగలిగిన విశాల హృదయం ఈ కవికి ఉంది. అందుకే

విమర్శకులు లేనిదే మనం
ఉన్నత స్థానాలకు ఎదగలేం
వాళ్లు మన హృదయంలో
నూతన ఉదయాలకు తెరలేపుతారు.
సద్విమర్శకు సదా కృతజ్ఞులం.. అంటూ ప్రకటించారు.పి

రూపాంతరం కవిత్వ సంపుటిలో యుద్ధ వ్యతిరేకమైన శాంతికాముకమైన కవిత్వం కూడా కనిపిస్తుంది.

యుద్ధోన్మాదాన్ని
ఉరి కంభమెక్కించడమే
ప్రపంచ శాంతికి పరిష్కారం అని తేల్చి చెప్పారు.

నానాటికి జీవ కారుణ్య స్పృహ కోల్పోతున్న మానవ కిరాతక ఆలోచనలను, హింసా ప్రవృత్తిని చాటి చెప్పే కవిత ఆత్మార్పణ. ఆనంద డోలికల్లో విహరిస్తున్న నెమళ్ళలో ఒక నెమలిని సంహరించినప్పుడు మరో నెమలి ఆత్మార్పణ చేసుకోవడం ఈ కవితలో ఇతివృత్తం. మనిషి స్వార్థ బుద్ధిని ఉత్తమ పురుషలో చెప్పాడు కవి.

ప్రకృతితో మమేకమై జీవించడం బుద్ధి జీవుల లక్షణం. ప్రకృతిని శాసించాలనుకోవడం అవివేకం. అత్యాశపరుడైన మనిషి ప్రకృతి శాసనాలను అతిక్రమించడానికి ఏమాత్రం వెనుకాడడం లేదు. మనిషి ప్రవృత్తిని ప్రద్యుమ్న ఇలా చెప్తారు

సమస్త ప్రకృతి నీ తన అరచేతిలో బంధించాలని
కదిలే కాలాన్ని ఒక్క క్షణమైనా ఆపాలని
శాశ్వతంగా తనకు తానే సాటి కావాలని
మానవుని విశ్వ ప్రయత్నం... అంటూ మనిషి వికృత తత్వాన్ని పాఠకుల ముందు ఉంచారు.

బాల్యం గూర్చిన కవిత రాస్తూ బాల్యాన్ని ఉదయానికి ప్రతీకగా చెప్పారు. ఉదయం ఒక అందమైన స్మృతి కావ్యమని అభివర్ణించారు.

పుస్తకం అన్నా అక్షరం అన్నా ఈ కవికి ఎనలేని అభిమానం.

పుస్తకం నన్ను మనిషిని చేసింది
విశ్వ మానవుని చేసింది అంటూ పుస్తకం గొప్పదనాన్ని తెలియజేశారు.

అక్షరాలు నాతో మాట్లాడుతాయి
నన్ను ఓదార్చుతాయి
నా కన్నీళ్లను తుడుస్తాయి
నన్ను అనంత సౌందర్య లోకాలకు తోడుకొని వెళ్తాయి... అంటూ అక్షరాలపై అనంతమైన ప్రేమను కనబరిచారు.

ప్రొఫెసర్ సాయిబాబా గురించి రాసిన ఎలిజి కవిత్వం, శివారెడ్డి గింజల నరసింహారెడ్డి గార్ల గురించి స్తుతి కవిత్వం వారి ఔన్నత్యాన్ని చాటే విధంగా ఉంది.

ప్రద్యుమ్న గారు సాలోచనాత్మకమైన కవి. కేవలం సమస్యను మాత్రమే కవిత్వంలో ప్రతిబింబించకుండా అవసరమైన చోట తగు పరిష్కార మార్గాలను సైతం సూచించగలరు. పాఠకులను తప్పకుండా ఆలోచింపజేసే కవిత్వమిది. భారతదేశంలో అసమానత్వం, వివక్ష ఉన్నంతకాలం ఈ కవిత్వం యొక్క అవసరం తప్పకుండా ఉండి తీరుతుంది. ఇటీవలే ఉద్యోగ విరమణ పొందిన ప్రద్యుమ్న గారు మరిన్ని పదునైన కావ్యాలు వెలువరిస్తారనడం అత్యాశ కాదు.



- డాక్టర్ సాగర్ల సత్తయ్య
7989117415

---

## బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలుగు సాహితీ దిగ్గజం

# వేటూరి ప్రభాకర్ శాస్త్రి

16 యేళ్ల వయసులో, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని తెలిసి కొందరు సహాధ్యాయులతో కలిసి అక్కడ చేరారు. బందర్లో విద్యాభ్యాసము చేస్తున్న కాలములో ఈయన కొండా వెంకటప్పయ్య, వల్లూరి సూర్యనారాయణరావుల ఇంట నివసించారు. తెలుగులో తనకు తెలిసినదంతా చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రితో ముఖతః వినోదగోష్ఠిలో విని నేర్చుకున్నదేనని ఆ తరువాత ప్రభాకరశాస్త్రి చెప్పుకున్నారు.

తన 19వ యేట మద్రాసు చేరి వెస్లీ మిషన్ హైస్కూలులో తెలుగు పండితునిగా రెండేళ్ళు పనిచేశారు. ఆ సమయములో మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాలకు వెళ్ళి అక్కడి గ్రంథాలను చదువుతుండేవారు. ప్రభాకరశాస్త్రి, తెలుగులో అనేక కావ్యములు రచించడముతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించారు. ఈయన ప్రాచ్యలిఖిత పుస్తకాలయములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్రకాధారములతో సవివరముగా పరిష్కరించి ప్రకటించారు. పన్నెండవ ఏటనే పద్యముల్లల్లిన పుట్టుకవి. పండితుడు,కవి, పరిశోధకుడు, పరిష్కర్త,చరిత్రకారుడు, విమర్శకుడు, నాటక రచయిత. వీటన్నింటిని మించి గొప్ప యోగ సాధకుడు. తెలుగు కవి, భాష పరిశోధకుడు, చరిత్రకారుడు, రచయిత, విమర్శకుడు, రేడియో నాటక రచయిత, తెలుగు, సంస్కృత పండితుడు. చరిత్రలో లభ్యమౌతున్న మొట్టమొదటి తెలుగు పదము నాగబు అని కనుగొన్నది ఈయనే. సాహిత్య చరిత్ర ఆ జాతి మనోవికాస వైభవానికి చిహ్నం. వేటూరి ప్రభాకరశాస్త్రి వంటి వ్యక్తి ప్రపంచ సాహితీ చరిత్రకు ప్రకాశము వంటి వారు. ఆయన వట్టి మేధావి కాదు..తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలు మోసిన కూలీ! ఆయన వట్టి రచయిత కాదు..విమర్శనా వ్యాస రచనకు ఆద్యుడు. పన్నెండో ఏటే పరభాషలో కవితా సుమాలు వెదజల్లిన అనన్యుడు. ఈయన తెలుగుభారతీ సంతానములో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు.

### నేడు ఆయన జయంతి

"కవిగా, చరిత్ర, శాసన పరిశోధకుడిగా, ప్రాచీనాంధ్ర సంకలన ప్రచురణకర్తగా తనదైన ముద్ర వేశారువేటూరి ప్రభాకర శాస్త్రి . ప్రజ్ఞాప్రభాకరుడిగా తెలుగునాట కోటి వెలుగులు వెదజల్లిన మహోన్నతమూర్తి వేటూరి ప్రభాకరశాస్త్రి. కృష్ణాజిల్లా దివిసీమలోని పెదకళ్ళేపల్లిలో 07 ఫిబ్రవరి 1888న జన్మించారు. వీరిది కవి, పండితుల కుటుంబం. సాహిత్యం, సంగీతం, వైద్యం వేటూరివారి ఇంట్లో,వంట్లో ప్రకాశమానమై కోటి ప్రభలు ప్రభవించాయి. ఉపనయనమైన తర్వాత ప్రభాకరశాస్త్రిని ఆయన తండ్రి శాస్త్రాలు అభ్యసించడానికి చల్లపల్లిలోని అద్దేపల్లి సోమనాథశాస్త్రి వద్ద చేర్పించారు.

అటు సాహిత్యంలోనూ, ఇటు యోగాభ్యాసంలోనూ ఎందరికో గురువు, గురువులకే గురువు వేటూరి. జీవించింది ఆరుపదుల కాలమే అయినా, అనంతకాలంలో నిలిచేపోయే అద్భుతమైన కృషి చేసిన ఆంధ్రతేజం. ఆయన ముట్టని కొమ్మలేదు, పట్టిన ప్రతి కొమ్మకు చేవను అందించిన ధీశాలి. సంస్కారణా శీలి. వేటూరి ప్రభాకరశాస్త్రి అనగానే అన్నమయ్య, జాను తెనుగు, చాటువులు గుర్తుకువచ్చి తీరుతాయి.

**మహాగ్రంథాల పరిష్కర్త..**

ఎన్నో మహా గ్రంథాలను వెలికితీసి, పరిష్కరించి, ప్రపంచానికి అందించిన పుణ్యజీవి.ఈరోజు అన్నమయ్య గురించి మనం మాట్లాడుకుంటున్నామంటే, ఆ కీర్తనలు వింటున్నామంటే, పాడుకుంటున్నామంటే.. అదంతా ప్రభాకరశాస్త్రి చలువే. ఈలోకం అన్నమయ్యను దాదాపు 400 ఏళ్ళపాటు మరచిపోయింది. ఆ సాహిత్యం మన స్మృతి పథం నుంచి వెళ్ళిపోయింది. తిరుమలలో నేలమాళిగలలో ఒదిగి వున్న ఆ జ్ఞాన భాండాగారాన్ని, రాగిరేకుల్లో దాగివున్న అన్నమయ్య అనంత సంపదను బయటకు తీసి పుణ్యం కట్టుకున్న ధన్యజీవి.

**చారిత్రక ఆధారాలతో గ్రంథాల పరిష్కారం..**

అమరావతిలోని ఒక శాసనంలో " నాగబు" అనే ఒక పదం వుంది. అది రెండువేల ఏళ్లనాటిదని పరిశోధకుల అభిప్రాయం. దీన్ని తొట్టతొలిగా కనిపెట్టింది వేటూరివారే. ఈ పదంపై ఇంకా వివాదాలు ఉన్నాయి. అవి తేలాల్సి వుంది. మద్రాస్ లో ఉపాధ్యాయుడిగా, ప్రాచ్య లిఖిత భాండాగారంలో పండితుడు, పరిష్కర్తగా వీరు చేసిన సేవ అమూల్యం. అనేక తెలుగు గ్రంథాలను చారిత్రక ఆధారాలతో సవివరంగా పరిష్కరించి ప్రకటించారు. తెలుగు సాహిత్యానికే కాక, చరిత్ర, సంస్కృతి పరిరక్షణకు ఒక సైనికుడిలా పనిచేశారు. ఎన్నో అనువాద రచనలు కూడా చేశారు.

**సంస్కృతం, పాకృతం, తెలుగులో వీరి పాండిత్యం అమోఘం..**

సంస్కృతం, పాకృతం, తెలుగులో వీరి పాండిత్యం అమోఘం. అన్నమయ్యతో పాటు తొలి తెలుగు రచయిత్రిగా చెప్పుకునే తిమ్మక్కను కూడా ఈయనే వెలుగులోకి తెచ్చారు. ప్రభాకర స్మారిక, చాటుపద్య మణిమంజరి, క్రీడాభిరామం, శృంగారశ్రీనాథం, రూపక మంజరి, భాసుని ప్రతిమా నాటక అనువాదం, మీగడ తరకలు, ఆంధ్రకామందకం, గౌరీ కళ్యాణం మొదలైనవి ప్రస్తుతం అందుబాటులో వున్నాయి. వీటితో పాటు వారు రాసిన పీఠికలు కూడా పుస్తకం రూపంలో ఉన్నాయి. కర్ణభారం, నాగానందం మొదలైనవి కూడా ఎన్నో ఉన్నాయి. వీరు రచించిన వాటిలో "దివ్య దర్శనం" అనే లఘుకావ్యం నిజంగానే దివ్య దర్శనం. దుర్గాదేవి దర్శన స్పర్శనలతో ఈ అలఘుకావ్యం రాసినట్లుగా పండిత, ఆధ్యాత్మిక లోకంలో ప్రసిద్ధం.యోగ, ఆధ్యాత్మిక మార్గాలలో నడచినా, మొదటి నుంచీ మూఢ విశ్వాసాలను ఖండిస్తూనే వచ్చారు.

**వేటూరి సుందరరామమూర్తికి ప్రేరణ..**

ప్రఖ్యాత సినిమా గేయ రచయిత వేటూరి సుందరరామ్మూర్తికి ప్రభాకరశాస్త్రి సొంత పెదనాన్న. సుందరరామ్మూర్తి తన చిన్ననాట, పెదనాన్న నుండి ఎన్నో అంశాల్లో ప్రేరణ పొందారు. ముఖ్యంగా అచ్చతెనుగుదనం, వాగ్గేయకార ప్రభావం ప్రభాకరశాస్త్రి నుంచి ప్రేరణ పొందినట్లుగా సుందరరామ్మూర్తి చెప్పుకునేవారు. నాటి సమకాలిక మహాకవి, పండితుల విశేషాలు కూడా ప్రభాకరశాస్త్రి నుంచి సుందరరామ్మూర్తి గ్రహించారు. సుందరరామ్మూర్తిపై విశ్వనాథ సత్యనారాయణ ప్రభావం ఎంత ఉందో, అంతకు మించిన ప్రభావం పెదనాన్న నుంచి ఉంది.



### అన్నమయ్య గీతాల స్వరరచనా యజ్ఞం..

వందల ఏళ్లనాటి ఆ కీర్తనలను పరిష్కరించి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ వంటి మహనీయులకు అందించారు. వాటిని రాళ్లపల్లివారు స్వరపరచి, ప్రపంచానికి పరిచయం చేశారు. అలా మొదలైన అన్నమయ్య పదాల స్వరరచనా యజ్ఞం అనేకమంది మహామహుల చేతిలో అఖండంగా సాగింది. సాగుతోంది. నేడు ఇంటింటా అన్నమయ్య వినిపిస్తున్నాడు. ఆ సాహిత్యానికి వ్యాఖ్యాన పరంపరలు మొదలయ్యాయి. తరతరాలకు ఆ సారస్వతం చేరువయ్యింది. ఈనాడు పదకవితా పితామహుడిగా అన్నమయ్యను జాతి కొలుచుకుంటోంది. ఈ పుణ్యానికి పునాదులై నిలిచిన ప్రభాకరశాస్త్రిని గుండె గుడిలో నిలుపుకొని కొలుచుకోవాలి.

## ఎల్బీనగర్‌లో పమాద బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ డిమాండ్




**విశ్వంభర, ఎల్బీనగర్** : ఎల్బీనగర్‌లోని సితార హెూటల్ వెనుక భాగంలో సెల్లార్ తవ్వకాల సమయంలో మట్టిదిమ్మలు కూలిపోవడంతో ముగ్గురు కూలీలు ప్రాణాలు కోల్పోగా, మరొక కూలీ గాయపడిన ఘటనపై సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ విషాదకర ఘటనకు టౌన్ ప్లానింగ్ సర్కిల్-3 అధికారుల నిర్లక్ష్యం, బిల్డర్ అభినవ్ , కాంట్రాక్టర్ సిద్ధం సాయినాథ్ దర్శన్ అశ్రద్ధ కారణమని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ప్రజల ఇంటి నిర్మాణాలకు అనుమతులు లేకపోతే వెంటనే అధికారులు వేధించి చర్యలు తీసుకుంటారు. కానీ నేషనల్ హైవే పక్కన అక్రమంగా భారీ సెల్లార్ తవ్వకాలు జరుగుతున్నా ఎందుకు పట్టించుకోరని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యంతో పాటు మైనింగ్ శాఖ వైఫల్యం కూడా దీనికి కారణమని విమర్శించారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టి, ప్రాణాపాయ పరిస్థితులు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇకనైనా ఎల్బీనగర్ జోన్‌లో జరుగుతున్న అక్రమ తవ్వకాలు, కట్టడాలపై జిహెచ్ఎంసి అప్రమత్తంగా ఉండాలని. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన వారిని శిక్షించడంతో పాటు, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బాతరాజు నరసింహ, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, ఏఐటీయూసీ సరూర్నగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు పూజారి శ్రీను, బోయపల్లి రాములు గౌడ్, ఎం. మదిలేటి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన బూటకపు సర్వే :అయిలి వెంకన్న గౌడ్



**విశ్వంభర, హైదరాబాద్** : తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన బీసీ కులగణన సర్వే రిపోర్టు పూర్తిగా బూటకపు సర్వేగా అభివర్ణిస్తున్నామని తెలంగాణ గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ అన్నారు. హైదరాబాదు చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకన్న గౌడ్ మాట్లాడుతూ ఈ సర్వేలో గత 2014 సమగ్ర కుటుంబ సర్వే లో 51 శాతంగా ఉన్న బీసీల సంఖ్యను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన సర్వేలు 46 శాతానికి కుదిరించటం పట్ల దుర్మార్గమైన చర్య దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అగ్రకులాల సంఖ్యను రెట్టింపు చేసి బీసీ,ఎస్సీ,ఎస్టీలా సంఖ్యను గణనీయంగా తగ్గించి చూపడం హేయమైన చర్యగా అభివర్ణిస్తు తెలంగాణలో సమగ్రంగా చేయని సర్వే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సర్వే చేస్తా అంటే నమ్మడం ఎలా అని ప్రశ్నిస్తున్నాం మొత్తం బీసీల సంఖ్య గత పది సంవత్సరాల నుండి పెరగాలి కాని తగ్గుతుందా ఈ సంఖ్యని తగ్గించి రిజర్వేషన్లు కుదించి అగ్రకులాల సంఖ్యను ఎక్కువ చూయించి రిజర్వేషన్లు బీసీలకు రాకుండా చేసే కుట్ర దాగుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రస్తుతం నడుస్తున్నది ప్రజా పాలన కాదని రెడ్డి పాలనని అగ్రకుల పాలనని మొత్తం రెడ్లతో అసెంబ్లీ నిండిపోయిందని బిసి లకి స్థానం లేదని విమర్శించాడు. ప్రభుత్వం విడుదల చేసిన సర్వే రిపోర్ట్ కాపీలని రాష్ట్రవ్యాప్తంగా తగలబెడతామని తక్షణమే తిరిగి హైదరాబాద్ తో సహా రీ సర్వే చేసి అప్పుడే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## తెలంగాణ ఉద్యమ కారుల మహిళా వేదిక శిక్షణా తరగతుల కరపత్రాల ఆవిష్కరణ



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమకారుల మహిళావేదిక (ట్రియుఎంవి) ఆద్వర్యంలో ఆదివారం 9వ తేదీన మేడిపల్లి, పిర్జాదిగూడ, ఉప్పల్‌లో జరుగబోయే ఉద్యమ కారుల మహిళా శిక్షణా తరగతుల కరపత్రాలను తెలంగాణ ఉద్యమకారుల జె.ఏ.సి చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రదాన కార్యదర్శి టి. ప్రపుల్ రాంరెడ్డి, జూపాక సభద్ర లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుల్తాన్ యారి యాదగిరి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతుల్లో మహిళలు కూడా అన్ని రంగాలలో రాణించే విధంగా వారికి ప్రత్యేక శిక్షణ, ప్రభుత్వం ఉద్యమ కారులకు చేసిన మోసాల గూర్చి, రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై జరుగు చున్న దాడుల గూర్చి, సనాతన దర్మాలపై మత వాదులు చేస్తున్న అసంబద్ధ ప్రచారాలపై, మహిళలపై జరుగుచున్న అత్యాచారాలపై శిక్షణా శిబిరాలు ఉంటాయని అన్నారు. అంతేకాకుండా రాజకీయ నాయకుల, ప్రొఫెసర్లు, రచయితలు, నిష్ణాతులైన వక్తల ప్రసంగాలు ఉంటాయన్నారు. గోరువ్యామల, కొడాదికారి చంద్రన్న ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డోలక్ యాదగిరి ధనలక్ష్మి లావణ్య పాల్గొన్నారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు



**విశ్వంభర, రామన్నపేట:** మండలంలోని నీర్నెముల గ్రామంలో బ్రహ్మశ్రీ బేతు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో నాలుగు రోజులు శ్రీ సీతారామాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజులో భాగంగా గ్రామంలో ఉన్న ప్రజలంతా అభిషేకానికి నీళ్లు పోయడం జరిగింది. రెండవ రోజు కళ్యాణము, మూడవరోజు అన్నదాన కార్యక్రమం, నాలుగవ రోజు అగ్ని గుండాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలంతా భక్తిశ్రద్ధలతో హాజరై వారి యొక్క మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సత్యనారాయణ శాస్త్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈటో మోటార్స్ ఫ్లిక్స్ ఏసీ ఎలక్ట్రిక్ బస్సును ప్రారంభించిన మంత్రి పొన్నం




**విశ్వంభర, హైదరాబాద్:** ఐటిసి కాకతీయలో మోటార్స్ నుండి ఫ్లిక్స్ బస్ ఏసి ఎలక్ట్రిక్ బస్సులును మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది. దీని ద్వారా రోడ్ టాక్స్ ,రిజిస్ట్రేషన్ టాక్స్ 2026 డిసెంబర్ 31 వరకు మినహాయింపు ఇవ్వడం జరిగిందని కాలుష్యాన్ని తగ్గించడానికి నగరంలో ఆర్టీసీ బస్సులు ..ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి నిర్ణయించారు.ఆ దిశగా ఆటోలు ఇతర వాహనాలు కూడా ఎలక్ట్రిక్ వాహనాలగా మార్చడానికి వారికి సహకారాలు అందిస్తున్నాం. ఈటో మోటర్స్ ఫ్లిక్స్ బస్ ఎలక్ట్రిక్ బస్సు మొదటిసారి ప్రారంభించడం రాష్ట్రానికి గర్వకారణమని రవాణా శాఖకి సంబంధించిన అన్ని నిబంధనలు పాటించండి కాలుష్యాన్ని తగ్గించడానికి రాబోయే భవిషత్ తరాలకు ఈవి బస్సులు రావాలని అన్నారు.

## తాళ్ళపెల్లి ఉదయ్ భౌతికకాయానికి నివాళులర్పించిన పల్లా సుందర్ రాంరెడ్డి



**విశ్వంభర, జనగాం జిల్లా :** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాళ్ళపల్లి ఉదయ్ మృతదేహానికి బిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగ వారి కుటుంబాన్ని పరామర్శించి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామ పార్టీ అధ్య క్షులు మేకపోతుల నరసింహ గౌడ్, నియో జకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కుతాటి నరసింహులు , మండల యూత్ నాయకుడు బానోత్ నవీన్ నాయక్, మండల నాయకులు, కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, కత్తుల సోమిరెడ్డి, అన్నారపు స్వరూపా యాదగిరి, నోముల వీరన్న,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మేడరాజు మాజీ సర్పంచులు గోపాల్ దాస్ మల్లేష్, రచ్చ ఎల్లప్ప నాయకులు కొమ్ము రాములు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు అదనపు ప్రోత్సాహక సహాయం



విశ్వంభర, హైదరాబాదు: జాతీయ రోడ్డు రవాణా శాఖ రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి సహాయం 2024-2025 పథకం నిర్వహణలో కీలకమైన మైలెస్టోన్స్ సాధించినందుకు, తెలంగాణ రాష్ట్రానికి అదనపు ప్రోత్సాహక సహాయం తెలంగాణ రాష్ట్రం మైల్స్టోన్ 1 ,మైల్స్టోన్ 2 పథకాలలో రూ: 125 కోట్లు మరియు రూ 51.5 కోట్లు అర్హత సాధించింది. తెలంగాణ రాష్ట్రం మోటార్ వెహికల్ టాక్స్ కన్సెషన్ ఇచ్చినందుకు అర్హత రూ: 50 కోట్లు మైల్స్టోన్ 2 లో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం 15 ఏండ్లు పైబడి ఉన్న రవాణా వాహనాలు తొలగించడానికి స్క్రాప్ చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళికను పంపినది. ఈ పథకం కింద రూ 75 కోట్లు అర్హత సాధించినది అని అనాస్రు. తెలంగాణ రాష్ట్రం మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రయారిటీ గా తీసుకున్నందుకు రూ 31.5 కోట్లు అర్హత సాధించింది, మరియు రూ 20 కోట్లు ప్రాధాన్యత లేని జిల్లాల కోసం. మొత్తం రూ 50.5 కోట్లు ప్రోత్సాహకం అందిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నగరంలో జరిగిన కార్యక్రమంలో వివరాలు తెలిపారు.

## పీహెచ్‌సీలో టాస్క్ ఫోర్స్ సమావేశం



**విశ్వంభర, నెల్లికుదురు :** స్థానిక పిహెచ్ సిలో పిల్లల్లో నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీకి ఈ నెల 10న, డి వార్మింగ్ డే పురస్కరించుకొని మెడికల్ ఆఫీసర్స్ డా. శారద డా.రమ్యల ఆధ్వర్యంలో గురువారం టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. తహసిల్దార్ కోని చింతల రాజు,ఎంపీడీవో బాలరాజు హాజరై మాట్లాడుతూ.. ప్రత్యేక క్యాంపుల ద్వారా పిల్లలకు మాత్రలు పంపిణీ చేస్తూ డి వార్మింగ్ డే ను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. మెడికల్ ఆఫీసర్స్ మాట్లాడుతూ..నులిపురుగుల ఎలా వ్యాప్తిస్తాయి, పిల్లల ఆరోగ్యం పై వాటి ప్రభావం సంబంధిత మాత్రలు వేసే విధానం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్,ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ రూ. 32వేల చెక్కు అందజేత



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తుల బక్క మల్లయ్యకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంఎల్ఏ వేముల వీరేశం, రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డిల సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 32వేల రూపాయల చెక్కును యువనాయకులు బత్తుల నవీన్ కుమార్ పంపిణి చేశారు. గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జి మరమత్తులు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి



**విశ్వంభర, మహబూబాబాద్:** అనంతారం రోడ్డు లోని అండర్ బ్రిడ్జి మరమత్తులు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు ఎంపీ పోరిక బలరాం నాయక్ ఆదేశించారు. మహబూబాబాద్ పట్టణంలో రైల్వే 3వ లైన్ పనులు ప్రారంభం కానుండగా అండర్ బ్రిడ్జి మూసి వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విషయాన్ని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ దృష్టికి వెళ్లగా వెంటనే స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులు గూగులోత్ వంశీ నాయక్ ఆదేశాలు ఇచ్చారు. మున్సిపాల్ అధికారులను, రైల్వే అధికారులను పిలిపించి అనంతరం రోడ్డులోని అండర్ బ్రిడ్జిని మరమ్మత్తులు చేసి వాహనదారులు వెల్లె విధంగా మరమ్మత్తులు చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. వారితో పాటు బయ్యారం పిఏసిఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాం ఉన్నారు.

## డిజిటల్ క్రాఫ్ బుకింగ్ ఆఫీసర్స్ విజిట్



**విశ్వంభర, నెల్లికుదురు:** మండలంలోని ఆలేరు క్లస్టర్ ఏరియాలో ఎఇఒ మణికంఠ నిర్వహిస్తున్న 2024-25 సం.రబీ డిజిటల్ క్రాఫ్ బుకింగ్ కార్యక్రమాన్ని ఎడిఎ శ్రీనివాస రావు స్థానిక ఎంఎఒ షేక్ యాస్మిన్ తో కలిసి గురువారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ..డిజిటల్ క్రాఫ్ నమోదులో భాగంగా సంబంధిత రైతుల నుంచి సేకరించిన పంట నమోదు పోర్టల్ వివరాలను వెంటవెంటనే ఆన్లైన్ చేయాలని సూచించారు. ఆ ప్రాంత రైతులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎస్టీ ఎమ్మెల్యేలు



**విశ్వంభర, హైదరాబాదు:** మంత్రి సీతక్క ఆధ్వర్యంలో హైదరాబాదులో బుధవారం ఎస్టి ఎమ్మెల్యేల సమావేశం జరిగింది. ఎస్టి ఎమ్మె ల్యేలు, ఎస్టీల సమస్యలు, పరిష్కార మార్గాలపై మంత్రి సీతక్కతో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం నుండి గిరిజన అభివృద్ధి కోసం అధిక నిధులు రప్పించేలా తనవంతు చేస్తానని అన్నారు. అటవీశాఖ అధికారులు ఆదివాసీలను గిరిజనులను ఇబ్బందులు పెడుతు న్నారని ఎమ్మెల్యేలు తెలిపారు. ఏజెన్సీ ఏరియాలోనీ సాగు భూముల్లో బోర్లు వేయకుండా, పవర్ లైన్స్ రానీయకుండా అటవీశాఖ అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యేల ఫిర్యాదు చేశారు. ఫారెస్ట్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేయించాలని మంత్రి సీతక్కని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇది అన్ని వర్గాలకు న్యాయం చేసే ప్రభుత్వమని అన్ని వర్గాలతో పాటు మీ సమస్యల పైన కూడా పరిష్కారం దిశగా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

## బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలి



**విశ్వంభర, మహబూబాబాద్:** బాలికలు చదువుతోపాటు క్రీడా, సామాజిక అంశాలు, ఆర్థిక అభివృద్ధి, స్వయం రక్షణలో ముందుండాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం-25, సందర్భంగా గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్త్రీ, శిశు, సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమాజంలో బాల బాలికలు సమానమని, బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు.జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని బేటి బచావో బేటి పడావో నినాదంతో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ..బాలికలు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని వారు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సాధన కొరకు కృషి చేయాలని, అధికారులంతా బాలికల అభ్యున్నతకి తోడ్పాటును అందించాలని సూచించారు. బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాలన్నారు. సమాజంలోఅవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, భిక్షాటన, అత్యాచా రాలు, భ్రూణ హత్యలు,బాల కార్మిక నిర్మూ లన, వేధింపులు, అక్రమ దత్తత నిర్ములించి, బాలికల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాల న్నారు. విద్యతోపాటు సామాజిక అంశాలు, క్రీడలు, ఆర్థిక అభివృద్ధి, స్వయం రక్షణ పై ప్రభుత్వం అనేక కార్యక్రమాలు పథకాలు నిర్వహిస్తుందని, బాలికలు ముందుండాలని సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి



**విశ్వంభర, జనగామ:** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆద్వర్యంలో దేవరుప్పుల మండలం, ధర్మపురం,మాధాపురం గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీ రెడ్డిల నాయకత్వాన్ని బలపరచాలని, కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. భూక్య సజ్జన్, బోనగిరి యాకస్వామి, దావెర అనిల్ కుమార్, దౌపాటి రవి, భూక్యా భాస్కర్, భూక్యా మహేందర్, గుగులోతు నరేందర్, దౌపాటి నరసింహ, ధర్మపురం గ్రామ పార్టీ అధ్యక్షులు సంఘీ కుమార్, మాదాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస చారి, కొంగరి ఉమేష్, గనుపాక ప్రదీప్, కొంగర గిరిబాబు, కొమరయ్య, పంజాల శ్రీధర్, చిలుకాని అనిల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**విశ్వంభర, మహబూబాబాద్:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేసి, డిఈఐసి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆర్బీఎస్కె ఆధ్వర్యంలో నడిచే (డిఈఐసి)ని తక్షణమే సేవలను ప్రారంభించాలని పిల్లలకు కావాల్సిన ఫిజియోథెరపీ, డెంటల్, తదితర సౌకర్యాలను కల్పించాలని సంబంధిత వైద్య అధికారులకు సూచించారు. ఆస్పత్రిలో డయాలసిస్ పేషెంట్లకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తొర్రూరు లో డయాలసిస్ సెంటర్ మిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## సీఎంని కలిసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం



**విశ్వంభర, హైద్రాబాద్ :** ఎస్సీ వర్గీకరణ బిల్ ఆమోదం పొందిన సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం సీఎం రేవంత్ రెడ్డిని మార్యాద పూర్వకంగా కలిసి పూలబొకేను అందించి సన్మానించారు. మేడ్చల్ - మల్కాజ్గిరి దళిత విభాగం చైర్మన్ పత్తి కుమార్, టీపీసీసీ ఎస్సి విభాగ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వడ్డేపల్లి రాజేశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన సదస్సు



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పీయస్ పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో ప్రజలకు చట్టాలపై ఎస్సై మురలీధర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాం నాథ్ కేకన్ ఆదేశాలతో గ్రామ గ్రామానికి పోలీస్ సేవల పై, ప్రజలకు చట్టాలపై అవగాహన,సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు అవగాహన, రోడ్డు భద్రతా ప్రమాణాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం రావాలి



**విశ్వంభర, హైదరాబాద్:** సూర్య కాంప్లెక్స్‌లో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టంకే దేశవ్యాప్త ఉద్యమం అనే అంశం పైన సెంట్రల్ గవర్న మెంట్ చేస్తున్న మోసాలు దగా చేస్తూ అదానీ, అంబానీ లకు ధారాదత్తం చేస్తూ ప్రైవేట్ రంగంలో ఉద్యోగస్తులను మోసం చేస్తూ దగా చేస్తూ కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. కేంద్రం వెంటనే దీనిని విరమించుకోవాలని తీవ్రంగా ఖండిస్తూ ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జయబాబు ఆరోపించారు. ఈ. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆది జంబవంత అరుంధతి సమాఖ్య అధ్యక్షులు కవి ఎస్ రాజలింగం, వెంకట్రావు, చెన్నయ్య, అప్పలరాజు, భూక్యాప్రసాద్, జిలకర బాలస్వామి, ఐ పీ సి నేషనల్ ప్రెసిడెంట్ కె బి శ్రీధర్ పాల్గొన్నారు.

### కార్మికులకు పేద ప్రజలకు
## కేంద్ర బడ్జెట్ వల్ల ఉపయోగం లేదు
### ఏఐటీయూసీ అధ్యక్షుడు నడికూడ శివ



**విశ్వంభర, మహేశ్వరం:** పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మల్ సీతారామన్ ప్రవేశపెట్టిన టువంటి బడ్జెట్ మేడి పండులాగా పైకి మంచిగా ఉండి లోపల మొత్తం ఉత్తదని ఏఐటియుసి అధ్యక్షుడు నడి కూడా శివ ఒక ప్రకటనలో అన్నారు. దేశ ప్రజలు పెరుగుతున్న ధరలతో ఇబ్బంది పడుతుంటే ఆ ధరలు తగ్గుదల గురించి మాట్లాడకుండా నిరుద్యోగం పెరుగుతుంది అంటే నిరుద్యోగుల సమస్యల గురించి మాట్లాడకుండా నిధులు కేటాయించకపోవడం ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని మాట్లాడకుండా క్షమిస్తున్న రూపాయి విలువ బలుపు తంపై చర్చ కుండా కేవలం పై పూతగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఢిల్లీ బీహార్ లాంటి రాష్ట్రాలను ఉన్న ఉద్యోగుల ఓట్లను సాధించడం పైన దృష్టి పెట్టుకొని 12 లక్షలు లోపు వారికి ఇన్కమ్ టాక్స్ రాదు అనే నేను నిర్ణయాన్ని తీసుకోవడం జరగదన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**విశ్వంభర, మహేశ్వరం:** గత 30 సంవత్సరల నుండి ఎస్సీ రిజర్వేషన్ లను ఏబీసీడీ,గా వర్గీకరించాలని చేసిన పోరాటంలో బాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చట్టసభలలో ఎస్సీ రిజర్వేషన్ లలో బాగంగా ఏ బి సి డి, వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపడం అయినందున ఈ సందర్భంగా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీసెల్ కోఆర్డినేటర్ నందిగామ నరసింహ, సిహెచ్ యాదయ్య, ఆవుల యాదయ్య, కాకి ఈశ్వర్ ముదిరాజ్, నడికుడ శివ, అల్లే కుమార్, చాకలి యాదయ్య, ఎస్సీ సెల్, కన్వీనర్ నందిగామ నరసింహ, రాజు, రాజ్ నాయక్, చేపంగి ప్రవీణ్, శివ యాదవ్, శ్రీశైలం,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆహ్వాన పత్రిక అందజేత



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి (వలిగొండ-రామన్నపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్) సోదరుడు, సిరిపురం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి కుమారుడు సిరిగిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి-వీణ ల వివాహం ఈ నెల 15న జరగనున్నందున, ఆ వివాహానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్యలకు తన పెద్ద అన్న సంజీవ రెడ్డి, పిట్ట వెంకట్ రెడ్డిలతో కలిసి వివాహ ఆహ్వాన పత్రికలను అందజేయడం జరిగింది.

### సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను
## ప్రారంభించిన పీఏసీఎస్ చైర్మన్



**విశ్వంభర, దోమ:** దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ 9 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులను దోమ మండల పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాల అభివృద్ధితో దేశ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. సీనియర్ నాయకులు అంతిరెడ్డి మాజీ సర్పంచ్ రాములు, సురేష్, జాఫర్, బాలరాజ్, రమేష్, రాము, శేఖర్, భాస్కర్, ఇంతియాజ్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ్ బ్యాంకు 27వ వార్షికోత్సవం



**విశ్వంభర, సికింద్రాబాద్:** ది ఆదర్శ్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకు బోయినపల్లి శాఖ 27వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. బ్రాంచి మేనేజ్మెంట్ మేనేజరు కె. బ్రహ్మానందం, సహాయ మేనేజర్ పి వెంకటేశంలు మాట్లాడుతూ ఆదర్శ బ్యాంకు ఇప్పటికే 1,300 కోట్ల బిజినెస్ మైలురాయిని దాటిందని అని అన్నారు. చిన్న, సన్నకారు, మధ్యతరగతి ప్రజలకు చేయూత అందించు దిశలో ముందుకు వెళ్తున్న బ్యాంకు నిరంతరం సేవలు అందించుచు ఎన్నో విధాలుగా సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలు (పిల్లలకు పొదుపు చేయుటకై కిడ్డీ బ్యాంకు వీధి నందు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారి కొరకు స్వానిధి లోన్స్ రూపాయలు 10,000 నుండి 50,000 వరకు సత్వరం మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఛైర్మన్ జి.మదన గోపాల స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

### పట్టణ మాస్టర్ ప్లాన్ డ్రోన్ సర్వేను
## పర్యవేక్షించిన అదనపు కలెక్టర్



**విశ్వంభర, మెట్ పల్లి:** అమృత్ 2.0 క్రింద మెట్ పల్లి పట్టణములో నూతన మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ద్వారా సర్వే ఆఫ్ ఇండియా డిపార్ట్ మెంట్ వారిచే సర్వే నిర్వహించాలని ప్రభుత్వం అదేశించినందున అట్టి ఆదేశాల మేరకు పట్టణములో ప్రారంభమైన డ్రోన్ సర్వేను మున్సిపల్ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్(ఎల్.బి) బి. గౌతమ్ రెడ్డి పర్యవేక్షించారు. పట్టణములో 50 సర్వే పాయింట్ గుర్తించామని తెలియజేస్తూ ఇట్టి సర్వేకు పట్టణ ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం లోని అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి పట్టణంలో పారిశుద్యంపైశ్రద్ధ చూపించాలని, పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, టీపీఓ రాజేంద్ర ప్రసాద్, ఏఈ తిరుపతి, ఆర్ఓ మీర్జా అజ్మతుల్లా బెగ్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఐ/సీ టీఎంసీ శివ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్లు బీసీలవి.. పెత్తనం అగ్రవర్ణాలదా: అవేర్ ఫౌండేషన్ చైర్మన్ కటకం నర్సింగ్ రావు



**విశ్వంభర, ఎల్బీనగర్:** జనాభాలో 50 శాతానికి పైగా ఓట్లు, సీట్లు బీసీలవి అయిన ప్పటికీ పెత్తనం ఉన్నత వర్గాల వారు చేస్తున్నారని ఆలోచన వ్యస్థాపకులు, తెలంగాణ బీసీ ఉద్యమ నేత,అవేర్ ఫౌండేషన్ చైర్మన్ కటకం నర్సింగ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 1వ తేదీ నుంచి తొమ్మిదవ తారీకు వరకు జరిగే వివిధ కుల సంఘుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా గురువారం నాగోల్ మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగిన పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బలమైన నాయకత్వం ఏర్పడే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ తడక యాదగిరి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఏలే నరేంద్ర స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ క్రియాశీల పాత్ర పోషించాలని కోరారు. పద్మశాలీలు నమ్మకస్తులు నిజాయితీ పరులని బిసి ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు చిలువేరు కాశీనాథ్, ఆల్ ఇండియా వివర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశం, పద్మశాలి అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు భూర శంకర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు బాస శ్రీధర్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వివిధ కులవృత్తులలో ఉన్న బీసీలు ఐకమత్యం ద్వారానే చట్టసభల్లో తగిన ప్రాధాన్యతను పొందుతారున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు తమ సత్తాను చాటాలన్నారు. కేవలం రెండు మూడు శాతం ఉన్న అగ్రవర్ణాలు పెత్తనం చేస్తూ బీసీలను అన్ని రంగాలలో అణచివేస్తున్నారని అన్నారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీలు ఐక్యంగా ఉద్యమించి స్థానిక సంస్థల్లో విజయం సాధించడంతోపాటు రానున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. నాయకులు ఏలే పురేందర్ నేత, నరసింహా రావు, శ్రీకాంత్, దొంత ఆనందం, శ్రీధర్, పశాల కృష్ణ, శ్రీహరి, రాజేశం, పెండం లక్ష్మణ్, యాదగిరి, సత్యనారాయణ, వడ్డేపల్లి శ్రీధర్, వడ్డేపల్లి రామకృష్ణ, చెరుకు స్వామి, సత్యనారాయణ, పాండురంగయ్య, చందు, కటకం సుభాష్, రచ్చ శేఖర్, నరసింహ, ప్రేమ్ సాగర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### దురుసుగా ప్రవర్తించిన
## కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి
### ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి బీబీఆర్ వేణు



**విశ్వంభర,ఎల్బీనగర్:** కొత్తపేట టెలిఫోన్ కాలనీ అష్ట లక్ష్మి ఆర్చి మార్గంలో వాహనదారులకు ట్రాఫిక్ చలానాలు విధించే క్రమంలో ఏక వచనంతో నీ అమ్మ అంటూ సంభోదిస్తూ దురుసుగా ప్రవర్తిస్తు అగౌరవంగా మాట్లాడుతున్న ట్రాఫిక్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ బి బి ఆర్ వేణు అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేసే మాలాంటి రాజకీయ నాయకుల కే ఇలాంటి పరిస్థితిలు ఎదురయ్యాయని, సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటదో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రజల పన్నుల తోటే జీతభత్యాలు తీసుకుని అధికారులు సామాన్యుల పట్ల గౌరవంగా మాట్లాడాలని కోరారు. పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు ఉన్నాయని, ఇలాంటి కానిస్టేబుల్ వల్లనే పోలీసులంటే ప్రజల్లో చులకన భావం అవుతుందని అన్నారు.మీము ఇంతే... మాకు ఇలాగే ట్రైనింగ్ ఇచ్చారు... మా మాట తీరే ఇంత.. ఇదేమి మాట తీరు అని ప్రశ్నించిన వాహన దారుడును ఉద్దేశించి మీకు దిక్కున్న చోట చొప్పుకోండి మేము మాట్లాడుతాం.. మాకు ఇలాగే ట్రైనింగ్ఇచ్చారు. నువ్వేంది మాకు చెప్పేది అంటూ వాహనదారుడిపై అగౌరవంగా మాటల తుటాలు వదులుతున్న వైనం.

## తీన్మార్ మల్లన్నకు గిరిజన సంక్షేమ సంఘం మద్దతు



**విశ్వంభర, హైదరాబాద్:** ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఆధిపత్య కులాల పార్టీలు, నాయకులు చేస్తున్న నష్టాలను, అన్యాయాలను అనునిత్యం క్యూ న్యూస్ వేదికగా వివరిస్తూ బహుజనులను చైతన్య పరుస్తున్న తీన్మార్ మల్లన్నకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ వారికి పూర్తి మద్దతు తెలుపుతున్నానని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్పతి నాయక్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు రామ్ నాయక్, తీన్మార్ మల్లన్నకి శాలువాగప్పి తెలియపరిచారు. వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న బీసీ నాయకుల్లో దమ్మున్నోడు, ధైర్యం ఉన్నోడు అంటూ రాజ్యాంగబద్ధంగా జనాభా దామాషా ప్రకారం మా వాటా మా కావాలని న్యాయమైన పోరాటం చేస్తున్నాడని,స్వాతంత్ర అనంతరం ఆధిపత్య కులాలు మాత్రమే ముఖ్యమంత్రులు అవుతున్నారని, ఈ ఆధిపత్య కులాలు బహుజనుల ఓటు వేసుకొని వాళ్లు చలామణి అవుతున్నారని, మనకు రాజ్యాధికారం దూరం చేస్తున్నారని తెలియపరుస్తూ తీన్మార్ మల్లన్న బీసీ ఉద్యమంలో ఎస్సీ ఎస్టీ బీసీల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియపరుస్తూ వచ్చేది బహుజనుల రాజ్యాధికారిమని వారు ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మానాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పేరుతో టిఆర్ఎస్ పదేళ్లు పాపం జరుపుకున్నది: మహేందర్ యాదవ్



**విశ్వంభర, ఎల్బీనగర్:** బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో బీసీల పేరుతో పబ్బం గ డుక్కున్నది తప్ప బీసీలకు ఏమి చేయలేదని కాంగ్రెస్ క్యాంపెనింగ్ కమిటీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ దాము మహేందర్ యాదవ్ అన్నారు. గురువారం టీపీసీసీ క్యాంపెనింగ్ కమిటీ ఛైర్మెన్ మధు యాష్కీకి పెన్సిల్ ఆర్ట్ పోర్ట్రైట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీల కులగనను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా చేసిందన్నారు. ఓర్వలేకనే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్ చారి, విజయ్ కుమార్, విజయ్ భాస్కర్,కూర రమేష్, కోడూరి శ్రీనివాస్, పర్వతాలు గౌడ్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లలో
## వికలాంగులకు అవకాశం కల్పించండి



**విశ్వంభర, ఆమనగల్లు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమాకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహ పథకంలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. అమంగల్ మండలం, మున్సిపాలిటీలలో కూడా వికలాంగులకు అవకాశం కల్పించాలని గురువారం ఎంపీడీఓ కీ బంజారా దివ్యంగ్ ఐక్య సమితి తరుపున వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో బీడీఐఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పాత్లావత్ రమేష్ నాయక్, వైస్ ప్రసిడెంట్ వాడిత్యావత్ శ్రీను నాయక్, విజయ్ రాథోడ్, బిక్కు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్షయ నివారణ కార్యక్రమంపై సమీక్ష



**విశ్వంభర, మహబూబాబాద్:** జాతీయ క్షయ నివారణ పై గురువారం మహబూబాబాద్ ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో క్షయ వ్యాధి నోడల్ పర్సన్స్, ల్యాబ్ టెక్నీషియన్, టీబీ సూపర్వైజర్లతో జిల్లా వైద్యా శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేయించాలని, ప్రతి నెల స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి, క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించాలని, క్షయ వ్యాధి ఉన్న వారు, ఆరు నెలలు మందులు వాడినచో క్షయ నయమవునని, వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కోసము ప్రతినెల క్షయ వ్యాధిగ్రస్తునికి 500 రూపాయలు కూడా ఇవ్వడం జరుగుతుందని,ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా పుట్టగానే బీసీజీ వ్యాక్సిన్ టీకా వేయించాలని ప్రతి ఆశ కార్యకర్త ఆరోగ్య కార్యకర్త ప్రజల్లో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, కె.వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ ఈవో రామకృష్ణ, నీలిమ శ్వేత, అశోక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి



**విశ్వంభర, రామన్నపేట:** గత నాలుగు సంవత్సరాల నుంచి ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులు అందక సామాన్య విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాళ్ళ మనోవేదనను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారని, కొంతమంది విద్యార్థులకు కాలేజీ ప్లేస్మెంట్లో ఉద్యోగాలు వచ్చినప్పటికీ, ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులు కాలేజీలకు అందక, యాజమాన్యం వాళ్లను పూర్తి డబ్బులను చెల్లించమని లేని యెడల వారి సర్టిఫికెట్లు ఇవ్వమని ఇబ్బందుల పాలు చేస్తున్నా రు. రాజకీయ కోణం కలిగిన విద్యా సంస్థల యజమాన్యం అధికారులతో ఒప్పందం కుదు ర్చుకొని వాళ్లకు రావలసిన ఫీజురీయింబర్స్‌మెంట్ డబ్బులను విడుదల చేపించు కుంటున్నారని, దయచేసి గత ప్రభు త్వం చేసిన తప్పిదాలను ఈ కాంగ్రెస్ ప్రభు త్వం ఈ విష యంపై దృష్టి సారించి విద్యా ర్థులకు, వాళ్ల తల్లిదండ్రులకు అండగా ఉంటా రని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని, ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుక వచ్చిందని, ఇప్పుడు కూడా ఈ పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులు విడుదల చేయా ల్సిందిగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుకుంటున్నారని టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలానికి చెందిన నగరికంటి గణేష్ తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కరిస్తాం
### మాజీ సర్పంచ్ కరుణశ్రీ కేశవులు



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు చంద్రయనపల్లి తండాలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని వార్డు ప్రజలు మాజీ సర్పంచ్ కరుణశ్రీ కేశవులకు విన్నవించుకోగా గురువారం ఏఈ శ్రీనివాస్ తో కలిసి తండాలో నెలకొన్న నీటి సమస్యలను గుర్తించి పైపులకు కొత్తగా వాల్ బిగించారు. అదేవిధంగా సమస్యలు ఉన్నచోట ఎమ్మెల్యే నారాయణరెడ్డి సహకారంతో కొత్త పైపులు వేసి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని కేశవులు తెలియజేశారు. రాగ్య నాయక్, మల్లేష్ నాయక్, రమేష్, చంద్రు పాల్గొన్నారు.

## ఘనంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**విశ్వంభర, ఆమనగలు:** ఆమనగల్లు మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర యువజన నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆమనగలు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కేకులు కోసి శాలువాలతో శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేశవులు, మాజీ పిఎస్ఈఎస్ ఛైర్మన్ దావ ధనుంజయ, అధ్యక్షులు జగన్, మాజీ అధ్యక్షులు మంగ్లీ రాములు, పట్టణ అధ్యక్షులు మానయ్య, కృష్ణ నాయక్, ఐ ఎన్ టీ యూ సీ జిల్లా అధ్యక్షులు యంగలి ప్రసాద్, మల్లేష్ నాయక్, ఆలీం, ఫరీద్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశానికి చేరిన 18 మంది భారత పౌరులు



**విశ్వంభర, బషీర్‌బాగ్:** లిబియాలోని బెంఘాజీలో చిక్కుకున్న 18 మంది భారతీయ పౌరులను లిబియాలోని భారత రాయబార కార్యాలయం సమిష్టి ప్రయత్నాల ద్వారా విజయవంతంగా స్వదేశానికి తీసుకువచ్చారు. భద్రతా సమస్యల కారణంగా ఈ వ్యక్తులు అనేక వారాలుగా దేశంలోనే చిక్కుకున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఎక్స్ (గతంలో ట్విట్టర్)లో ఒక పోస్ట్‌లో ఈ పరిణామాన్ని ధృవీకరించారు. "లిబియాలోని బెంఘాజీ నుండి 18 మంది భారతీయ పౌరులు తిరిగి రావడానికి లిబియాలోని భారత రాయబార కార్యాలయం దోహదపడిందని పేర్కొన్నారు. కార్మికుల భద్రతను నిర్ధారించడానికి భారత రాయబార కార్యాలయం స్థానిక లిబియా అధికారులతో కలిసి పనిచేసిందని, అవసరమైన ప్రయాణ పత్రాలు అధికారాలను పొందడంలో వారికి సహాయం చేసిందని ఆయన పేర్కొన్నారు.ఉపాధి అవకాశాలను హామీ ఇచ్చి చిక్కుకున్న వ్యక్తులు లిబియాకు ప్రయాణించారు. కానీ తరువాత వారు క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకున్నారు. వారి కేసులను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని మరియు సజావుగా స్వదేశానికి తిరిగి పంపే ప్రక్రియను నిర్ధారించడానికి రాయబార కార్యాలయం నిరంతరం సంప్రదింపులు జరుపుతుందని ఏంఈఏ హామీ ఇచ్చింది. ముఖ్యంగా, అదే బృందం నుండి ముగ్గురు వ్యక్తులు అక్టోబర్ ప్రారంభంలోనే భారతదేశానికి తిరిగి వచ్చారు.లిబియా అధికారుల వేగవంతమైన ప్రతిస్పందన మరియు సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జైస్వాల్, "లిబియా అధికారుల మద్దతు సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. విదేశాలలో ఉన్న భారతీయులందరి భద్రత, సంక్షేమాన్ని నిర్ధారించడంలో భారత ప్రభుత్వం నిబద్ధతను కూడా ఆయన పునరుద్ఘాటించారు.

# ఆర్టీఐ కమిషనర్‌లను నియమించాలి

**సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం**

**తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ ఏకగ్రీవంగా ఎన్నిక**




**విశ్వంభర, హైదరాబాద్:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టీఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపీనాథ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబంధించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సీబీఐ, సీఐడీ, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి,పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికే ఆదర్శం

**అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్**



**విశ్వంభర, కామారెడ్డి:** రాష్ట్రంలో కులగణన నిర్వహించి దేశ చరిత్రలో బీసీలను గుర్తించడమే కాకుండా వారిని రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అన్నారు. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అడుగులేస్తున్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి లక్ష్యసాధకుడు అని అయన చెప్పారు. హైదరాబాద్, వడ్డెర సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ సామజిక అన్యాయానికి పాల్పడగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా వర్గాల సాధికారత కోసం నిబద్ధతతో అడుగులేస్తున్నారని అభినందించారు. సామజిక సాధికారత సాధనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికే ఆదర్శం అని తెలిపారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా బీసీ కుల గణన చేపట్టి దశబ్దాల కాలంగా వెనకబాటుకు గురైన వెనకబడి తరగతుల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు. కుల గణన చేపట్టడంలో ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రి ఎవరూ చేయలేని సాహాస్యాన్ని సీఎం రేవంత్‌రెడ్డి చేసారని తెలిపారు. అంతే కాకుండా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి కుల గణన వివరాలను అధికారికంగా ప్రకటించడమే కాకుండా దేశ వ్యాప్తంగా కుల గణనను చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి పజేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన సాహసవంతుడన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో ప్రకటించిన బిసి డిక్లరేషన్ ప్రకారం అధికారం చేపట్టిన ఏడాదిలోపే కులగణనకు శ్రీకారం చుట్టడమే కాకుండా 52 రోజుల పాటు అత్యంత శాస్త్రీయంగా కుల గణన చేపట్టి పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడమే కాకుండా ఒకవేళా న్యాయ స్థానాల్లో చట్టపరమైన చిక్కులు ఎదురైతే ప్రస్తుతానికి పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తామని అసెంబ్లీ వేదికంగా ప్రకటించడం, బీసీ సామాజిక వర్గాల వారి వారి జనాభా ప్రకారం విద్య, ఉద్యో, రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉన్న చిత్తశుద్దికి నిదర్శనమని గుంజ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఈనెల 15 నుండి క్యారమ్స్ పోటీలు

**విశ్వంభర, ఎల్బీనగర్:** రంగారెడ్డి జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 52వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఇంటర్-డిస్ట్రిక్ట్ కేరమ్ టోర్నమెంట్ 2024-25ను ఫిబ్రవరి 15 నుండి 18 వరకు హైదరాబాద్‌లో నిర్వ హించనున్నట్లు క్యాట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, రంగారెడ్డి జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ, వైస్ ప్రెసిడెంట్ పొగుల రాంబాబు ఒకప్రకటనలో వెల్లడిం చారు. ఈటోర్నమెంట్ లో పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్, వెటరన్ సింగిల్స్, పురు షుల డబుల్స్ పోటీలు ఉంటాయన్నారు. బయటి జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు ఉచిత భోజనంతో పాటు ప్రాథమిక వసతి సౌకర్యం కల్పించబడు తుందని తెలిపారు. పేర్లు నమోదుకు ఈనెల 11 చివరి తేదిగా పేర్కొన్నారు.

## వాయిదా పడ్డ లక్షల డప్పులు వేల గొంతుల ప్రదర్శన



**విశ్వంభర. మహేశ్వరం:** ఈనెల 7వ తేదీన చేపటల్సిన లక్షల డప్పులు వేల గొంతుల సంస్కృత మహా ప్రదర్శనను వాయిదా వేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్రకటించారు. ఈ విషయాన్ని మాదిగ, ఉప కులాల ప్రజలు గమనించాలని ఎస్సీ వర్గీకరణకు శాసన సభ ఆమోదం చేసిన నేపథ్యంతో దానిలో జరిగిన లోపాలను సవరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళల్సిన అవసరం ఉన్నదనే విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. ఇప్పటికే వాహనాలు బుక్ చేసుకున్న మాదిగ ఉప కులాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. నూతన తేదీని మళ్ళీ ప్రకటించడం జరుగుతుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ తొట్ల శ్రీనివాస్ మాదిగ బాలాపూర్ మండల్ ఇన్చార్జ్ తెలిపార. 45

# కుంభమేళా గంగా జలానికి గ్రామస్తుల ప్రత్యేక పూజలు



**విశ్వంభర, కడ్తాల్:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం లో అమృత స్నానాలు చేసిన అనంతరం అక్కడి పవిత్ర గంగా జలాన్ని కడ్తాల్ బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, మాజీ జడ్పీటీసీ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరత్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో ఛైర్మన్ గంప వెంక టేష్ గుప్తా మాజీ వైస్ ఎంపీపీ భీమనపల్లి ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణల ఆధ్వర్యంలో కడ్తాల్ గ్రామానికి తీసుకొచ్చారు. అనంతరం వేద పండితుల సలహా మేరకు గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంఘమం నుంచి తీసుకొచ్చిన గంగా జలాన్ని గురువారం కడ్తాల పట్టణంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులంతా డప్పుల వాయిద్యాలతో గంగా జలాన్ని పట్టణంలో ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కడ్తాల్ పట్టణంలో ఉన్న ఆర్ డబ్ల్యు ఎస్, మిషన్ భగీరథ తదితర వాటర్ ట్యాంకులలో ఈ పవిత్ర గంగాజలాన్ని అందులో కలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గంగాజలం ప్రతి ఇంటికి చేరాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంతో కడ్తాల గ్రామం, మండలం మరింత అభివృద్ధి చెంది గ్రామస్తులంతా ఐక్యంగా ముందుకు సాగాలని ప్రతి ఇంట సిరిసంపదలతో పిల్లాపాపలతో ఆరోగ్యంగా జీవించాలని ఎలాంటి అంటురోగాలు దరిచేరకుండా ఆ భగవంతుడు ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకోవాలని వారు ఆ దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు. చెన్న కేశవ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలాది ఆంజనేయులు, గ్రామస్తులు రాఘవేందర్, మంగళ పల్లి నరసింహ, మాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# లాలు, శివరాం తండాల్లో పోలీస్ దాడులు

**600 లీ. బెల్లం పానకం ధ్వంసం, ముగ్గురిపై కేసు నమోదు**

**20కిలోల బెల్లం, 20లీ. సారాయి, 2కేజీల పటిక స్వాధీనం**



**విశ్వంభర, ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లాలు తండ, శివరాం తండాలలో గుడుంబా స్థావరాలపై పోలీస్,ఎక్సైజ్ శాఖల ఎస్ఐ లు మురళీధర్ రాజు, ఎస్ రాజేశ్వరిల ఆధ్వర్యంలో గురువారం ఉమ్మడి దాడులు నిర్వహించారు. గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి, తెలిపిన వివరాల ప్రకారం..ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ వి.బి కమలహాసన్ రెడ్డి,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు గూడూరు ఎక్సైజ్ ఎస్పై రాజేశ్వరి, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్‌లు తమ సిబ్బందితో ఇనుగుర్తి మండలం లాలు తండ, శివరామ్ తండాలలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 600 బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. 20లీ. సారాయి, 20కి.బెల్లం, 2కి. పటిక స్వాధీనం చేసుకొని లాలు తండాకు చెందిన ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## కుక్కల దాడిలో మేకలు, గొర్రెలు మృతి



**విశ్వంభర, భీమారం:** జగిత్యాల జిల్లా భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన బైరి లింగన్నకు చెందిన సుమారు 45 గొర్రెలు, మేకలు కుక్కలు దాడి చేయడంతో మృత్యువాత పడ్డాయి విషయం తెలుసుకున్న భీమారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి లింగన్న కుటుంబాన్ని పరామర్శించారు. చనిపోయిన గొర్రెల విలువ నాలుగున్నర లక్షలు ఉంటుందని బైరి లింగన్న తెలిపారు. ప్రభుత్వప రంగా నష్టపరిహారం అందేలా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మాల మహానాడు

**నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన**



**విశ్వంభర, సంస్థాన్ నారాయణ పురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షులు ఈసం సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కట్ట గాలిబ్ మాట్లాడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా జరుగుతున్నటువంటి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన అంశాన్ని కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు భుజాలపై వేసుకొని సామాజిక వర్గానికి పూర్తిస్థాయి సంపూర్ణ మద్దతు ఇస్తూ మరొక సామాజిక వర్గాన్ని అవమాన పరచడం సరైనది కాదని మండిపడ్డారు. దళితులు రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తున్న సందర్భంలో కుట్రకోణం ఆలోచించి మాలోమాకే గొడవలు పెట్టడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. స్వామి, గుండమల్ల మల్లేష్, ఇధశంకరయ్య,గుండమల్ల కృష్ణ,బాలకృష్ణ,నర్సింహ,మల్లేష్ పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ వెంకట్



**విశ్వంభర, దోమ:** దోమ మండల పరిధిలోని శివ రెడ్డి పల్లి, గూడూరు, రత్న నాయక్ తండ పాఠశాలలను గురువారం ఎంఈఓ వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ. అప్పర్ ఐడీ జనరేట్ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలని తెలిపారు. మనబడి స్టేట్మెంట్ ఇవ్వాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలోకి సెల్ ఫోన్ తీసుకపోవద్దని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందే విధంగా బోధనా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అడ్వాంట సీడ్స్ కంపెనీ మిర్చి పంట క్షేత్ర ప్రదర్శన



**విశ్వంభర, మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం లోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రైతు తడుకల రాములు మిరప తోటలో అడ్వాంట సీడ్స్ గోల్డెన్ వండర్ రకం మిర్చి పంట పైన క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. సుమారు 200 పైగా రైతులు ప్రస్తుత వాత వరణాన్ని చీడ పీడలు తట్టుకొని పంట ఏపుగా పెరిగి మంచి కాపు వచ్చిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు కంపెనీ మేనేజర్ మనోజ్ చౌదరి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన నమ్మకమైన విత్తనాలు ఎంచుకోవాలని అదిక దిగుబడి పొందడానికి సలహాలు సూచనలు అందించారు. కంపెనీ నేషనల్ మేనేజర్ అమూల్ శర్మ, జోనల్ మేనేజర్ వసంతన్, క్రాప్ మేనేజర్ విక్రమ్, డిస్ట్రిబ్యూటర్లు కటకం అశోక్, కడార్ల శంకర్, డీలర్లు సంపత్, రాజ్ కుమార్, రాజ బాబు, శేఖర్, క్రాంతి కుమార్, రాకేష్, మనోజ్ కంపనీ ప్రతినిది తోట సమ్మయ్య రైతులు పాల్గొన్నారు.

## ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం



**విశ్వంభర, సంస్థాన్ నారాయణ పురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి జన్మ దిన సందర్భంగా ఉచిత అంబులెన్స్ ప్రారంభించారు. ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ నారా యణపురం మండలంలో అంబులెన్స్ సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతు న్నారని, మండల కేంద్రం నుండి పెద్ద ఆసుపత్రులకు వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులు కలిగేవని ప్రజల ఇబ్బందులను తొలగించడానికే అంబులెన్స్‌ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోతు శ్రీను నాయక్, మాజీ ఎంపీపీ వాంకుడోతు బుజ్జి, రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, ముద్దంగుల నరసింహ, కోన్ రెడ్డి నరసింహ, జైపాల్ రెడ్డి, వీరమల్ల వెంకటేష్ గౌడ్, కరెంటోతు బిక్షపతి నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానికంలో అవకాశం ఇవ్వాలి

**మహేష్ కుమార్ గౌడ్‌తో రంజిత్ రెడ్డి**



**విశ్వంభర, నెల్లికుదు:** నెల్లికుదు మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసం రంజిత్ రెడ్డి గురువారం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు బొకే అందజేసి శాలువాతో సన్మానించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.తాను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిర్విరామ కృషి చేశానని త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని మహేష్ కుమార్ గౌడ్ ను కోరినట్లు తెలిపారు.

## మాజీ కార్పొరేటర్‌కి ఘన సన్మానం



**విశ్వంభర, బోడుప్పల్:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దానగళ్ళ అనిత యాదగిరి పదవీకాలం ముగిసినందున వారికి 13వ డివిజన్ పారిశుద్ధ కార్మికులు శాలువాతో సన్మానించి, పూల మాలతో సత్కరించి డివిజన్ అభివృద్ధికై ఐదు సంవత్సరాల కాల పరిమితిలో వారు చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు. డివిజన్ అభివృద్ధికై వివిధ కాలనీలలో ఐదు కోట్ల నిధులతో రోడ్లు, డ్రైనేజీ,మంచినీటి పైప్ లైన్,వీధి స్తంభాలు, కాలనీలలో కమిటీ హాల్లను ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల యోగక్షేమాలకై నిరంతరం కృషిచేసిన ఏకైక కార్పోరేటర్ దానగళ్ళ అనిత యాదగిరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్, పరిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన నోముల కుమార్



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం, నీర్నెముల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నోముల కుమార్ గురువారం హైదరాబాద్‌లో మంద కృష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిశారు. పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు అండగా ఉంటామని తెలిపారు.

## విద్యుత్ సిబ్బంది సహాయంతో నీటి సమస్య పరిష్కారం



**విశ్వంభర, కందుకూరు:** కందుకూరు మండలం నేదునూరు గ్రామపంచా యతీ అనుబంధ గ్రామం మన్నెగూడలో కొద్దిగా రోజులుగా కరెంటు సమస్య ఉండడం వల్ల నీళ్ల సమస్య ఉండేది. ఇందుకోసం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరెంటు డిపార్ట్మెంట్ ఎఈ వేణుగోపాల్ రెడ్డితో సమస్య గురించి మాట్లాడగ వారు స్పందించి 24 గంటలలోనే గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజేష్ గౌడ్. సిబ్బంది లైన్ మెన్ నర్సింహా విద్యుత్ సిబ్బంది సహాయం తో గ్రామ నీటీ సమస్య పరిష్కారం చేసినందున వారికి ప్రత్యేకంగా నేదునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల తరపున మన్నెగూడ గ్రామ ప్రజల తరపున ధన్య వాదములు తెలియచేసిన వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి, మండలం కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, గ్రామ అధ్యక్షులు బొర్రా సురేష్, సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, నారమోని యాదయ్య, ఎగిరిశెట్టి యాదయ్య, కుమ్మరి నర్సింహా, దశరథ గౌడ్, ఎరుకల రాములు, మంగలి రాజు, అయ్యుబ్ బేగ్, డి.చంద్రమౌళి, బుడ్డయ్య, వాటర్ మెన్ బిక్షపతి, యాదయ్య, పాల్గొన్నారు.

## నాల్గవ ఓపెన్ టు ఆల్ బహుమతుల అందజేత




**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన నాల్గవ ఓపెన్ టు ఆల్ వాలీబాల్ పోటీలు బుధవారం ముగిశాయి. పోటీల్లో పురుషుల విభాగంలో మొదటి బహుమతి ఆకుతోటపల్లి నరేందర్ రెడ్డి రెండో బహుమతి హేట్రో జడ్చర్ల జట్టు మూడవ బహుమతి చంద్రధాన గ్రామ జట్టు గెలుపొందాయి. మహిళల విభాగంలో మొదటి బహుమతి షాట్స్‌అకాడమీ గెలుపొందింది. రెండో బహుమతిగా కోటి ఉమెన్స్, మూడవ బహుమతిగా కరీంనగర్, నాలుగవ శెట్టి పల్లి సత్యం టీం నిలిచి బహుమతులను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖసంఘ సేవకులు పాపిశెట్టి రాము, గ్రామ మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ముఖ్య అతిథులుగా పాల్గొని బహుమతులను అందజేశారు.

## 368 బీ జాతీయ రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలి

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతి పత్రం



**విశ్వంభర, కోరుట్ల:** జాతీయ రహదారి 368 బీ సూర్యాపేట నుండి సిరిసిల్ల వరకు ప్రపోజల్ ను వేములవాడ నుండి కోరుట్ల వరకు విస్తరింప చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీని కలసి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మరియు బీఆర్ఎస్ నాయకులు ఈ విస్తరణ వల్ల రహదారి వెంబడి ఉన్న తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలు వేములవాడ, ధర్మపురి, కొండగట్టు అనుసంధానం అవుతాయని, టూరిజం కూడా అభివృద్ధి చెందుతుందని అలాగే నేషనల్ హైవే 63కి అనుసంధానం కలిగి ప్రయాణానికి సులువుగా ఉంటుందని, కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గతంలోనే ఇట్టి ప్రతిపాదనలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇట్టి ప్రపోజల్‌కు కేంద్ర మంత్రి నితిన్ గల్కారి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రేసులో ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ ప్రధాన అనుచరుడు కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన యువకుడు కంకల బీరయ్య ఇప్పుడు రానున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా సర్పంచిగా పోటీ చేస్తే బాగుంటుందని ఆ గ్రామ ప్రజలు అంటున్నారు. ఈయనకి రాజకీయమంటే కొత్తేమి కాదని గతంలో ఇదే పార్టీలో దాదాపుగా 26 సంవత్సరాల నుంచి వివిధ పదవులలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు. అంతేకాకుండా బీరయ్య రాజకీయ గురువులు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ లు. పెనుగొండ గ్రామస్తులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో యువతే ముందుండి ఎన్నికల్లో వివిధ పదవుల్లో పోటీ చేసి గెలుస్తారని, ఇంకా రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏకధాటిగా గెలిచి రాష్ట్రాన్ని పాలిస్తుందని వారు అన్నారు. ఎన్నికల్లో మాత్రం కంకల బీరయ్య కె ఖచ్చితంగా టికెట్ ఇవ్వాలని మేము గెలిపించి తీరుతామని ఎమ్మెల్యేకి గ్రామస్తులు హామీఇచ్చారు. ఏది ఏమైనాప్పటికీ ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.

## ఎడ్లబండి లాగుడు పోటీలు



**విశ్వంభర, తలకొండపల్లి:** శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో ఎడ్ల బండి లాగుడు పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి మాజీ మార్కెట్ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి పోటీలను నిర్వహిస్తున్నామని మొదటి బహుమతి బైకని రామస్వామి రూ. 35,000 లు, రెండవ బహుమతి రాత్లావత్ బిచ్చ రూ. 25,000 లు, మూడవ బహుమతి గోసుల కృష్ణయ్య పదివేల రూపాయలను వారి వ్యవసాయ ఎడ్లు బహుమతులను గెలుచుకున్నాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జంగమ్మ, యాదయ్య, గ్రామ పెద్దలు, ప్రజలు, పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షునిగా యాదగిరి బాబు

### సన్మానించిన మెట్, పల్లి బీజేపీ నాయకులు



**విశ్వంభర, మెట్ పల్లి:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి బీజేపీ క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా నియమించబడ్డ రాచకొండ యాదగిరి బాబును శాలువాతో సన్మానించిన బీజేపీ నాయకులు ఈ సందర్భంగా యాదగిరి బాబు మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, కిషన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, వివిధ మోర్చా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలకు బీజేపీ పార్టీ తరపున పోటీ చేసే ప్రతి ఒక్కరిని గెలిపించడానికి శాయశక్తుల కృషి చేసి పార్టీ అత్యధిక స్థానాలను గెలవడానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు గుంటుక సదాశివ్, ధర్మపురి శీను, ధోనికెల నవీన్, రాజ్ పాల్, మహిళ నాయకురాలు మద్దెల లావణ్య, రజిని, సునీత, వరలక్ష్మి, వివిధ మోర్చాల నాయకులు, బీజేవైఎం, ఏబీవీపీ, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కుడా ఛైర్మన్ పరామర్శ



**విశ్వంభర, వరంగల్:** వరంగల్ జిల్లా నడికుడ మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కబడ్డీ ప్లేయర్ శనిగరపు రవీందర్ ఇటీవల మరణించారు. గురువారం వారి దశదిన కర్మ కార్యక్రమంలో వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని ఈసందర్భంగా తన ఆవేదనను వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేసి కుటుంబానికి అండగా ఉంటానని తెలియచేశారు. కార్యక్రమంలో హనుమకొండ లైబ్రరీ ఛైర్మన్ ఎం.డి అజీజ్ ఖాన్, జిల్లా నాయకులు, పరకాల పట్టణ, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి కబడ్డీ పోటీలు



**విశ్వంభర, చింతపల్లి:** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండల యువతకు శుక్రవారం నుండి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్టు గురువారం ఒక ప్రకటనలో ఎస్ఐ యాదయ్య తెలిపారు. చింతపల్లి సాయిబాబా మందిరం ఎదురుగా వున్నా గ్రౌండ్లో ఈ క్రీడలు ప్రారంభమవుతాయని క్రీడాకారులు, క్రీడా అభిమానులు పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలనికోరారు.

## కోమటిపల్లిలో పోలీసుల అవగాహన



**విశ్వంభర, ఇనుగుర్తి:** మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ఎస్ఐ మురళీధర్ రాజు ఆధ్వర్యంలో పోలీసులు చట్టాలు, సైబర్ క్రైమ్స్, రోడ్డు భద్రత పై గ్రామస్తులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గృహహింస, యాంటీ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి పలు చట్టాలపై విద్యార్థులు, యువత, అన్ని వర్గాల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ క్రైమ్స్ పై మాట్లాడుతూ.. ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై సూచిస్తూ మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవ్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశంలోనే చారిత్రాత్మక కుల గణన

### ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు



**విశ్వంభర, జూలూరుపాడు:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ కులగణన దేశంలోనే ఒక చారిత్రాత్మక నిర్ణయం అని, బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం అధికారం లోకి వచ్చిన వెంటనే బీసీ జనాభా గణాంకాలపై కుల గణన చేయటం ఆనంద దాయకమని, సర్వే నివేదికను పూర్తి చట్టబద్ధత కల్పించాలని కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రిమండలి అమల్లోకి తెచ్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. బీసీ లందరికీ సమా జంలో సముచితమైన స్థానం కల్పించాలన్న ఆలోచన చేసిన ప్రభుత్వానికి ఆయన ధన్య వాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో బీసీలు కుల గణన చేయాలని ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందిం చలేదని, రాహుల్ గాంధీ చూసిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి దేశానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలతో పాటు, మైనార్టీ వర్గాలకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. విద్యా, ఉపాధి, రాజకీయాలు అనే తేడా లేకుండా అన్ని రంగాలలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్ల ను స్వాగతి స్తున్నామని ఆయన అంటూ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఓబీసీ జిల్లా కార్యదర్శి సాయి, కొత్తగూడెం ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయ ప్రకాష్, నియో జకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉస్మాన్, పాల్వంచ మండల అధ్యక్షులు కట్టా సోమ య్య, జూలూరుపాడు మండల అధ్యక్షులు రామకృష్ణ, చంద్రుగొండ మండల అధ్యక్షులు వై. శివ, ఓబీసీ నాయకులు మెంతులు కృష్ణ, ఓరుగంటి శీను, బీరెల్లి భద్రం, సంగు యాలాద్రి, దావతు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైలెంట్ ఒలంపియాడ్ స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటిన విద్యార్థులు

**6 బంగారు పతకాలు,12 రజిత పతకాలు,5 కాంస్య పతకాలు**

**మొత్తంగా 23 పతకాలు సాధించిన బదిర విద్యార్థులు**



**విశ్వంభరా, మలక్ పేట:** జాతీయస్థాయిలో ముంబైలో జరిగిన సైలెంట్ ఒలంపియాడ్ స్పోర్ట్స్ మీట్ లో మలక్ పేట ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు. మలక్ పేట నల్గొండ ఎక్స్ రోడ్ లోని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ కార్యాలయం ప్రాంగణంలోని ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో స్పోర్ట్స్ మీట్‌లో పతకాలు సాధించిన విద్యార్థులను వికలాంగుల సహకార సంస్థ డైరెక్టర్ బి. శైలజ, వ్యాయామ ఉపాధ్యాయురాలు శేషారత్నం, పాఠశాల ప్రిన్సిపల్ కె. నాగలక్ష్మి లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్పోర్ట్స్ మీట్ లో రన్నింగ్, లాంగ్ జంప్, చెస్, షాట్ పుట్ తదితర పోటీలలో బదిరుల ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు 6 బంగారు పతకాలు,12 రజిత పతకాలు,5 కాంస్య పతకాలు సాధించారని, మొత్తంగా 23 పతకాలు సాధించి టోర్నీ లో బెస్ట్ రన్నరప్‌గా పాఠశాలకు పేరు తీసుకొచ్చారని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు క్రీడల్లో కూడా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులు శేషారత్నం, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు యుగంధర్, రుక్మిణి, పరిమళ, అబ్దుల్ నజీర్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల పహారాలో డంప్ యార్డ్ నిర్మాణం సిగ్గుచేటు

### సునితాలక్ష్మారెడ్డి



**విశ్వంభర, సంగారెడ్డి:** రాష్ట్ర ప్రభుత్వం ప్యారా నగర్‌లో 150 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న డంప్ యార్డునివ్యతిరేకిస్తున్నాం. డంప్ యార్డ్‌తో అక్కడ అడవి మొత్తం కాలుష్యం అవుతుందని ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి అన్నారు. డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నల్లవల్లి, వ్యారానగర్ ప్రాంతంలో మంచి పంటలు పండే భూములు ఉన్నాయి. పోలీసుల పహారాలో డంప్ యార్డ్ నిర్మాణం చేస్తున్నారని మండిపడ్డారు. మరో లగచర్ల మాదిరిగా ఇక్కడ పోలీసుల ఒత్తిళ్లు ఉన్నాయి. పచ్చటి అటవీ ప్రాంతాన్ని నాశనం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుందని మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ మాదిరిగా నల్లవల్లి ప్రాంత వాసులకు అనారోగ్య సమస్యలు వస్తాయి. కోర్టు నుంచి ఆదేశాలు ఉన్నా.. అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. రాత్రికి రాత్రి పనులు చేస్తున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నా లెక్కచేయటం లేదన్నారు. అటవీ ప్రాంతంలో రాత్రి సమయాల్లో వందల సంఖ్యలో చెత్త లారీలు వస్తాయి. దానివల్ల ప్రమాదాలు జరుగుతాయి. 150 ఎకరాల్లో డంప్‌కి బదులుగా ఏదైనా పరిశ్రమ పెడితే మేము అభినందిస్తామన్నారు. నిరసన కార్యక్రమంలో అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రైతులను అరెస్ట్ చేయడమే ప్రజా ప్రభుత్వమా? అని నిలదీశారు. డంప్ యార్డుని వెంటనే ఆపాలి. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలన్నారు. రైతులకు మద్దతు ఇవ్వడానికి వెళ్తే నన్ను కూడా అరెస్ట్ చేశారు. పోలీస్ నిర్బంధాల మధ్య యార్డ్ నిర్మాణం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ అధికారులు యార్డ్ నిర్మాణానికి ఏ విధంగా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు? రైతులకు రోడ్స్ వేస్తాం అంటే అనుమతులు ఇవ్వలేదు. డంప్ యార్డుకు ఏ విధంగా అనుమతులు ఇస్తారు. వెంటనే అనుమతులు రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# మెడికోవర్ హాస్పిటల్స్‌లో అరుదైన సర్జరీ..

### యువకుడి పురుషాంగం పూర్తిగా పునర్నిర్మాణం




**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణా రాజధాని హైదరాబాద్‌లోని మెడికోవర్ హాస్పిటల్స్ డాక్టర్లు అరుదైన ఘనతను సాధించారు. చిన్న వయస్సులోనే పురుషాంగం కోల్పోయిన యువకుడికి దానిని పూర్తిగా పునర్నిర్మించారు. ఈ తరహా సర్జరీని తెలంగాణాలో తొలిసారి నిర్వహించిన ఖ్యాతిని ఆ వైద్యులు దక్కించుకున్నారు. సొమాలియాకు చెందిన 19 ఏళ్ల యువకుడికి నాలుగేళ్ల వయసులో సున్తీ తర్వాత పురుషాంగానికి ఇన్ఫెక్షన్ సోకింది. దీంతో ప్రైవేట్ భాగాన్ని అతడు కోల్పోయాడు. ఈ సమస్య పరిష్కారానికి పలు దేశాల్లోని హాస్పిటల్స్‌ను ఆశ్రయించాడు. అయితే ఎలాంటి ప్రయోజనం కలుగలేదు. కాగా, ఆ సొమాలియా యువకుడు చివరకు హైదరాబాద్‌లోని మెడికోవర్ హాస్పిటల్స్‌ను సంప్రదించాడు. ప్లాస్టిక్ సర్జన్లు అతడి పరిస్థితిని పరిశీలించారు. సీనియర్ యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్ అయిన డాక్టర్ ఏవీ రవికుమార్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ దాసరి మధు వినయ్ కుమార్ సంక్లిష్టమైన పురుషాంగ పునర్నిర్మాణ ప్రక్రియను అమలు చేశారు. పది గంటల పాటు మైక్రోవాస్కులర్ సర్జరీ నిర్వహించారు. రేడియల్ ఆర్టరీ ఫ్లాప్ ఉపయోగించి అతడి పురుషాంగాన్ని పూర్తిగా పునర్నిర్మించారు. మరోవైపు తెలంగాణాలోనే తొలిసారి నిర్వహించిన ఈ అరుదైన సర్జరీతో ఆ రోగి సాధారణంగా మూత్ర విసర్జన చేసే సామర్థ్యం తిరిగి పొందినట్లు డాక్టర్ ఏవీ రవికుమార్ తెలిపారు. అలాగే పురుషాంగం ఇంప్లాంట్ వల్ల ఆ యువకుడు సాధారణ లైంగిక జీవితాన్ని గడపగలడని డాక్టర్ దాసరి మధు వినయ్ కుమార్ చెప్పారు. కాగా, చిన్న తనంలో ఇన్ఫెక్షన్ కారణంగా కోల్పోయిన పురుషాంగాన్ని తిరిగి పొందటంపట్ల సొమా లియా యువకుడి ఆనందానికి అంతులే కుండా పోయింది. గత కొన్నేళ్లుగా తాను చాలా బాధతో జీవించినట్లు అతడు వాపో యాడు. అరుదైన ఈ సర్జరీ వల్ల తన గుర్తిం పుతోపాటు సాధారణ జీవితాన్ని గడిపే అవ కాశం తిరిగి పొందినట్లు తెలిపాడు. ఎవరికీ చెప్పుకోలేని ఏళ్ల నాటి తన సమస్యను పరి ష్కరించిన మెడికోవర్ హాస్పిటల్స్ వైద్య బృం దానికి కృతజ్ఞతలు తెలియజేశాడు.

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజపల్లి నాగమల్లుకు జాతీయ పురస్కారం



**విశ్వంభర, హైదరాబాద్:** నిజయితీపరులను గౌరవించాలనే లక్ష్యంతో పనిచేసే "అవే" సంస్థ హైదరాబాద్‌లోని రవీంద్రభారతి నిర్వహించిన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండలం, చిల్పకుంట్ల గ్రామానికి చెందిన అంజపల్లి నాగమల్లు హైదరాబాద్‌లో ట్రాఫిక్ విభాగంలో ఇన్స్పెక్టర్‌కి రవీంద్రభారతి లో భారత సుప్రీం కోర్ట్ మాజీ చీఫ్ జస్టిస్ రమణ చేతుల మీదుగా అందుకున్నారు. అంజపల్లి నాగమల్లు హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.గత 15 సంవత్సరాలుగా పోలీస్ విభాగములో పనిచేస్తూ అవినీతికి దూరంగా, లంచం తీసుకోకుండా, ప్రజల కొరకు పనిచేసే వారికీ అవే సంస్థ అవార్డులు అందించి వారిని అభినదిస్తునదని అవే సంస్థ వ్యవస్థాపకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరీ తెలిపారు. అందుకే నాగమల్లు అవినీతి లేని వ్యక్తిగా ఈ అవార్డు అందించారు.ఈ అవార్డు ప్రధానోత్సవంలో వైస్ఛైర్మన్ ప్లానింగ్ కమిషన్ చిన్నా రెడ్డి, మాజీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, మండాది కృష్ణారావు, జర్న లిజం ప్రిన్సిపాల్ఎం.నాగేశ్వరావు పాల్గొన్నారు.

# విలాసాల కోసం నకిలీ సర్టిఫికెట్ల తయారీ..

### అమాయకులకు శఠగోపం..

### ఇద్దరు నిందితుల అరెస్ట్



**విశ్వంభర, చార్మినార్:** విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడ్డ పలువురు యువకులు నకిలీ విద్యార్హత పత్రాలను సృష్టిస్తూ అమాయకులను మోసాగిస్తున్నారని సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ స్వామి తెలిపారు. శాలిబండ ప్రాంత వాసి అబ్దుల్ ఖదిర్ (47) చిన్న చిన్న ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని గురువారం డబీర్‌పురా పోలీస్ స్టేషన్‌లో డీసీపీ స్వామి మీడియాతో చెప్పారు. ప్రైవేట్ కంపెనీల్లో సంపాదిస్తున్న నెలవారీ వేతనంతో విలాసవంతమైన జీవితం గడపలేకున్నాడన్నారు. నగరంలో ఉద్యోగ రీత్యా, విదేశాలకు వెళ్లాలనుకునే నిరుద్యోగులకు నకిలీ విద్యార్హత పత్రాలను అంటగట్టి సులువుగా డబ్బులు సంపాదించాలని పథకం వేశాడు. ఇందుకోసం అతని స్నేహితుడైన మహమ్మద్ షకీల్ (37)కు తన ప్లాన్ వివరించి డబ్బులు సంపాదించడానికి సులువైన మార్గమని సూచించాడు. కన్పూర్ నివాసి సంజయ్ శర్మ అలియాస్ సాహిల్ శర్మతో నిందితులు సంప్రదింపులు జరిపారు. హైదరాబాద్ నగరంలో నిందితులు అమాయ కులను గుర్తిస్తూ వారికి దేశంలోని విశ్వ విద్యాలయాల ధ్రువీకరణ పత్రాలు అంది స్తామని చెప్పి, భాదితుల అవసరాల మేరకు నగదును డిమాండ్ చేసే వారు. బాధితుల నుండి నగదు తీసుకున్న నిందితులు సాహిల్ శర్మకు వివరాలు అందించేవారు. సాహిల్ శర్మ బాధితుల వివరాలతో నకిలీ విద్యార్హత పత్రాలను తయారు చేసి వాటిని అబ్దుల్ ఖదిర్‌కు కొరియర్‌లో పంపేవాడు. వాటిని నిందితులు అమాయకులకు అంటగట్టేవారు. నిందితుల గురించి.. నకిలీ విద్యార్హత పత్రాల తయారీ గురించి విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు డబీర్‌పుర పోలీసులతో కలసి బుధవారం చంచల్‌గూడ న్యూరోడ్‌లోని డై మండ్ హోటల్‌లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై హైదరాబాద్‌లోని కంచన్ బాగ్, చంద్రయణ గుట్ట, హుస్సేని ఆలం పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుల వద్ద నుండి కాకతీయ విశ్వవిద్యాలయనికి చెందిన (43) నకిలీ సర్టిఫికెట్లు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఉస్మానియా యూనివ ర్సిటీకి చెందిన ఎనిమిది నకిలీ సర్టిఫికెట్లు, నేషనల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ సీనియర్ సెకండరీ ఎడ్యుకేషన్ కు చెందిన (10) నకిలీ సర్టిఫికెట్లు, న్యూఢిల్లీ, అన్నామలై విశ్వవిద్యాలయం నకిలీ సర్టిఫికెట్లతోపాటు ఓ ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని అదనపు డీసీపీ స్వామి తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో మలక్ పేట ఏసీపీ శ్యాంసుందర్‌తోపాటు ఇన్స్పెక్టర్ నాను నాయక్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్ వెన్నెల గద్దర్



**విశ్వంభర, సూర్యాపేట:** సమాజానికి ఆశాదాయకమైనటువంటి విద్యార్థి, యువకులు గంజాయి, డ్రగ్స్ లాంటి మార్గ ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్ వెన్నెల గద్దర్ పిలుపునిచ్చారు. తెలంగాణ విద్యార్థి కామ యువజన సమితి సంస్థలు సంయుక్తంగా సూర్యాపేట పబ్లిక్ క్లబ్ లో నిర్వహించిన డ్రగ్స్, గంజాయి వ్యతిరేక విద్యార్థి యువజన చైతన్య సదస్సుకు ప్రధాన వక్తగా హాజరైన ఆమె మాట్లాడుతూ నేడు సమాజానికి మాదక ద్రవ్యాలు పెను సవాల్ గా మారాయని యువత విద్యార్థులు తక్షణ ఆనందం కొరకు ఈ బలహీనతలకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఆమె అన్నారు. సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైనది, ఎన్నో ప్రజాస్వామ్య ఉద్యమాలకు దారులు వేసింది. నైజాం నవాబు పై సుట్టుముట్టు సూర్యాపేట అంటూ గిరి గీసిన ఈ ప్రాంతంలో గంజాయి వ్యసనం రావడం బాధాకరమైన అంశమన్నారు. గంజాయి డ్రగ్స్ పైన తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన చైతన్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ మాట్లాడుతూ గంజాయి కి అలవాటు పడినటువంటి విద్యార్థులు ప్రమాదాన్ని కొనితెచ్చుకుంటున్నారని సూర్యాపేట చుట్టుపక్కల ప్రాంతాల్లో చాప కింద నీరులా కనిపించకుండా గంజాయి ప్రవాహం జరుగుతుందని తమ పరిశ్రమలో తేలింది అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ జన సమితి అనుబంధ సంఘాలు వివిధ రూపాల్లో ఈ గంజాయి కి వ్యతిరేకంగా సాంస్కృతిక ప్రచార కార్యక్రమాలు సెమినార్లు సదస్సులు నిర్వహిస్తున్నామని గ్రూప్ మీటింగ్లు కూడా నిర్వహిస్తున్నామని విద్యార్థి యువజన సంఘాలు ఈ అంశమే ప్రధానమైన ఎజెండాగా తీసుకొని గ్రామాలలో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరయిన యువ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలీమ్ పాష మాట్లాడుతూ.. "ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర విద్యార్థి యువత గంజాయి, డ్రగ్స్ కి బానిసలు అవుతున్న తీరు దురదృష్టకరం. గత పదేళ్లలో తెలంగాణలోని గ్రామాలలోకి గంజాయి సరఫరా సులభతరమయింది . విద్యార్థులు ఈ గంజాయికి నిదానంగా అలవాటుపడి బానిసలుగా మారుతున్నారు. ఈ గంజాయి మత్తుతో చదువులకు దూరమవుతున్నారు. మరియు అనేక నేరాలకు కూడా పాల్పడుతున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాల్సిన యువత ఈ మత్తుకు బానిసలవడం సమాజానికి ఒక రుగ్మతగా మారింది. దీనిని అరికట్టడానికి ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తీవ్రమైన కృషి చేస్తుంది. విద్యార్థులు, యువత కూడా ఈ కార్యాచరణలో భాగం అయితేనే గంజాయి, డ్రగ్స్ రహిత తెలంగాణ సాధ్యమవుతుంది.

మరో అతిథి అతిథి మాసంపల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వాడకం వలన శారీరక, మానసిక ఆరోగ్యం మీద తీవ్రమైన దుష్పరిమాణాలు పడతాయి. ఈ దుష్పరిమాణాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి. చెడు వ్యసనాల బారిన పడకుండా చదువు మీద, క్రీడల మీద దృష్టి పెట్టాలి. స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ రంగాలలో విజయాలు సాధించిన గొప్పవాళ్ల జీవిత చరిత్రలను అధ్యయనం చేయాలి. వీరి జీవితాల నుండి స్ఫూర్తిని పొంది ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలి. విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ అధ్యక్షతన జరిగినఈ సదస్సు లోతెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమేష్ శంకర్ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ ముదిరాజ్ తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బండ నాగరాజు గౌడ్, యువజన సమితి జిల్లా అధ్యక్షులు బిక్షం నాయక్, రైతు జనసమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి, జన సమితి జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్, యువజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగు నాయక్,ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు గోపి సుమన్ నాయక్, యాకోబు రెడ్డి,చమకూరి మహేందర్, బస్వరాజు వినయ్, వరుణ్ బోజ్జ భరత్. మల్సూర్ నాయక్, బానోత్ సైదా నాయక్ పాల్గొన్నారు.

## ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ యాక్షన్ ప్లాన్ సమీక్ష సమావేశం



**విశ్వంభర, మహబూబాబాద్:** కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాస్థాయి ఎగుమతుల ప్రోత్సాహ కమిటీ యాక్షన్ ప్లాన్ సమీక్ష సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుండి ఎగుమతులను పెంపొందించడానికి ప్రత్యేకమైన కార్యాచరణ, ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఉత్పత్తి అయ్యే రెడ్ చిల్లి, గ్రైనేట్, రైస్ తదితర ముడి సరుకుల ఎగుమతులను మరింత పెంచడానికి పరిశ్రమల శాఖ వ్యాపారులు కృషి చేయాలని సూచించారు. అందుకు సంబంధించి పక్క యాక్షన్ ప్లాన్ ప్రకారం రైస్, రెడ్డి చీల్లి, గ్రైనేట్ తదితర వ్యాపారాలకు సంబంధించి విభాగాల వారీగా సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కమిటీల ద్వారా జిల్లాలో ఉత్పత్తి అయ్యే ముడి సరుకులను మరింత వ్యాపార అభివృద్ధి చేయుటకు తీసుకోవలసిన చర్యల పై సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ వ్యాపారాలు రైస్, పామ్ ఆయిల్, మిర్చి పంట, ఉత్పత్తులు ఎగుమతి చేయాలని సూచించారు. జిల్లాలో (70) రైస్ మిల్లులు, స్టోన్ క్రషర్స్ (11), చిల్లి ప్రాసెసింగ్ యూనిట్స్ (3), కాటన్ జిన్నింగ్ ప్రాసెసింగ్ యూనిట్లు (6), కోల్డ్ స్టోరేజీలు (5), గ్రైనేట్ మైనింగ్ (50) ద్వారా వ్యాపార అభివృద్ధి చేయాలని, జిల్లాకు సంబంధించిన ఉత్పత్తులను జాతీయ అంతర్జాతీయ రాష్ట్ర స్థాయిలలో జరిగే ట్రేడ్ ఫెయిర్లలో ప్రదర్శించాలని సంబంధిత శాఖ అధికారులకు, యజమానులకు తెలిపారు. ఈ యాక్షన్ ప్లాన్ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డీజీఎఫ్టీ కె వి ఎస్ శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శీలం శ్రీమన్నారాయణ రెడ్డి, డీ ఆర్ డీ ఓ మధుసూదన రాజు, డీ ఏ ఓ విజయనిర్మల, డీవీహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏడీ మైనింగ్ వెంకటరమణ, డీ హెచ్ ఓ మరియాన్న, రైస్ మిల్లర్లు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**విశ్వంభర, నాగారం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో మాదిగల ఏబీసీడీ వర్గీకరణ ఆమోదం తెలుపుతూ సర్వేలో సమగ్ర కుల గణన ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య, కన్నెబోయిన వెంకట బిక్షం, జాజుల వీరయ్య, కొండ మల్లేష్, నాతి వీరమల్లు, అనంతల వెంకటయ్య, పానుగంటి నరసింహారెడ్డి, భయ్యం వెంకన్న, మంగదుడ్ల దశరథ, పాల్వాయి పరశురాములు, జాన్ వెస్లీ, భాను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వలి, ఉపాధ్యక్షులు దేవరకొండ కృష్ణ, ఆకారపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథి వెన్నెలకు సన్మానం

**విశ్వంభర, సూర్యాపేట:** తెలంగాణ సాంస్కృతిక సారథి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా సూర్యాపేట జిల్లాకు విచ్చేసిన తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్ వెన్నెల గద్దర్ ను తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూలు బొకె ల తో సన్మానించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా యూనిట్ కళాకారులు కూడా వెన్నెలకు ఘన స్వాగతం పలికారు.

## ఎస్ ఫౌండేషన్ సమాజ శ్రేయస్సు కోసం

**- ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**

**విశ్వంభర, నాగారం:** ప్రజా సేవ చేసేందుకు ఎస్ ఫౌండేషన్ స్థాపించినట్లు మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. నాగారం మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడోత్సవాలు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామస్థాయి క్రీడలలో గెలుపొందిన వారికి బుధవారం రాత్రి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ ఎస్ ఫౌండేషన్ ద్వారా అనేకమంది నిరుపేదలకు సేవ చేయనున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు ఎస్ ఫౌండేషన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా సేవ చేయడమే ఎస్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ కబడ్డీ వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన వారికి 25 వేల రూపాయల నగదు షీల్డు ద్వితీయ బహుమతి పొందిన వారికి 20 వేల రూపాయల నగదు షీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జీడి బిక్షం, గుండ గాని అంబయ్య, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, చిప్పలపెల్లి చిరంజీవి, కూరం మణి, వెంకన్న, గుంటకండ్ల మణిమాల, దోమల బాలమల్లు, చంద్రమౌళి సోమయ్య, వెంకన్న, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ విద్యార్థి, ఉద్యోగ, విద్యావంతులు

# రేవంత్ రెడ్డి వెంటే ఉంటారు

**- డాక్టర్ పిడమర్తి రవి**



**విశ్వంభర, హైదరాబాద్:** మాదిగ విద్యార్థి ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటే ఉన్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీ న్యూ సెమినార్ హాల్లో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభకు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు అంతా ఎస్సీ వర్గీకరణ కు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి తొమ్మిది శాతం రిజర్వేషన్ కల్పించినందుకు చాలా ఆనందంగా ఉన్నారని, మాదిగ జాతి మొత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఉన్నారని అన్నారు. మూడు దశాబ్దాలకు పైగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తగిన ఫలితం దక్కిన సందర్భంగా మాదిగ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇక భవిష్యత్తులో విద్యార్థులకు విద్యా ఉద్యోగ రంగాలలో అనేక అవకాశాలు వస్తాయని ఆశ భావంతో ఉన్నారని అన్నారు. అన్ని జిల్లాల నియోజకవర్గ కేంద్రాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాద సభలు నిర్వహిస్తామని అన్నారు. కృష్ణ మాదిగ మాదిగలకు రిజర్వేషన్లు దక్కకుండా కుట్ర చేస్తున్నారని మూడు దశాబ్దాల ఉద్యమంలో ఏ రోజు 11 శాతం రిజర్వేషన్ అనే అడగలేదని 9 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన తర్వాత 11 శాతం అనడం బీజేపీ పార్టీ కోసమేనని అన్నారు. బీజేపీ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం చేయాలంటే మాదిగలకు దక్కిన వర్గీకరణ ఫలాలను తిరిగి దక్కకుండా చేయడం కోసం మరో కుట్ర జరుగుతుందని అందుకు నాయకత్వం కృష్ణ మాదిగ వహిస్తున్నారని అన్నారు. రేపటి నుంచి ఉమ్మడి పరి జిల్లాలో 119 నియోజకవర్గ కేంద్రాలలో మాదిగ జేఏసీ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞత సభలు నిర్వహిస్తామని అన్నారు. బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక అస్తిత్వ ఉద్యమాలలో పిడమర్తి రవి పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. విద్యార్థి జేఏసీ చైర్మన్ గా పని చేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పీడమర్తి రవి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం అదే ఉద్యమ స్ఫూర్తితో మూడు దశాబ్దాలకు పైగా జరిగిన మాదిగ వర్గీకరణ ఉద్యమంలో మరో కొత్త ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలి అని 2014 నుంచి సుమారు 11 సంవత్సరాలుగా తన జాతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు పీడమర్తి రవి అని వారి ఆధ్వర్యంలోనే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ రావడానికి స్వాగతిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కర్ణాటక పంజాబ్ రాష్ట్రాల వలె ఎస్సీ రిజర్వేషన్ల శాతం తెలంగాణ రాష్ట్రంలో పెరిగితే మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ మీసాల మల్లేశం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నంద్రు నరసింహ మాదిగ, మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ వద్దే ఎల్లన్న, మాదిగ విద్యార్థి జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల సుందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొమ్మెర స్టాలిన్, బిఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, స్పోర్ట్స్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి రాజేష్, మాదిగ చేసి గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు చిరుమర్తి రాజు, బీఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ ఇన్చార్జి కల్వకుర్తి శ్రీశైలం, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ శివ, మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కల గడ్డ చంద్రశేఖర్, తెలంగాణ జనత దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రమళ్ళ మొగులయ్య, ఎస్టీపీ స్ఏ నాయకులు లింగంపల్లి మనోజ్, మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల సాయన్న, రాష్ట్ర నాయకులు ఆరె కంటి శ్రీకాంత్, రింగు రాంబాబు, జోగు గణేష్, జోగు నరేందర్, వేల్పకొండ రామకృష్ణ,మీసాల మహేష్, శంకర్, పాల్గొన్నారు.


## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్‌గా పాండి పెంటయ్య





**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఛైర్మెన్ నగరిగారి ప్రీతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు నియమిస్తున్నారు. నియామకాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా పాండి పెంటయ్యకు భద్యతలు ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా ఆర్కపల్లి గ్రామవాసి ఏర్పుల స్వామి బిక్కయ్యకు నియామక పత్రాన్ని పెద్ద అంబర్పేట్ కార్యాలయంలో అందజేశారు .ఈ సందర్భంగా పాండి పెంటయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికారున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఎస్ సి సెల్ రాష్ట్ర ఛైర్మెన్ నగరిగారి ప్రీతం, మల్‌రెడ్డి రంగారెడ్డిలకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్వామి బిక్కయ్య మాట్లాడుతూ.. పార్టీకోసం పనిచేస్తున్న తనన్ను ఈ పదవికి ఎన్నికచేయటం అంటే పార్టీ లో పనిచేసే వారికీ పదవులు వెతుకుంటూ వస్తాయి అని తెలిపారు.

## ఫిట్‌జీ విద్యార్థుల సంచలనాత్మక ప్రయత్నం 'పికో శాటిలైట్'




**చెన్నై:** అంతరిక్ష పరిశోధన, ఉపగ్రహ సమాచార వ్యవస్థలో సంచలనాత్మక ప్రయత్నంగా చెన్నైకు చెందిన ఫిట్ జీ గ్లోబల్ స్కూలు విద్యార్థులు 'పికో శాటిలైట్' (చిరు ఉపగ్రహం) ఆవిష్కరణతో తొలి అడుగు వేశారు. ఈ ఆవిష్కరణకు వారు 'ఆస్ట్రోసీడ్ 2025' అని నామ కరణం చేశారు. ప్రతిభావంతులైన 30 మందికి పైగా ఫిట్ జీ గ్లోబల్ స్కూలు విద్యార్థులు దీని రూపకల్పనకు శ్రమించారు. వీరి ప్రయత్నాలకు ప్రముఖ ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ఎ.నటరాజన్ మార్గదర్శిగా వ్యవహరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు దాదాపు వెయ్యిమంది ఈ చారిత్రక ప్రయోగాన్ని తిలకించేందుకు తరలివచ్చారు. ఈ విజయం విద్యార్థులను అంతరిక్ష ప్రయోగాల దిశగా ప్రేరేపించడమే కాకుండా ఆధునిక ఉన్నత విద్యారంగంలో ఒత్తిడికి దూరంగా ఫిట్ జీ అంది స్తున్న సమగ్ర, అత్యున్నతస్థాయి ప్రమాణాలకు నిదర్శ నంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**విశ్వంభర, నాగారం:** కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ కు ధన్యవాదాలు తెలుపుతూ నాగారం మండల కేంద్రం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. బీజేపీ మండల అధ్యక్షులు కుంభం కరుణాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202526 బడ్జెట్ మధ్యతరగతి జీవితాలను మెరుగు పరిచే విధంగా 7 లక్షల నుండి 12 లక్షల వరకు పన్ను రాయితీ ని ప్రకటించడం నరేంద్ర మోడీ దేశ ప్రజలకు ఇచ్చిన గొప్ప బహుమతి అని రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా 1.07 కోట్లకు పైగా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు ఎల్లా చారి, నర్సింగ్, వెంకన్న, సోమేశ్, కన్యబోయిన అంజయ్య, కొమురవెల్లి నీలం, లింగయ్య, నోముల యాకు, చింటూ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎస్ఐ కౌన్సిలింగ్



**విశ్వంభర, నెల్లికుదురు:** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ 10వ,తరగతి ఇంటర్నెట్ బాలబాలికల తో ఎస్ఐ రమేష్ బాబు సంబంధిత పాఠశాలలో గురువారం ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తప్పుడు మార్గాల వైపు చూడవద్దని, ఎంచుకున్న లక్ష్యాలను సాకారం చేసేందుకు చదువుల్లో రాణించాలని ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కొందరి స్టూడెంట్స్ పై తనకు సమాచారం ఉందని వారు ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి ఉపేందర్ రావు, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

## గోశాల ప్రారంభ పూజా కార్యక్రమాలను విజయవంతం చేయాలి

*** ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఆలయ అభివృద్ధి కమిటీ**

**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఈ నెల 10 సోమవారం నుంచి 12 బుధవారం వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్షులు కర్నాటి రవి పిలుపునిచ్చారు. గురువారం శ్రీ సాయి మందిరంలో గోశాల ప్రారంభ కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాల ప్రారంభోత్సవంలో భాగంగా ఈ నెల 10 నుంచి 12 వరకు గణపతి, రుద్ర, చండి, సుదర్శనహోమాలు, శివ కళ్యాణం, అనఘాదేవి సమేత అనఘస్వామి వ్రతం, గోమాత వృషభ కళ్యాణ పూజా కార్యక్రమాలు నిర్వహించి గోశాల ప్రవేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, పోతుగంటి వెంకటేశ్వర్లు యాదా కిరణ్, బొమ్మిడి శ్రీను, ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి విశ్వేశ్వరశర్మ, గంగాధరశర్మలు పాల్గొన్నారు.



# డీపోర్టేషన్ ప్రక్రియ కొత్తదేమీ కాదు

**○ విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్**

**ఢిల్లీ:** అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ కొత్తదేమీ కాదని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. తాజాగా అమెరికా 104 మంది భారతీయులను స్వదేశానికి పంపించడంపై ఈ మేరకు కేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. వలసదారులకు సంకెళ్లు వేసి పంపిస్తున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. డీపోర్టేషన్ సమయంలో వలసదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా చూసేందుకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు.

“అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా.. 2019లో 2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత” అని జైశంకర్ వివరించారు.



**వారిని బంధించలేదు..**

“అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే ప్రక్రియను ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ( చూసుకుంటుంది. వలసదారులను ఎయిర్‌క్రాఫ్ట్‌లో తరలించే విధానాన్ని 2012 నుంచి అమలు చేస్తుండగా.. నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారు. టాయిలెట్‌కు వెళ్లే సమయంలో అవసరమైతే వాటిని తొలగిస్తారు. సైనిక ఎయిర్‌క్రాఫ్ట్, చార్టర్డ్ విమానాలకూ ఇది వర్తిస్తుంది. ఇందులో ఎటువంటి మార్పు లేదు. అయితే, మహిళలు, చిన్నారులను నిర్బంధించలేదని ఐసీఈ అధికారులు మాకు సమాచారం ఇచ్చారు” అని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో వారికి అవసరమైన ఆహారం, అత్యవసర వైద్య సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు.

**విపక్షాల నిరసనలు..**

భారతీయులను అమెరికా వెనక్కి పంపించిన విధానాన్ని లేవనెత్తిన విపక్షాలు పార్లమెంటులో నిరసనలు చేపట్టాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేశాయి. అమెరికా ప్రభుత్వ యంత్రాంగంతో తీసుకుంటున్న దౌత్యచర్యల గురించి వివరించాలని కోరాయి. దీనిపై లోక్‌సభ స్పీకర్ స్పందిస్తూ.. ఈ అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించినదని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందన్నారు. ఇలా ఉభయసభలకు అంతరాయం కలుగుతోన్న క్రమంలోనే రాజ్యసభలో కేంద్ర మంత్రి దీనిపై ప్రకటన చేశారు.



## కడప జైలులో దస్తగిరికి బెదిరింపులు..

**- విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**

విశ్వంభర, అమరావతి: వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన షేక్ దస్తగిరిని కడప జైలులో బెదిరించటం, ప్రలోభపెట్టిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణ అధికారిగా రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్‌ను నియమించింది. శుక్రవారం ఉదయం కడప జైలులో దస్తగిరిని విచారణ అధికారి ప్రశ్నించనున్నారు. అనంతరం చైతన్యరెడ్డి, ప్రకాశ్‌రెడ్డిని విచారణకు పిలవనున్నారు. శుక్రవారం, శనివారం కడప జైలులో విచారణ కొనసాగనుంది.దస్తగిరి ఫిర్యాదుతో ఇప్పటికే.. వివేకా హత్య కేసులో నిందితుడైన దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు డా.దేవిరెడ్డి చైతన్యరెడ్డితో పాటు కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ఐఎన్‌ఎస్ ప్రకాశ్, జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు, ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్యలపై కేసు నమోదైంది. అక్రమ నిర్బంధం, నేరపూరిత బెదిరింపు, ఉద్దేశపూర్వక దాడి, హాని కలిగించటం, తప్పుడు సాక్ష్యాలివ్వాలని బెదిరించటం తదితర అభియోగాలు వారిపై నమోదయ్యాయి. 2023 అక్టోబరు, నవంబరు నెలల్లోనే తనను బెదిరించారని అప్పట్లో దస్తగిరి, ఆయన భార్య పలుమార్లు చెప్పినా వైకాపా అధికారంలో ఉండటంతో కేసు నమోదవలేదు. ఆనాటి ఘటనపై దస్తగిరి రెండు రోజుల కిందట ఫిర్యాదు చేశారు. దీంతో పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో ఫిబ్రవరి 5న కేసు నమోదైంది.

## ‘అన్న క్యాంటీన్’లో భోజనం.. ఆనందంగా ఉంది

**- అమ్మ రాజశేఖర్, జబర్దస్త్ నటుడు**




**విశ్వంభర, విశాఖ:** నగరంలోని అన్న క్యాంటీన్‌లో ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. డ్యాన్స్ మాస్టర్, దర్శకుడు అమ్మ రాజశేఖర్, జబర్దస్త్ నటుడు ముక్కు అవినాష్, ‘తల’ చిత్రం ద్వారా హీరోగా పరిచయం కానున్న రాగిణి రాజ్, చిత్ర బృందం సభ్యులు అన్న క్యాంటీన్‌లో భోజనం చేశారు. గురువారం మధ్యాహ్నం స్థానికులతో పాటు క్యూలో నిల్చుని భోజనం చేసిన వీరంతా అక్కడే కాసేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ.. విశాఖ వాసులతో కలిసి అన్న క్యాంటీన్‌లో భోజనం చేయడం తాను జీవితంలో మర్చిపోలేనన్నారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేయడం తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని నటుడు రాగిణి రాజ్ అన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థులకు రూ.15 కోట్లు ఆఫర్.. ‘ఆప్’ ఆరోపణలు



**ఢిల్లీ:** ఆమ్‌ఆద్మీ పార్టీని చీల్చేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తోందని ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. ఇందుకోసం ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.15కోట్లు చొప్పున ఆఫర్ చేశారని.. ఇప్పటివరకు ఏడుగురిని సంప్రదించారని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన కొన్ని గంటలకే ఆప్ నేత ఈ ఆరోపణలు చేయడం గమనార్హం. ‘మిగతా రాష్ట్రాల్లో మాదిరిగానే.. ఓట్ల లెక్కింపునకు ముందే బిజెపి ఓటమిని అంగీకరించింది. ఢిల్లీలోనూ పార్టీలను విచ్ఛిన్నం చేసే రాజకీయాలను మొదలుపెట్టింది. ఏడుగురు ఎమ్మెల్యేలకు భాజపా శ్రేణుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చాయి. ఆప్‌ను వీడి బీజేపీలో చేరాలని.. ఇందుకు ఒక్కొక్కరికి రూ.15కోట్లు ఇస్తామని ఆఫర్ చేశారు’’ అని సంజయ్ సింగ్ ఆరోపించారు. అటువంటి ఫోన్ కాల్స్‌ను రికార్డు చేయాలని, ఒకవేళ నేరుగా భేటీ ఐతే సీక్రెట్ కెమెరాలతో వాటిని చిత్రీకరించాలని ఎమ్మెల్యేలకు సూచించామన్నారు.బీజేపీ నేతల నుంచి తమ పార్టీ అభ్యర్థులకు ఫోన్‌కాల్స్ వచ్చాయని సంజయ్ సింగ్ చెప్పినప్పటికీ.. ఎవరు చేశారనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు. ఇదిలాఉంటే, ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగగా.. 8వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఈసారి ఢిల్లీ పీఠాన్ని భాజపా కైవసం చేసుకోనుందని అంచనా వేయడంతో కాషాయ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది.

## భారత వలసదారుల తరలింపు..


**స్పందించిన అమెరికా**



**ఢిల్లీ:** తమదేశంలో అక్రమంగా ఉంటున్న భారత వలసదారులను వెనక్కి పంపడంపై అమెరికా స్పందించింది. తమ దేశం, ప్రజల భద్రత కోసం ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేయడం అత్యంత ఆవశ్యకమని, అది తమ విధానమని పేర్కొంది. ఆ విమాన ప్రయాణం గురించి ఇంతకుమించి ఏం చెప్పలేమని వ్యాఖ్యానించింది. ఈ మేరకు భారత్‌లోని యూఎస్ దౌత్యకార్యాలయ ప్రతినిధి మాట్లాడారు. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. నిన్న మధ్యాహ్నం శ్రీ గురు రాందాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సీ17 గ్లోబ్‌మాస్టర్ విమానం దిగింది. ఇందులో హరియాణా, గుజరాత్, పంజాబ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్.. తదితర రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. ఈ తరలింపు వేళ వలసదారులతో అమానవీయంగా ప్రవర్తించారని విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఈ తరుణంలో విదేశాంగమంత్రి జై శంకర్ పార్లమెంట్‌లో ప్రకటన చేశారు. తరలింపు ప్రక్రియ కొత్తదేమీ కాదని అన్నారు. “అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా.. 2019లో 2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత’’ అని జైశంకర్ స్పష్టం చేశారు.

## రాజధాని అమరావతిలో టెండర్లకు ఈసీ అనుమతి

**విశ్వంభర, అమరావతి:** ఏపీ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) అనుమతిచ్చింది. కృష్ణగుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో సీఆర్‌డీఏ పరిధిలో చేపట్టబోయే పనులకు అనుమతి కోసం ఇటీవల సీఆర్‌డీఏ అధికారులు ఈసీకి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఈసీ.. రాజధానిలో పనులకు అభ్యంతరం లేదని లేఖ ద్వారా స్పష్టం చేసింది. టెండర్లు పిలిచేందుకు అనుమతించింది. అయితే, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మాత్రమే టెండర్లు ఖరారు చేయాలని లేఖలో పేర్కొంది.



# భాష, సంస్కృతిపై దాడికి ఆరెస్సెస్ కుట్ర..

**యూజీసీ ముసాయిదాపై రాహుల్ మండిపాటు**

**ఢిల్లీ:** యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన నూతన ముసాయిదా నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ , సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. ‘ఈ యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదు. ఇది మన చరిత్ర, సంప్రదాయం, సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం. ఇదే విషయాన్ని నేను కొంతకాలంగా చెబుతున్నా. ఈ దేశంలో ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే’ అని రాహుల్ విమర్శించారు. యూజీసీ ప్రవేశపెట్టిన ముసాయిదాను తాము వ్యతిరేకిస్తున్నట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ఈ నూతన విధానం యూనివర్శిటీలను పారిశ్రామికవేత్తలకు అప్పగించే కుట్రగా ఆయన పేర్కొన్నారు. ఈ విధానానికి తాము ఎప్పటికీ మద్దతు



ఇవ్వబోమన్నారు.

వర్శిటీలు, కళాశాలల్లో అధ్యాపకులు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతి కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు2025 పేరిట యూజీసీ ఇటీవల ఓ ముసాయిదాను విడుదల చేసింది. అందులోని పలు అంశాలు బాగా వివాదాస్పదమవుతున్నాయి. ఇప్పటివరకు విశ్వవిద్యాలయాల అధిపతులైన ఉపకులపతుల (వైస్ ఛాన్సలర్ల) నియామకం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంది. నూతన ముసాయిదా ప్రకారం ఆ అధికారం ఛాన్సలర్లుగా ఉన్న గవర్నర్ల చేతుల్లోకి వెళ్తుంది. ఈ మార్పును భాజపాయేతర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. తమిళనాడు, కేరళ వంటివి ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ చట్టసభల్లో తీర్మానం కూడా చేశాయి.

## న్యాక్ బృందానికి లంచాల కేసులో కోనేరు సత్యనారాయణకు హైకోర్టులో స్వల్ప ఊరట

**విశ్వంభర, అమరావతి:** కేఎల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. కోనేరు సత్యనారాయణపై 2 వారాల పాటు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు వచ్చే వారానికి వాయిదా వేసింది.

గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయానికి ‘ఏ ++’ గుర్తింపు పొందేందుకు న్యాక్ బృందానికి లంచాలు ఇచ్చిన ఆ సంస్థ యాజమాన్యంపైన, తీసుకున్న సభ్యులపైనా సీబీఐ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మొత్తం 14 మందిని నిందితులుగా చేర్చింది. కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కేఎల్ఈఎఫ్) ప్రెసిడెంట్, ఇతర ప్రతినిధులతోపాటు న్యాక్ తనిఖీ బృందంలోని మొత్తం 10 మంది సభ్యులను నిందితులుగా పేర్కొంది. 10 మందిని అరెస్టూ చేసింది. కేఎల్‌యూ యాజమాన్య ప్రతినిధులతో పాటు దేశంలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లూ ఇందులో ఉండటం సంచలనం సృష్టించింది.




‘ఏ++’ రేటింగ్ కోసం యూనివర్సిటీ యాజమాన్యం నగదు, బంగారం, ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్ల రూపంలో న్యాక్ బృందానికి లంచాలు ఇచ్చింది. దీనిపై సీబీఐకి ఫిర్యాదులు అందడంతో.. కేసు నమోదు చేసి, వెంటనే రంగంలోకి దిగింది. ఆఘమేఘాలపై ఢిల్లీ నుంచి వచ్చిన బృందాలు తనిఖీలు చేపట్టాయి. చెన్నై, బెంగళూరు, విజయవాడ, పాలము, సంబల్‌పూర్, భోపాల్, బిలాస్‌పూర్, గౌతమ్ బుద్ధనగర్, న్యూఢిల్లీలోని 20 చోట్ల న్యాక్ బృంద సభ్యుల నివాసాలు, కార్యాలయాల్లోనూ సోదాలు చేశాయి. రూ.37 లక్షల నగదు, 6 ల్యాప్‌టాప్‌లు, ఒక ఐ ఫోన్ 16 ప్రో స్వాధీనం చేసుకున్నాయి.

## జగన్ 30 ఏళ్లు పాలించడం కాదు...

# జీవితాంతం జైల్లో ఉండాల్సిందే: యనమల

**విశ్వంభర, అమరావతి :** తాను 30 ఏళ్లు అధికారంలో ఉంటానని, గతంలో ప్రజల కోసం పాటుపడిన జగన్‌ను చూశారని, ఇకపై కార్యకర్తల కోసం నిలబడే జగన్ చూస్తారని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించడం తెలిసిందే. ఇకపై జగన్ 2.0 ఎలా ఉంటుందో చూపిస్తానని జగన్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు స్పందించారు.

ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం స్థితిగతులు మార్చేస్తా... మీ బ్రతుకులు అన్నీ మార్చేస్తా... అని 2019 ఎన్నికల ముందు ఆర్భాట ప్రచారం చేసిన జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు అధికారం ఇస్తే... రాష్ట్రాన్ని 5 ఏళ్లలో 30 ఏళ్లు వెనక్కి నెట్టాడని విమర్శించారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి ఐదేళ్లలో రూ.12లక్షల కోట్లు పైబడి అప్పులు చేసిన జగన్మోహన్ రెడ్డి నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అప్పులు చేసిందని మాట్లాడడం హాస్యాస్పదం అని అన్నారు.

"వారానికి ఒకరోజు ఏపీకి వచ్చే టూరిస్టు జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర రాజకీయాలు, సంక్షేమం, ప్రజల గురించి మాట్లాడడం చూస్తుంటే అతని మానసిక స్థితి ఇంకా బాగుపడినట్లు లేదు అని అర్థమవుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అడుగడుగునా ద్రోహం చేసిన జగన్మోహన్ రెడ్డి మరోసారి వారిని అధఃపాతాళానికి తొక్కాలని చేస్తున్న ప్రయత్నాలు ఎప్పటికీ సఫలీకృతం



కావు. మరోసారి జగన్ చేతిలో హత్యలకు గురికావడానికి దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు సిద్ధంగా లేరు.

జగన్మోహన్ రెడ్డి వద్దు అని రాష్ట్రమంతా ఓటుతో తమ వైఖరిని విస్పష్టంగా వెల్లడిస్తే... జగన్మోహన్ రెడ్డి ప్రజల తీర్పును ఇప్పటికే పలుమార్లు తప్పుబట్టడం... అవమానించడం వంటివి చేస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలకు కాలం చెల్లింది. కూటమి ప్రభుత్వం.... ప్రజల ప్రభుత్వం... ప్రజలు ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వం. ఐదేళ్ల పాటు అరాచకాలకు గురైన మహిళలు జగన్మోహన్ రెడ్డిని ఛీదరించుకున్నారు. తనకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని రాష్ట్ర ప్రజలపై జగన్ కక్ష పెంచుకున్నాడు. మంచి ప్రభుత్వ పరిపాలన, ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చే ప్రభుత్వం, ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ప్రజలకు దూరం చేసి...ప్రజలకు లేని పోని అబద్ధాలు చెప్పి మోసం చేసి తాను అధికారంలోకి వచ్చి, ప్రజలపై కక్ష తీర్చుకోవాలని జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలు ప్రజలకు కళ్లకు కట్టినట్లు కనబడుతున్నాయి. జగన్మోహన్ రెడ్డి మరోసారి అబద్ధాలతో తన అవినీతి పునాదులను నిలబెట్టుకోవాలని, తన అవినీతి సామ్రాజ్యాన్ని పునఃనిర్మించుకోవాలని ఆరాటపడుతున్నాడు. మనిషికి విషం ఎంత ప్రమాదమో... జగన్మోహన్ రెడ్డి పరిపాలన కూడా అంతే ప్రమాదం అని గత ఐదేళ్లలో నిరూపితమైంది.

కనీసం గత ఐదేళ్లలో రోడ్డు మీదకు రావాలన్నా భయపడిన మహిళలు... నేడు స్వేచ్ఛా వాయువులు పీల్చడం జగన్ కు నచ్చడం లేదు. అందుకే రాష్ట్రంపై కక్ష పెంచుకుని, ఆగ్రహంతో రగిలిపోతున్నాడు. అందుకే ప్రజలను సంక్షేమ పథకాల పేరుతో రెచ్చగొట్టి, తన కక్ష తీర్చుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. జగన్ కుట్రలను రాష్ట్ర ప్రజలంతా అర్థం చేసుకున్నారు, నమ్మే పరిస్థితుల్లో లేరు. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో చేసిన తప్పులు, చట్టాల ఉల్లంఘనలు, దోపిడీలు, హత్యలు, ఇతర అరాచకాలకు 30 ఏళ్లు సీఎంగా ఉండడం కాదు... జీవితాంతం జైల్లో ఉండాల్సిందే" అంటూ యనమల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఏపీ మంత్రులకు ర్యాంకులు..

**మొదటి స్థానంలో ఫరూఖ్, చివరి స్థానంలో సుభాష్**




**విశ్వంభర, అమరావతి:** డిసెంబరు వరకు దస్త్రాల క్లియరెన్స్‌లో మంత్రుల పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సమావేశంలో వెల్లడించారు. తాను 6వ స్థానంలో ఉన్నట్టు సీఎం చెప్పారు. దస్త్రాలు వేగంగా క్లియర్ చేయాలని మంత్రులకు సూచించారు.

**మంత్రులకు సీఎం చంద్రబాబు కేటాయించిన ర్యాంకులివే..**

1. ఎన్ఎండీ ఫరూఖ్
2. కందుల దుర్గేశ్
3. కొండపల్లి శ్రీనివాస్
4. నాదెండ్ల మనోహర్
5. డోలా బాలవీరాంజనేయస్వామి
6. సీఎం చంద్రబాబు
7. సత్యకుమార్
8. నారా లోకేశ్
9. బీసీ జనార్ధన్‌రెడ్డి
10. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
11. సవిత
12. కొల్లు రవీంద్ర
13. గొట్టిపాటి రవికుమార్
14. నారాయణ
15. టీజీ భరత్
16. ఆనం రామనారాయణరెడ్డి
17. అచ్చెన్నాయుడు
18. రాంప్రసాద్‌రెడ్డి
19. గుమ్మడి సంధ్యారాణి
20. వంగలపూడి అనిత
21. అనగాని సత్యప్రసాద్
22. నిమ్మల రామానాయుడు
23. కొలుసు పార్థసారథి
24. పయ్యావుల కేశవ్
25. వాసంశెట్టి సుభాష్

## ఫిబ్రవరిలోనే మండుతున్న ఎండలు..

**35 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు**



**విశ్వంభర, అమరావతి:** ఏపీలో ఫిబ్రవరి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకుపైగా నమోదవుతుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గురువారం కర్నూలు జిల్లా సి.బెలగళ్, సత్యసాయి జిల్లా కొత్త చెరువు, నంద్యాల, కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్, ప్రకాశం జిల్లా కనిగిలో 35.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.ప్రొద్దుటూరు, అనకాపల్లి, తూర్పుగోదావరి జిల్లా రాజానగరం, కోనసీమ జిల్లా కపిలేశ్వరంలో 35.8 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడులో 35.7, ఏలూరు, కాకినాడలో 35.6, విజయనగరంలో 35.5, మన్యం జిల్లా జియ్యమ్మవలసలో 35.7, బాపట్ల, తణుకులో 35.5, శ్రీకాకుళం జిల్లా పొందూరులో 35.4, తిరుపతి జిల్లా రేణిగుంటలో 35.53, పల్నాడు జిల్లా మాచర్లలో 35.4, చిత్తూరు జిల్లా నగరిలో 35.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని అధికారులు తెలిపారు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి కమిన్స్ దూరం

**ఆసీస్ అధికారిక ప్రకటన**



సిడ్నీః ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియా జట్టుకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే స్టార్ ఆల్‌రౌండర్లు మిచెల్ మార్ష్, మార్కస్ స్టాయినిస్ జట్టుకు దూరమవ్వగా.. తాజాగా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా ఈ టోర్నీకి అందుబాటులో ఉండటం లేదు. అతడితో పాటు ఫాస్ట్ బౌలర్ జోష్ హెజెల్‌వుడ్ కూడా దూరమయ్యాడు. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా గురువారం అధికారికంగా ప్రకటించింది.ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా గత నెల జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో ఈ నలుగురు ఆటగాళ్ల పేర్లను ప్రకటించింది. ఇందులో కమిన్స్, హేజెల్‌వుడ్, మార్ష్ గాయాలతో బాధపడుతున్నారు. దురదృష్టవశాత్తూ ఛాంపియన్స్ ట్రోఫీ నాటికి వీరంతా గాయాల నుంచి కోలుకునే అవకాశం లేదని క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ సెలెక్టర్ జార్జ్ బైలీ వెల్లడించారు. దీంతో ఈ ముగ్గురూ టోర్నీకి దూరమవుతున్నట్లు పేర్కొన్నారు.'ఇది బాధాకర పరిణామమే అయినప్పటికీ.. ఇతర ఆటగాళ్లకు గొప్ప అవకాశం లాంటిది. అంతర్జాతీయ టోర్నమెంట్‌లో తమ ప్రతిభను నిరూపించుకునే సమయం'' అని బైలీ తెలిపారు. కాగా.. ఆల్‌రౌండర్ మార్కస్ స్టాయినిస్ నేడు వన్డేలకు వీడ్కోలు పలికాడు. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉండడు. ఆసీస్ ప్రకటించిన జట్టులో అతడు సభ్యుడిగా ఉన్నప్పటికీ.. స్టాయినిస్ గురించి బైలీ ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. తాజా ప్రకటనతో ఆసీస్ తమ జట్టులో తప్పనిసరిగా నాలుగు మార్పులు చేయాల్సిన అవసరం ఏర్పడింది. దీనిపై ఫిబ్రవరి 12 లోగా నిర్ణయం తీసుకోవాలి. దీంతో ఆసీస్ క్రికెట్‌లో ఏం జరుగుతుందనే దానిపై చర్చ మొదలైంది. కమిన్స్ లేకపోతే కెప్టెన్ పగ్గాలు ఎవరికిస్తారనేది ఆసక్తికరంగా మారింది. 2023లో వన్డే ప్రపంచకప్ సాధించిన ఆసీస్ జట్టుకు కమిన్స్ సారథిగా వ్యవహరించాడు. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది.

# విరాట్‌ను చివరి ఓవర్ వరకూ క్రీజ్‌లో ఉండమన్నా

**హార్దిక్ పాండ్యా**



**ఢిల్లీః** క్రికెట్ అభిమానులకు టీ20 ప్రపంచకప్‌లో భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ గుర్తుండిపోతుంది. మెల్‌బోర్న్ వేదికగా విరాట్ కోహ్లీ చివరి బంతి వరకూ పోరాడి విజయం సాధించి పెట్టాడు. హార్దిక్ పాండ్య కూడా కీలకపాత్ర పోషించాడు. మరికొన్ని రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఇందులోనే ఒకే గ్రూప్‌నకు చెందిన దాయాది దేశాలు ఫిబ్రవరి 23న తలపడనున్నాయి. తాజాగా ఐసీసీ రివ్యూ కార్యక్రమంలో హార్దిక్ పాండ్య కీలక వ్యాఖ్యలు చేశాడు. తాను బ్యాటింగ్‌కు వచ్చినప్పటినుంచి ఒకే మైండ్‌సెట్‌తో ఉన్నట్లు పేర్కొన్నాడు. ''మ్యాచ్‌లో ఛేదనకు దిగినప్పటినుంచి మేం విజయం సాధిస్తామనే నమ్మకంతోనే ఉన్నా. నిటారైన కొండను ఎక్కినట్లు ఈ ఛేదన ఉంటుందని తెలుసు. నావరకైతే.. ఇలాంటి యుద్ధంలో ఓడిపోకూడదని బలంగా నమ్ముతా. ఆత్మవిశ్వాసంతో ఆడాలి. క్రీజ్‌లో చివరివరకూ ఉంటే గెలవడం పెద్ద కష్టమేం కాదు. ఒక్కో బంతిని ఆడుతూ.. ఒక్కో అడుగు ముందుకేస్తూ సాగాలి. తీవ్ర ఒత్తిడిని జయించాలంటే ఎవరో ఒకరు చివరివరకూ క్రీజ్‌లో ఉండాలి. అందుకే, విరాట్ కోహ్లీ ఆ బాధ్యత తీసుకోవాలని నేను భావించా. నేను బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు ఇదే సందేశాన్ని విరాట్‌కు తీసుకెళ్లా. 20వ ఓవర్ వరకూ క్రీజ్‌లో ఉండిపోవాలని సూచించా'' అని హార్దిక్ తెలిపాడు.

**అతడిని టార్గెట్ చేశాం..**

''మనం దూకుడుగా ఆడితే ప్రత్యర్థి ఒత్తిడికి గురవుతుంది. ఇదే ఫార్ములాను పాక్ బౌలర్ మహమ్మద్ నవాజ్ వచ్చినప్పుడు ప్రయోగించాం. ఆ సమయంలో కోహ్లీతో 'నేను ఎటాకింగ్ చేస్తా'నని చెప్పా. నాకు అనువుగా బంతి పడితే తప్పకుండా బౌండరీ రాబట్టగలను. నిర్భయంగా క్రికెట్ ఆడటం వల్లే మేం గెలిచాం. ఈ క్రమంలో కొంత రిస్కీ గేమ్ కూడా ఆడాం. అందుకే, నవాజ్‌ను టార్గెట్ చేసి పరుగులు రాబట్టాం. చివర్లో హారిస్ రవూఫ్ బౌలింగ్‌లో కోహ్లీ విజృంభణను చూశాం. విజయం సాధించి పెట్టాడు. ఆ భావోద్వేగ క్షణాలను ఎప్పటికీ మరిచిపోలేం. హారిస్ బౌలింగ్‌లో కొట్టిన సిక్స్ ప్రత్యర్థిని వెనకడుగు వేసేలా చేసింది'' అని పాండ్య గుర్తు చేసుకున్నాడు.

# ఆసీస్‌కు షాక్ మీద షాక్..

**వన్డేలకు స్టార్ ఆల్‌రౌండర్ రిటైర్‌మెంట్**

**సిడ్నీః** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియా జట్టుకు కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికే స్టార్ ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ జట్టుకు దూరమయ్యాడు. కెప్టెన్ పాట్ కమిన్స్ కూడా ఆడేది కష్టమేనని ఆ జట్టు కోచ్ మెక్‌డొనాల్డ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. దీంతో సారథిగా ట్రావిస్ హెడ్ లేదా స్టీవ్‌స్మిత్‌లో ఒకరు వచ్చే అవకాశం లేకపోలేదు. ఈక్రమంలో ఆసీస్‌కు మరో షాక్ తగిలింది. ఆల్‌రౌండర్ మార్కస్ స్టాయినిస్ వన్డేలకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. ఇది వెంటనే అమల్లోకి వస్తుందని వెల్లడించాడు. ఇప్పటికే అతడు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ప్రకటించిన ఆసీస్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. అయితే, ఇందులో అతడు ఆడేది లేదు. అతడికి బదులు మరొకరికి అవకాశం దక్కనుంది. ఫిబ్రవరి 12లోగా ఈ మార్పులు చేసుకొనే వీలుంది. దీంతో ఆసీస్ క్రికెట్‌లో ఏం జరుగుతుందనే దానిపై చర్చ మొదలైంది. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది.

మార్కస్ స్టాయినిస్ 2015లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. ఇప్పటివరకు 71 వన్డేలు, 74 అంతర్జాతీయ టీ20లు ఆడాడు. మొత్తం 2,700 పరుగులు, 93 వికెట్లు తీశాడు. స్టాయినిస్ భారత క్రికెట్ అభిమానులకూ సుపరిచితుడే. ఐపీఎల్‌లో 96 మ్యాచ్‌లు ఆడిన స్టాయినిస్ 1,866 పరుగులు, 43 వికెట్లు పడగొట్టాడు.

# క్లీన్‌మాక్స్..అమెజాన్‌తో విద్యుత్ ఒప్పందం

**ముంబయిః** ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ..'క్లీన్‌మాక్స్' కర్ణాటకలో 100 మెగావాట్ల పవన(విండ్) ఇంధన ప్రాజెక్ట్ కోసం అమెజాన్‌తో విద్యుత్ ఒప్పందంపై సంతకం చేసినట్లు ఈరోజు(గురువారం) తెలిపింది. అమెజాన్‌తో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌లో భాగంగా కర్ణాటకలోని కొప్పల్‌లో పవన ఇంధన ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేసి నిర్వహిస్తామని క్లీన్‌మాక్స్ తెలిపింది. క్లీన్‌మాక్స్ ఇక్కడ ఏటా 355 మిలియన్ కిలోవాట్స్ విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ నేషనల్ గ్రిడ్‌కు అనుసంధానమయి..అమెజాన్ కార్యకలాపాలకు విద్యుత్ శక్తిని అందిస్తుంది. 'క్లీన్‌మాక్స్' వాణిజ్య, పారిశ్రామిక రంగంలో ఆసియాలోని ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థల్లో ఒకటిగా పేరుగాంచింది. ఈ సంస్థ భారత్‌తో పాటు మధ్యప్రాచ్యం, ఆగ్నేయాసియా అంతటా తన ఉనికిని కలిగి ఉంది. ఇది అత్యంత నైపుణ్యతతో కూడిన వృత్తిపరమైన బృందంతో 2 గిగావాట్ల (ఆపరేటింగ్) పునరుత్పాదక ఆస్తులను కలిగి ఉంది.

# గంభీర్ - రోహిత్.. ఈ ఒక్క వీడియోతో వాటన్నింటికీ చెక్!



**ముంబయి:** భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఆసీస్ పర్యటన సమయంలోనే రోహిత్ సారథ్యం వదిలేద్దామని భావించి యూ టర్న్ తీసుకోవడంపై గంభీర్ అసంతృప్తితో ఉన్నట్లు క్రికెట్ వర్గాల్లో చర్చ నడిచింది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట ఇలాంటి వార్తలకు చెక్ పెడుతూ రోహిత్, గంభీర్ వీడియో ఒకటి వైరల్‌గా మారింది. వీరిద్దరూ ఓ హోటల్‌లో డిన్నర్ చేసిన అనంతరం సరదాగా సంభాషించుకుంటూ బయటకొచ్చారు. ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రోహిత్, గంభీర్ జోకులు వేసుకుంటూ నడుస్తూ వస్తుంటారు.

**ఇంగ్లండ్‌తో సిరీస్‌లో ఆ ఇద్దరు!..**

ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో భారత్ తరఫున ఇద్దరు అరంగేట్రం చేశారు. ఇప్పటివరకు టెస్టుల్లో, టీ20ల్లో అదరగొట్టిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ వన్డేల్లోకి అడుగుపెట్టాడు. యువ పేసర్ హర్షిత్ రాణా కూడా అరంగేట్రం చేశాడు. ఇక చివరి క్షణంలో వన్డే జట్టులోకి వచ్చిన వరుణ్ చక్రవర్తి కూడా బరిలోకి దిగబోతాడని భావించినా ఈసారి అవకాశం రాలేదు. విరాట్ కోహ్లీ మోకాలి గాయంతో తొలి వన్డేకు అందుబాటులో ఉండడని కెప్టెన్ రోహిత్ వెల్లడించాడు. భారత ఇన్నింగ్స్‌ను యశస్వి జైస్వాల్‌తో కలిసి రోహిత్ ప్రారంభిస్తాడు.

**త్రో డౌన్ స్పెషలిస్ట్‌కు విచిత్ర పరిస్థితి..**

ఇప్పటికే నాగ్‌పూర్ మైదానానికి భారత క్రికెట్ బృందం చేరుకున్న సంగతి తెలిసిందే. ఆటగాళ్లు ముమ్మరంగా సాధన చేశారు. అయితే, భారత జట్టు నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటుచేశారు. ఈక్రమంలో టీమ్‌ఇండియా త్రోబాల్ స్పెషలిస్ట్ రఘుకు ఓ విచిత్రమైన పరిస్థితి తలెత్తినట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అతడిని ఓ అభిమానిగా భావించిన భద్రతా సిబ్బంది.. మైదానంలోకి కాసేపు అనుమతించలేదు. అయితే, ధ్రువీకరణ పత్రాలు చూపించడంతో అతడిని పంపించారు. దీంతో భద్రతా సిబ్బందిపై ఓవైపు ఆగ్రహం వ్యక్తమవుతున్నప్పటికీ.. సెక్యూరిటీ బాగుందని పలువురు అభినందనలు తెలిపారు.

# దాయాదుల పోరు.. బయటకు చెప్పినంత ఈజీ కాదు: రవిశాస్త్రి



**ముంబయిః** ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఫిబ్రవరి 23న మ్యాచ్ జరగనుంది. ఐసీసీ టోర్నీల్లో మినహా.. మరెక్కడా దాయాదుల పోరు లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఇటీవల భారత్ - పాక్ మ్యాచ్‌పై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. దీన్ని ఇతర మ్యాచులు మాదిరిగానే చూస్తామని వ్యాఖ్యానించాడు. అయితే, ఇలాంటి మాటలు తాను కూడా చెప్పినట్లు మాజీ కోచ్ రవిశాస్త్రి గుర్తు చేసుకున్నాడు. గంభీర్ వ్యాఖ్యలకు తాను మద్దతు ఇచ్చినా వాస్తవ పరిస్థితి విభిన్నంగా ఉంటుందని రవిశాస్త్రి పేర్కొన్నాడు. ''నేను ఏడేళ్లపాటు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించా. అప్పట్లో నన్నూ ఇదే ప్రశ్న అడిగేవారు. నేను కూడా గంభీర్ చెప్పినట్లే చెప్పా. కానీ, మనం ఆలోచించే దానికంటే భారీ అంచనాలు ఉంటాయి. మేం మీడియా కోసం మాత్రం అలా చెప్పేవాళ్లం. లోతుగా వెళ్తే మాత్రం.. తప్పకుండా విజయం సాధించాల్సిందే. లేకపోతే మళ్లీ వచ్చే మ్యాచ్ వరకూ దీనిగురించే చర్చిస్తారు. అభిమానులు గతంలో ఏం జరిగిందనేది పట్టించుకోరు. గత పది మ్యాచుల్లో పది లేదా తొమ్మిది గెలిచినా మాట్లాడుకోరు. కానీ, ఒక్క మ్యాచ్‌లో ఓడినా చాలు మళ్లీ భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ వరకూ మాట్లాడుతూనే ఉంటారు. అది ట్యాక్సీ డ్రైవర్ లేదా ఇతర ఎవరైనా సరే భారత జట్టుకు ఏమైంది? అని అడుగుతారు. పాకిస్థాన్‌లో ఇదే పరిస్థితి. పాక్ టీమ్‌కు ఏమైంది? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. కాబట్టి, దాయాదుల పోరంటే ఇతర గేమ్‌లతో పోలిస్తే పూర్తిగా భిన్నం. 2021లో టీ20 ప్రపంచకప్‌లో భారత్‌పై పాక్ గెలిచింది. ఆ తర్వాత మనం విజయం సాధించాం. ఇప్పుడు 50 ఓవర్ల క్రికెట్ మ్యాచ్. అనుభవపరంగా పాక్ కంటే టీమ్‌ఇండియా ఉత్తమంగా ఉంది'' అని రవిశాస్త్రి తెలిపాడు.

# 12 నుంచి హెక్సావేర్ టెక్నాలజీస్ ఐపీఓ

**ఐటీ సెక్టార్‌లో అతిపెద్ద పబ్లిక్ ఇష్యూ**

**ఢిల్లీ:** ఐటీ సేవల సంస్థ హెక్సావేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో రీఎంట్రీ ఇవ్వనుంది. ఈ పబ్లిక్ ఇష్యూ ఫిబ్రవరి 12న ప్రారంభమై 14న ముగియనుంది. మొత్తం రూ.8750 కోట్లు సమీకరించేందుకు వస్తున్న ఈ కంపెనీ ఐపీఓలో భాగంగా ధరల శ్రేణిని రూ.674-708గా నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్లకు ఫిబ్రవరి 11న సబ్‌స్క్రిప్షన్ తెరుచుకోనుంది. ముంబయి కేంద్రంగా సేవలందిస్తున్న ఈ కంపెనీ ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సేల్ (OFS) రూపంలో జరగనుంది. ప్రముఖ ఈక్విటీ సంస్థ కార్లైల్ గ్రూప్‌నకు చెందిన సీఏ మాగ్నమ్ హోల్డింగ్స్ సంస్థ మెజారిటీ షేర్లను విక్రయించనుంది. ప్రస్తుతం ఈ సంస్థకు కంపెనీలో 95.03 శాతం వాటా ఉంది. ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరుగతుండడంతో ఐపీఓ నిధులు పూర్తిగా వాటాదారులకే వెళ్లనున్నాయి. ఐటీ సెక్టార్‌లో అతిపెద్ద ఐపీఓ ఇదే కావడం గమనార్హం. రెండు దశాబ్దాల క్రితం టీసీఎస్ రూ.4700 కోట్లు పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించింది. ఐపీఓలో 50 శాతం షేర్లను క్యూఐబీలకు, 35 శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15 శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు కంపెనీ రిజర్వ్ చేసింది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో ఈ కంపెనీ షేర్లు లిస్ట్ కానున్నాయి. ఇక కంపెనీ వివరాల్లోకి వెళితే.. హెక్సావేర్ టెక్నాలజీస్ సంస్థ.. గ్లోబల్ డిజిటల్, టెక్నాలజీ సర్వీసెస్‌ను అందిస్తోంది. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 31 కంపెనీలకు సేవలందిస్తోంది. అమెరికా, యూరప్, భారత్, పశ్చిమాసియా ప్రాంతాల్లో కస్టమర్లు ఉన్నారు. ఈ కంపెనీ గత ప్రమోటర్ అయిన బేరింగ్ ప్రైవేట్ ఈక్విటీ ఆసియా.. 2020లో ఈ కంపెనీని డీలిస్ట్ చేసింది. 2021 అక్టోబర్‌లో బేరింగ్ ఈక్విటీ సంస్థ నుంచి కార్లైల్ గ్రూప్ కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం తొలి 9 నెలల్లో రూ.853 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. రూ.8,820 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జేపీ మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్, క్యాపిటల్ మార్కెట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవరిస్తున్నాయి.

# టీసీఎస్ సీనియర్ ఉద్యోగులకు వేరియబుల్ పేలో కోత!




**ముంబయి:** ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సీనియర్ ఉద్యోగుల వేరియబుల్ పేలో కోత పెట్టింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి గానూ చెల్లించాల్సిన వేరియబుల్ పేలో ఈ కోత విధించింది. వర్క్ ఫ్రమ్ ఆఫీసు నిబంధనలు పాటించినప్పటికీ చెల్లించాల్సిన మొత్తం తగ్గించడం గమనార్హం. ఇలా చేయడం ఇది వరుసగా రెండో త్రైమాసికమని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ మనీకంట్రోల్ ఓ కథనాన్ని ప్రచురించింది. జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో కొందరు ఉద్యోగులు త్రైమాసిక వేరియబుల్ పే అలవెన్స్ (QVA) కింద 20-40 శాతం మాత్రమే అందుకున్నట్లు మనీకంట్రోల్ తెలిపింది. కొందరికి పూర్తిగా చెల్లించలేదని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో చెల్లించిన 70 శాతంతో పోలిస్తే ఈ మొత్తం చాలా తక్కువని పలువురు ఉద్యోగులు పేర్కొంటున్నారు. క్యూవీఏ కింద తనకు రూ.54 వేలు చొప్పున రావాల్సి ఉండగా.. గత త్రైమాసికంలో రూ.21వేలు మాత్రమే అందుకున్నట్లు ఓ ఉద్యోగి తెలిపారు. ఈ సారి కేవలం రూ.16వేలు మాత్రమే చేతికొచ్చిందని చెప్పారు. 70 శాతం జూనియర్ ఉద్యోగులకు నూరు శాతం క్యూవీఏ చెల్లింపులు జరిగాయని, 30 శాతం మంది సీనియర్ ఉద్యోగులకు మాత్రం పనితీరు ఆధారంగా వేరియబుల్ పే చేసినట్లు మరో ఉద్యోగి పేర్కొన్నారు. దీనిపై టీసీఎస్‌ను వివరణ కోరగా.. ఊహాగానాలపై స్పందించబోమంటూ నిరాకరించినట్లు మనీకంట్రోల్ తెలిపింది.

**వర్క్‌ఫ్రమ్ ఆఫీసుతో లింక్..**

ఉద్యోగులను కార్యాలయాలకు రప్పించడంలో భాగంగా టీసీఎస్ వేరియబుల్ పే నిబంధనల్లో గతేడాది మార్పులు చేసింది. వేరియబుల్ పేను ఆఫీసు హాజరుతో ముడిపెట్టింది. ఎవరైతే 60 శాతం కంటే తక్కువ ఆఫీసుకు హాజరవుతారో వారికి ఎలాంటి చెల్లింపులూ ఉండవని స్పష్టంచేసింది. 60-75 శాతం ఉన్న వారికి 50 శాతం, 75-85 శాతం ఉన్న వారికి 75 శాతం, 85 శాతం కంటే ఎక్కువ హాజరుంటేనే పూర్తి వేరియబుల్ పే అందుకొనేందుకు అర్హులుగా పేర్కొంది. అయితే, వర్క్‌ఫ్రమ్ ఆఫీసు నిబంధనలు అనుగుణంగా నడుచుకున్నప్పటికీ.. వేరియబుల్‌లో సీనియర్ ఉద్యోగులకు కోత పెట్టినట్లు కొందరు ఉద్యోగులు చెబుతున్నారు.




# వరుసగా రెండో రోజూ నష్టాల్లో సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల పరిణామాలు, అమెరికా బాండ్ల రాబడి తగ్గుముఖం పట్టడం వంటి పాజిటివ్ సంకేతాలున్నప్పటికీ.. మన మార్కెట్లు నష్టాల్లో ముగియడం గమనార్హం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించడమే దీనికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.సెన్సెక్స్ ఉదయం 78,513.36 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,271.28) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. రోజంతా అదే బాటలో పయనించింది. చివరికి 213.12 పాయింట్ల నష్టంతో 78,058.16 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.55 పాయింట్ల నష్టంతో 23,622.75 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.60గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.94 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2880 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఫేక్ యాప్స్‌తో జాగ్రత్త.. పాలసీదారులకు ఎల్ఐసీ అలర్ట్

**ముంబయిః** ఫేక్ యాప్స్‌తో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పాలసీదారులకు సూచించింది. తమ పేరు మీద నకిలీ యాప్స్ సర్క్యులేట్ అవుతున్నట్లు దృష్టికి రావడంతో తాజాగా పబ్లిక్ అడ్వైజరీని జారీ చేసింది. అలాంటి యాప్స్ వలలో పడొద్దని సూచించింది. ''ఎల్ఐసీ ఇండియా పేరు మీద కొన్ని నకిలీ మొబైల్ అప్లికేషన్లు చెలామణి అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కాబట్టి పాలసీహోల్డర్లు, కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి. ఎల్ఐసీ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎల్ఐసీ డిజిటల్ యాప్, ఎల్ఐసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇతరమార్గాల ద్వారా లావాదేవీలు జరపాలి'' అని సూచించింది. ఇతర మార్గాల ద్వారా చేసే చెల్లింపులకు ఎల్ఐసీ బాధ్యత వహించబోదని స్పష్టంచేసింది. ఎల్ఐసీ అధికారిక యాప్‌ను గుర్తించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే.. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సంబంధిత లింక్‌పై క్లిక్ చేసి మీకు కావాల్సిన (ఆండ్రాయిడ్/ఐఓఎస్) యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.




# అదరగొట్టిన ఎస్‌బీఐ.. క్యూ3లో లాభం 84% వృద్ధి




**ముంబయి:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్రైమాసిక ఫలితాల్లో అదరగొట్టింది. డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన రూ.16,891 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.9163 కోట్ల నికర లాభంతో పోలిస్తే నికర లాభం 84 శాతం పెరిగింది. మార్కెట్ అంచనాలు మించి నికర లాభాన్ని నమోదు చేయడం విశేషం.అంతకుముందు త్రైమాసికంతో పోల్చినప్పుడు మాత్రం నికర లాభంలో 8 శాతం క్షీణత నమోదైంది. క్యూ2లో నికర లాభం రూ.18,331 కోట్లుగా ఉంది. ఇక సమీక్షా త్రైమాసికంలో వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.1.06 లక్షల కోట్ల నుంచి 10 శాతం వృద్ధితో రూ.1.17 లక్షల కోట్లకు పెరిగింది. గత త్రైమాసికంలో 2.13 శాతంగా ఉన్న స్థూల నిరర్థక ఆస్తులు 2.07 శాతానికి తగ్గాయి. అలాగే 0.53 శాతంగా ఉన్న నికర ఎన్‌పీఏలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఫలితాల నేపథ్యంలో బ్యాంక్ షేర్లు 0.39 శాతం నష్టంతో 763.05 వద్ద కొనసాగుతున్నాయి.

# సీఎం చంద్రబాబు అయినా టికెట్ కొనాల్సిందే

**- నారా భువనేశ్వరి**

ఏపీ సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి ఆధ్వర్యంలోని ఎన్టీఆర్ ట్రస్ట్ నిధుల సేకరణ నిమిత్తం ఫిబ్రవరి 15న భారీ మ్యూజికల్ నైట్ కార్యక్రమం నిర్వహిస్తోంది. ఎన్టీఆర్ ట్రస్ట్ యుఫోరియా మ్యూజికల్ నైట్ పేరిట నిర్వహిస్తున్న ఈ సంగీత విభావరికి విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదిక కానుంది. టాలీవుడ్ సంగీత దర్శకుడు తమన్ ఈ కార్యక్రమంలో తన ట్రూప్ తో ఆడియన్స్ ను ఉర్రూతలూగించనున్నాడు.

కాగా, ఓ కార్యక్రమంలో నారా భువనేశ్వరి మ్యూజికల్ నైట్ కార్యక్రమం గురించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ టికెట్ కొని ఈ కార్యక్రమానికి రావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు కూడా తన సొంత డబ్బుతో టికెట్ కొన్నారని వెల్లడించారు. చంద్రబాబు రూ.6 లక్షలతో టికెట్ కొన్నారని, ఐదుగురికి ఒక టేబుల్ బుక్ చేసుకున్నారని భువనేశ్వరి వివరించారు.

సాధారణంగా చంద్రబాబు ఖర్చులకు తానే డబ్బులు ఇస్తుంటానని, కానీ ఈసారి మాత్రం చంద్రబాబు తన సొంత ఖాతాలోని డబ్బుతో టికెట్ కొన్నారని తెలిపారు. అలాగని, చంద్రబాబు వెనుక వచ్చే ఆయన పీఏలు కూడా ఫ్రీగా వద్దామనుకుంటే కుదరదని, వారు కూడా టికెట్ కొనాల్సిందేనని ఆమె చమత్కరించారు. టికెట్ లేకపోతే మిమ్మల్ని లోపలికి రానివ్వబోమని వాళ్లని హెచ్చరించానని వివరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది కూడా టికెట్ కొంటేనే ఈ కార్యక్రమానికి అనుమతించడం జరుగుతుందని నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. అయితే, భువనేశ్వరితో పాటు వేదికపై ఉన్న తమన్ స్పందిస్తూ.. మీరు హెచ్చరించడం కూడా ఎంతో స్వీట్ గా ఉంది మేడమ్ అంటూ నవ్వేశారు.






# భానుప్రియ కోసం

## కథను రాసుకున్నాను : దర్శకుడు వంశీ

దర్శకుడు వంశీ పరిచయం చేసిన కథానాయికలలో భానుప్రియ ఒకరు. 'సితార' సినిమాతో పరిచయమైన భానుప్రియ, ఆ తరువాత స్టార్ హీరోయిన్ గా దూసుకుపోయింది. వంశీతో వరుసగా 'అన్వేషణ' .. 'ప్రేమించు పెళ్లాడు' .. 'ఆలాపన' .. వంటి సినిమాలు చేసింది. అలాంటి భానుప్రియ గురించి, తాజాగా 'ఐ డ్రీమ్' వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వంశీ ప్రస్తావించారు.

"భానుప్రియ కథానాయికగా 'గాలికొండాపురం రైల్వే గేటు' చేయాలనుకున్నాను. కథానాయకుడిగా వెంకటేశ్ ను అనుకున్నాము. కథను రామానాయుడు గారికి వినిపించాము. పాటలను లతా మంగేష్కర్ గారితో పాడించడం కూడా జరిగిపోయింది. కొన్ని కారణాల వలన ఆ ప్రాజెక్టు సెట్ కాలేదు. 'ఆలాపన' సినిమా తరువాత నేను భానుప్రియగారిని చూడలేదు .. మాట్లాడలేదు" అని అన్నారు.

"త్వరలో నేను ఒక సినిమా చేయాలనుకుంటున్నాను. ఆ సినిమాలో ఒక అమ్మవారి పాత్ర వుంది. అమ్మవారు ఒక నల్లని రాయిలో అంతర్లీనంగా కనిపిస్తూ ఉంటుంది. ఆ పాత్రకి భానుప్రియ అయితే బాగుంటుందని అనుకుంటున్నాను. అమ్మవారి గెటప్పులో ఆమెను అనుకుంటూ కథను రాసుకున్నాను. ఆ సినిమాకి అది చాలా కీలకమైన పాత్ర. నిర్మాతలు కూడా ఆసక్తిని చూపిస్తున్నారు. అది ఎంతవరకూ వర్కౌట్ అవుతుందనేది చూడాలి" అని అన్నారు.



# పోస్ట్ ప్రొడక్షన్‌లో అపరిచిత దారి



పరం జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై జేడీఎల్ క్రియేషన్స్ ప్రజెంట్స్ లో తిలక్ శేఖర్, అనిత భట్, హరీష్ రాజ్ ప్రధాన పాత్రల్లో రవి బాసర దర్శకత్వంలో వస్తోన్న చిత్రం అపరిచిత దారి. డిఫరెంట్ కథ, కథనాలతో దర్శకుడు రవి బాసర ఈ సినిమను తెరకెక్కించారు. నిర్మాతలు బోయపల్లి సత్తయ్య, సిరిముల్ల రవీందర్, దారుగుపల్లి ప్రభాకర్ రాజీ పడకుండా గుడ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తోన్న ఈ చిత్రం షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్స్ జరుగుతున్నాయి. ఈ మూవీ తెలుగు తోపాటు కన్నడలో ఒకసారి విడుదల కానుంది. రహదారులలో రాత్రులు జరిగే ప్రమాదాల నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది.

హర్రర్ కామిడి జానర్‌లో రాబోతున్న అపరిచిత దారి చిత్రం బెంగళూరు, హైదరాబాద్‌లో షూట్ చేశారు. త్వరలో ఈ మూవీ ఫస్ట్ లుక్, టీజర్ విడుదల కానున్నాయి. బాలా గణేశన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి ఎస్ఎస్వీ సంగీతం అందిస్తున్నారు.

నటీనటులు: తిలక్ శేఖర్, అనిత భట్, హరీష్ రాజ్, పద్మనాభ రెడ్డి, హేమంత్, సిరి, రజత్, కీర్తి, మను, ఉమేష్, సింహాద్రి, శుభ రక్ష, స్వామి తదితరులు. నిర్మాతలు: బోయపల్లి సత్తయ్య, సిరిముల్ల రవీందర్, దారుగుపల్లి ప్రభాకర్, లైన్ ప్రొడ్యూసర్స్: ఆనంద్, పద్మనాభ రెడ్డి, దర్శకత్వం: రవి బాసర, సంగీతం: ఎస్.ఎస్.వి, కెమెరామెన్: బాల గణేషన్, ఎడిటర్: ఆలోసిస్,ఆర్ట్: రవీందర్ సిరి, కథ: లక్కి పూరి.

# W/O అనిర్వేష్ చిత్ర బృందాన్ని అభినందించిన హీరో అల్లరి నరేష్



గజేంద్ర ప్రొడక్షన్స్ పతాకంపై మహేంద్ర గజేంద్ర సమర్పణలో గంగ సప్తశిఖర దర్శకత్వంలో వెంకటేశ్వర్లు మెరుగు, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలుగా జబర్దస్త్ రాంప్రసాద్, జెమినీ సురేష్, కిరీటి, సాయి ప్రసన్న, సాయి కిరణ్, నజియా ఖాన్, అద్వైత చౌదరి తదితరులు నటించిన W/O అనిర్వేష్ చిత్రం యొక్క కొన్ని సన్నివేశాలను చూసి దర్శకుడు గంగ సప్తశిఖరను హీరో అల్లరి నరేష్ ప్రశంసించారు. కొత్త తరహా స్క్రీన్ ప్లే తో అలరించబోతున్న ఈ సినిమాకి స్క్రీన్ ప్లే అందించింది సీనియర్ రైటర్ బాబీ కేఎస్ఆర్. ఒక కొత్త రకమైన క్రైమ్ థ్రిల్లర్ స్టోరీని ఎంగేజింగా ప్రేక్షకులకు త్వరలో చూపించబోతున్నటువంటి ఈ చిత్రం కచ్చితంగా విజయం చేకూర్చుతుందని అల్లరి నరేష్ అన్నారు. సంగీత దర్శకుడు షణ్ముఖ మ్యూజిక్ ఈ సినిమాకి ప్రాణం పోసిందని, వీఆర్కే నాయుడు కెమెరామెన్‌గా తన ప్రతిభను చూపించారని కొనియాడారు చిత్ర దర్శకుడు గంగ సప్తశిఖర. ఈ చిత్రాన్ని ఎస్కేఎంఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర, తెలంగాణలో త్వరలో రిలీజ్ చేయబోతున్నారు.

# కోబలితో మరో విజయం అందుకున్న తిరుపతి శ్రీనివాసరావు



టీఎస్ఆర్ మూవీ మేకర్స్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు నిర్మించిన కొబలి వెబ్ సిరీస్ ఈ నెల 4 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఏడు భాషల్లో విడుదలైన కోబలి.. అన్ని భాషల్లోనూ సూపర్ హిట్ అనిపించుకుంటోంది. ఈ సిరీస్‌కు ఇంత మంచి రెస్పాన్స్ రావడంపై నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కోడూరు గ్రామానికి చెందిన తిరుపతి శ్రీనివాసరావు టీఎస్ఆర్ అనే బ్యానర్‌ను స్థాపించి ఇంతకు ముందు 'తికమకతాండ'అనే చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంతో ఆయన కొడుకులను హీరోలుగా పరిచయం చేస్తూ నిర్మించిన తికమకతాండ రెండు తెలుగు రాష్ట్రాల్లో 130కి పైగా థియేటర్స్ లో విడుదలై మంచి విజయం సాధించింది. తర్వాత స్ట్రీమింగ్ పార్టనర్ ఆహాలోనూ ఆకట్టుకుంటోంది.మొదటి సినిమా ఇచ్చిన ఉత్సాహంతోనే కోబలి వెబ్ సిరీస్ ను నిర్మించారు. ఈ సిరీస్ ప్రపంచ వ్యాప్తంగా ఏడు భాషల్లో విడుదలైంది. వీటిలో తెలుగు , హిందీ , తమిళ్ , మలయాళం , కన్నడ , బెంగాలీ , మరాఠీ భాషల్లో డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమ్ అవుతోందిప్పుడు.

'కోబలి' సిరీస్ లో రవి ప్రకాష్, రాకీ సింగ్, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫ్యాక్షన్ డ్రాప్ లో రివెంజ్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్‌కు ఆడియన్స్ నుంచి గొప్ప స్పందన వస్తోంది. డిస్నీ ప్లస్ లో ఇలాంటి కంటెంట్ ఇంతకు ముందు చూడలేదు అనేలా యాక్షన్ సీక్వెన్స్ లను రూపొందించారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఈ రివెంజ్ డ్రామాలోని ఇంటెన్స్ కు ప్రేక్షకులకు ఫిదా అవుతున్నారు. రేవంత్ లెవక డైరెక్ట్ చేసిన ఈ సిరీస్‌తో ఇన్నాళ్లూ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గానే కనిపించిన రవి ప్రకాష్ మెయిన్ లీడ్ కు వచ్చి అద్భుతంగా ఆకట్టుకున్నాడు. యాక్షన్, ఎమోషనల్ సీన్స్ లో అతని నటన కట్టిపడేస్తుంది. ఫ్యాక్షన్ నేపథ్యంలో సినిమాల్లో రివెంజ్ అనేది కామన్ గానే ఉన్నా.. ఈ సిరీస్ లోని రివెంజ్‌కు సంబంధించిన ప్లాట్ సరికొత్తగా ఉండటంతో ప్రేక్షకులు మరింత థ్రిల్ అవుతున్నారు.



# హరిహర వీరమల్లు

## పాన్ ఇండియా విజయాన్ని అందుకుంటుంది

**- నిర్మాత ఎ.ఎం. రత్నం**

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తాను నిర్మిస్తున్న భారీ చిత్రం 'హరి హర వీరమల్లు' ఘన విజయం సాధిస్తుందని ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నమ్మకం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న తన పుట్టినరోజు సందర్భంగా ఏఎం రత్నం ప్రకటన విడుదల చేశారు. 'హరి హర వీరమల్లు'తో పవన్ కళ్యాణ్ అభిమానులతోపాటు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

భారత దేశం గర్వించదగ్గ నిర్మాతలలో ఒకరు ఎ.ఎం. రత్నం. కేవలం నిర్మాతగానే కాకుండా గీత రచయితగా, రచయితగా, దర్శకుడిగా తెలుగు, తమిళ సినీ పరిశ్రమలలో తనదైన ముద్ర వేశారు. ఏఎం రత్నం 1953 ఫిబ్రవరి 4వ తేదీన నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో జన్మించారు. సినిమానే తన జీవితంగా భావించి, అసాధారణ కృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ భారతీయ సినీ దిగ్గజాలతో ఒకరిగా నిలిచారు. కర్తవ్యం వంటి మహిళా సాధికారత సబ్జెక్ట్‌తో నిర్మాతగా ప్రయాణాన్ని ప్రారంభించిన ఎ.ఎం.రత్నం, తొలి చిత్రంతోనే చరిత్రలో నిలిచిపోయే అడుగు వేశారు. నిర్మాతగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా తన సినీ ప్రయాణంలో ఆయన ఎల్లప్పుడూ నైతికత, సామాజిక బాధ్యతను కొనసాగించారు.


కుటుంబ విలువలు, ఐక్యత గురించి చెప్పే పెద్దరికం, సంకల్పం వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు ఏఎం రత్నం. నిర్మాతగా కూడా నైతికత, సామాజిక బాధ్యతతో ఇండియన్, నట్పుక్కాగ, కధలర్ దినం, ఖుషి, బాయ్స్, గిల్లి, 7/G రెయిన్‌బో కాలనీ వంటి చిత్రాలను నిర్మించారు. మెగా బడ్జెట్ చిత్రాల నిర్మాతగా పేరుగాంచిన ఈ దిగ్గజ నిర్మాత, ఏఆర్ రెహమాన్, శంకర్ వంటి భారతీయ సినిమా దిగ్గజాలతో పలు సినిమాలకు చేతులు కలిపారు. అలాగే స్నేహం కోసం చిత్రానికి మెగాస్టార్ చిరంజీవితో కలిసి పనిచేశారు. ఎన్నో గొప్ప చిత్రాలను అందించిన ఎ.ఎం. రత్నం మూడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, రెండు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ అవార్డులతో పాటు మరెన్నో ప్రశంసలను గెలుచుకున్నారు.

నిర్మాతగా, దర్శకుడిగానే కాకుండా డిస్ట్రిబ్యూటర్ గాను వ్యవహరించి ఎన్నో గొప్ప చిత్రాలను ప్రేక్షకులకు చేరువ చేశారు. అలాగే రచయితగా, గీత రచయితగా తనదైన ముద్ర వేశారు. జీన్స్, బాయ్స్ చిత్రాల తెలుగు పాటలను ఎ.ఎం.రత్నం రచించారు. ఆ పాటలు ఎంతటి ఆదరణ పొందాయో తెలిసిందే. ఇప్పటికీ ఎందరికో అభిమాన గీతాలుగా ఉన్నాయి. అంతేకాదు, కొందరు స్వార్థ రాజకీయ నాయకుల వలన ప్రజలు ఎలా నష్టపోతారో తెలిపే కథగా రూపొందిన నాగ చిత్రానికి, ఎ.ఎం.రత్నం స్క్రీన్ ప్లే అందించడంతో పాటు, గీత రచయితగా వ్యవహరించారు.

పవన్ కళ్యాణ్ తో ఎ.ఎం.రత్నం కు ఎంతో అనుబంధం ఉంది. వీరి కలయికలో గతంలో ఖుషి, బంగారం సినిమాలు వచ్చాయి. ఖుషి సినిమా తెలుగు సినీ పరిశ్రమలో ఎవర్ గ్రీన్ చిత్రాలలో ఒకటిగా నిలవగా, బంగారం సినిమా పవన్ కళ్యాణ్ అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఇప్పుడు వీరి కలయికలో ముచ్చటగా మూడో సినిమాగా హరి హర వీరమల్లు రూపొందుతోంది. పవన్ నటిస్తున్న మొదటి పాన్ ఇండియా సినిమా ఇదే కావడం విశేషం. ఎ.ఎం.రత్నం అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తోన్న ఈ ఎపిక్ యాక్షన్ డ్రామా, పాన్ ఇండియా స్థాయిలో విడుదలై ఘన విజయం సాధిస్తుందని ఎ.ఎం.రత్నం నమ్మకం వ్యక్తం చేశారు.

చివరగా 2023లో బ్రో సినిమాతో ప్రేక్షకులను పలకరించారు పవన్ కళ్యాణ్. దాదాపు రెండు సంవత్సరాల తర్వాత హరి హర వీరమల్లుతో వెండితెరపై అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి వస్తున్న మొదటి సినిమా కావడంతో పాటు, భారీ బడ్జెట్ పీరియాడిక్ ఫిల్మ్ కావడంతో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందే గొప్ప చిత్రంగా హరి హర వీరమల్లు నిలుస్తుందని నిర్మాత ఎ.ఎం.రత్నం తెలిపారు.

# ఇవి తెలుసుకోకపోతే ఇబ్బందులు తప్పవు




ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా మారిపోయింది. ముఖ్యంగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియా యాప్స్ వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. చాలా మంది యువత ఇంటర్‌నెట్‌లోనే గడిపేందుకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు . ముఖ్యంగా కాలేజీలో చదువు, ఆఫీసు ఒత్తిళ్లు, ఇంట్లో పనులు, చికాకులను మర్చిపోవడానికి రాత్రిళ్లు సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చూస్తూనే ఎక్కువ సమయం గడిపేస్తున్నారు. అయితే, ఇది మానసిక ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చూపిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఇటీవల చైనాలో దాదాపు 4వేల మందిపై చేసిన అధ్యయనాల్లో యువత, మధ్య వయసు వారు రాత్రి వేళల్లో రీల్స్ చూడడం వల్ల రక్త పోటు వచ్చిందని తేలింది. BMC Public Health జర్నల్ లో ప్రచురితమైన "Association between the screen time spent watching short videos at bedtime and essential hypertension in young and middleaged people: a crosssectional study" అనే అధ్యయనంలో ఈ విషయం బయటపడింది.

చాలా మంది ఒంటరిగా ఉన్నా, కుంటుంబంతో ఉన్నా రీల్స్ చూస్తూనే ఉంటున్నారు. రాత్రిళ్లు సిస్టమ్‌పై పని చేసేవారు, టీవీ చూసేవారికంటే మొబైల్‌లో రీల్స్ చూసేవారు ఎక్కువగా ఉన్నారు. అయితే, రోజురోజూకీ ఇదొక వ్యసనంలా మారిపోతుందని నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ సమయానికి ఫోన్ అందుబాటులో లేకపోయినా,రీల్స్ చూసేందుకు వీలు కాకపోయినా చిరాకు, అసహనం వచ్చేస్తున్నాయని వివరిస్తున్నారు.

ముఖ్యంగా రీల్స్ ప్రభావం జీవనశైలి మీద పడుతుందని నిపుణులు చెబుతున్నారు. వీటి ఫలితంగా భావోద్వేగాలు అదుపులో లేకపోవడం, వాటిల్లో వచ్చే కంటెంట్‌కు తగ్గట్టుగా జీవితం ఉండాలనే ఆశలు పెట్టుకోవడం లాంటివి చేస్తారని వివరిస్తున్నారు. ఈ సామాజిక మాధ్యమాల కంటెంట్ ప్రభావంతో కొన్ని సార్లు సంతోషంగా ఉంటే మరికొన్ని సార్లు ఒత్తిడి, ఆందోళన వంటివి వెంటాడుతుంటాయని వెల్లడిస్తున్నారు. 20 నుంచి 40 ఏళ్ల వయస్కులు డిప్రెషన్‌కు గురయ్యేందుకు ప్రధాన కారణం రాత్రివేళల్లో ఫోన్ చూస్తూ ఆలస్యంగా నిద్రపోవడమే అని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇంకా ఫోన్ బ్లూ లైట్, స్లీప్ సైకిల్‌లో తేడాను తీసుకొస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని కారణంగా మెలటోనిన్ హార్మోన్ విడుదలవుతుందని అంటున్నారు. ఫలితంగా నిద్రకు ఆటంకం కలిగి శరీరం అలసటకు గురవుతుందని వివరిస్తున్నారు. ఇలా కాకుండా రాత్రిళ్లు చక్కటి నిద్ర పట్టేందుకు మంచి పుస్తకం చదవడం, కుటుంబ సభ్యులతో గడపడం, సంగీతం వినడం వంటివి చేయొచ్చని సూచిస్తున్నారు.




Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com